



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 112 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 14 జనవరి 2026 పేజీలు : 12 వెల : 2/-




"భోగి పిడకలు" తయారీలో ఎంతో ఆనందం 7


భోగ భాగ్యాలిచ్చే భోగి పండుగ 4


కోనసీమకు ముందే సంక్రాంతి 5


ఎల్లలు దాటిన సంక్రాంతి వంటలు 6




# సంక్రాంతి సంబరాల్లో ముఖ్యమంత్రి

- కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకలు - చిన్నారుల క్రీడలను ఆసక్తిగా తిలకించిన సీఎం
- ముగ్గులు, విజేతలకు బహుమతులు, అర్జీల స్వీకరణ



**నారావారిపల్లె, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి పాల్గొని గ్రామస్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామంలోని చిన్నారుల కోసం సంగీత కుర్చీలు, సమతుల్య నడక, గన్నీ సంచుల పరుగు, నిమ్మకాయ చెంచా పోటీ, సంప్రదాయ కోడి పందెం, మూడు కాళ్ల పరుగు, గ్లాస్ బెలూన్ పరుగు వంటి క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడలన్నింటినీ మిగతా .. 2లో..

'ఈ ఆఫీస్ అమలులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే

## కఠిన చర్యలు!

సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడేదిలేదు

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ స్పష్టీకరణ

జిల్లా అధికారులతో సమీక్ష

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ-ఆఫీస్ (కాగిత రహిత) విధానంలో అధికారిక కార్యకలాపాలు నిర్వహించని వైద్యులు, అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, ఆర్జేడీ కార్యాలయాల వరకు అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, వైద్య, ఇతర సిబ్బంది సర్వీస్ వ్యవహారాలు, డిస్పాచింగ్, అనుమతులు, ఇతర పరిపాలనా పరమైన అంశాలపై ఈ-ఆఫీస్ విధానంలోనే కార్యకలాపాలు కొనసాగాలని స్పష్టం చేశారు. ఇందుకు భిన్నంగా జరిగే కార్యకలాపాలను అనధికారికమైనవిగా గుర్తిస్తామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారం వర్చువల్ విధానంలో జరిగిన సమావేశంలో మిగతా .. 2లో..

## కెంజుట్సు'లో ప్రవేశం..

పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ప్రశంస



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉపముఖ్యమంత్రి, నటుడు పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో ప్రవేశం పొందడం ద్వారా అరుదైన ఘనత సాధించారని ప్రశంసించారు. "జపనీస్ మార్షల్ ఆర్ట్స్‌లో మీ విజయం స్ఫూర్తిదాయం. దశాబ్దాల సాధనతో యువతరానికి అద్భుత సందేశం ఇచ్చారు. కఠినమైన సంప్రదాయాన్ని అనుసరించడం మీ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోంది. ఫిట్ ఇండియా కార్యక్రమాలకు స్ఫూర్తినివ్వాల్సిన అవసరం ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యులైన పవన్ కల్యాణ్‌కు.. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ కెంజుట్సులో ఇటీవల అధికారిక ప్రవేశం మిగతా .. 2లో..

## పాక్-చైనా ఒప్పందం చెల్లదు..

షక్సాగామ్ వ్యాలీపై భారత్ పునరుద్ఘాటన



**విశ్వంవాయిస్ న్యూస్ :** వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి మిగతా .. 2లో..

తిరుమలలో లగేజీ తరహాలో

## పాదరక్షల కౌంటర్లు



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమలలో లగేజీ కౌంటర్ల తరహాలో క్యూఆర్ కోడ్ ఆధారిత పాదరక్షల కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. స్థానిక తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత కౌంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ.. మిగతా .. 2లో..

## 'నిరసనలు కొనసాగించండి'..

ఇరాన్‌పై ట్రంప్ కీలక పోస్ట్



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్‌లో ఆందోళనలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. నిరసనలు కొనసాగించాలని, ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకోవాలని ఇరాన్ నిరసనకారులకు పిలుపునిచ్చారు. పోరాటం చేసేవారికి సాయం అందిస్తామని పేర్కొంటూ సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. "ఇరాన్ దేశభక్తులారా.. నిరసనలు కొనసాగించండి. మీ ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకోండి! హంతకులు, దాడులు చేసేవారి పేర్లను నమోదు చేసుకోండి. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. నిరసనకారుల హత్యలు ఆపే వరకు ఇరాన్ అధికారులతో అన్ని సమావేశాలను రద్దు చేసుకున్నా. నిరసనకారులకు సాయం అందిస్తాం" అని ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు ఇరాన్‌లో కొనసాగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు దాదాపు మిగతా .. 2లో..

## రైలు పట్టాలపై ప్రసవం..

మగబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

**పార్వతీపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రైలు పట్టాలపై ఓ మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చిన ఘటన పార్వతీపురం మన్యం జిల్లాలోచోటు చేసుకుంది. ఒడిశా రాష్ట్రం బరంపురానికి చెందిన మహిళ కుటుంబీకులతో కలిసి సూరత్ వెళ్లేందుకు రైలు ఎక్కారు. పార్వతీపురం స్టేషన్‌కు చేరుకునే సరికి ఆమెకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే రైలు దిగి ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు సిద్ధమయ్యారు. పట్టా లపై నడుచుకుంటూ వెళుతుండగా.. అంతలోనే ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఆమెను జిల్లా ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

## విజయ్‌కు సీబీఐ మరోసారి సమన్లు



**విశ్వం వాయిస్ న్యూస్ :** కరూర్ తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత, నటుడు విజయ్‌కు సీబీఐ మరోసారి సమన్లు జారీ చేసింది. జనవరి 19న విచారణకు హాజరు కావాలని సూచించింది. ఈ కేసులో సీబీఐ జనవరి 12న విజయ్‌ని విచారించిన విషయం తెలిసిందే. మంగళవారం మరోసారి రావాలని సీబీఐ సూచించినప్పటికీ.. జన నాయగన్ (సినిమా విడుదలతోపాటు సంక్రాంతి నేపథ్యంలో మరింత సమయం కావాలని విజయ్ విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. గతేడాది సెప్టెంబరు 27న విజయ్ ప్రచారసభలో జరిగిన తొక్కిసలాటలో 41మంది మరణించిన ఘటనపై సీబీఐ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జనవరి 12న మిగతా .. 2లో..

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో

## మరో కీలక మలుపు

- ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు
- సీఐడీ ఫైనల్ రిపోర్ట్, కోర్టు ఉత్తర్వులు కోరుతూ వినతి
- జనవరి 19న విచారణకు నిర్ణయం





**విజయవాడ, విశ్వం వాయస్ న్యూస్ :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నారా చంద్రబాబు నాయుడుతో సహా 37 మంది నిందితులపై కేసును ముగించిన నేపథ్యంలో, ఆ నిర్ణయానికి సంబం ధించిన వివరాలను ఇవ్వాలంటూ రైల్వే మాజీ ఉద్యోగి వేము కొండలరావు ఏసీబీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. సీఐడీ పోలీసులు ఫైల్ చేసిన ఫైనల్ రిపోర్ట్ ప్రతులు, కేసు ముగింపుపై కోర్టు ఇచ్చిన మిగతా .. 2లో..

ప్రతి కుక్క కాటుకు..

## భారీ జరిమానా

రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక



**ఢిల్లీ, విశ్వం వాయస్ న్యూస్ :** వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మం గళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. మిగతా .. 2లో..

18న మేడారంలో

## తెలంగాణ మంత్రివర్గ సమావేశం



**హైదరాబాద్, విశ్వం వాయస్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి



ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తిగా తిలకిస్తూ చిన్నారులతో కలిసి సంతోషంగా గడిపారు. విజేతలకు స్వయంగా బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. చిన్నారులందరితో కలిసి ఫోటోలు దిగిన ముఖ్యమంత్రి, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. మహిళలు వేసిన రంగురంగుల లభించింది. మూడు దశాబ్దాలకు పైగా మార్షల్ ఆర్ట్స్‌లో ఆయన కొనసాగిస్తున్న సాధన, పరిశోధన, అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కింది. దీంతో జపాన్ వెలుపల ఈస్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది భారతీయుల్లో పవన్ ఒకరిగా నిలిచారు. అదేవిధంగా గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ పవన్‌ని 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్ట బిరుదుతో సత్కరించింది.ముగ్గులను పరిశీలించి, వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామీణ వాతావరణంలో ప్రజలతో మమేకమై పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పాక్-చైనా ఒప్పందం చెల్లదు..

1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వివాదంపై స్పందించారు. "షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా-పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. "పాకిస్థాన్-చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయంపై మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే" అని స్పష్టం చేసింది. దీనిపై చైనా స్పందిస్తూ.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. ఆ ప్రాంతం తమ దేశంలో భాగమేనని,

అక్కడ తాము చేపడుతున్న అభివృద్ధి పనులపై భారత్ అభ్యంతరం చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది.

అసలేంటీ షక్సాగామ్ వ్యాలీ..?

షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది. స్వాతంత్ర్యం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనిని చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడింది. దీని మీదుగానే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.

'ఈ ఆఫీస్ అమలులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే

## కఠిన చర్యలు!

వీరపాండియన్ తేల్చిచెప్పారు. ఈ-ఆఫీసు విధానం అమలుపై జారీచేసిన ప్రభుత్వ ఆదేశాలను అనుసరించని వారిని అవసరమైతే సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడేదిలేదని వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లోనే కోర్టు కేసుల వ్యవహారాలు, బ్యాంకు చెక్కుల వరకు మాత్రమే ఫిజికల్ ఫైల్స్ ఉండాలని చెప్పారు మిగిలిన అన్ని రకాల దస్త్రాలు ఈ-ఆఫీస్ ద్వారా మాత్రమే కొనసాగాలని జిల్లా అధికారులకు వీరపాండియన్ స్పష్టంచేశారు. ఈ ఆఫీస్ విధానం ఈ నెల ఏడో తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు.

డిస్ట్రిక్ట్స్ వారీగా నోడల్ ఆఫీసర్లు

కొత్త విధానాన్ని పర్యవేక్షించేందుకు జిల్లాల వారీగా నియమించిన రాష్ట్ర నోడల్ అధికారులు ఈ-ఆఫీస్ అమలులో అలసత్వాన్ని ప్రదర్శించే వారి గురించి తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. సాంకేతి సమస్యలు తలెత్తితే సదరు అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు ఈ-ఆఫీస్ విధానం అమలుపై యథస్థితిని ఎప్పటికప్పుడు తెలియచేస్తున్నామని వెల్లడించారు. ఆసుపత్రుల్లో రోగులు వివరాలు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్లోనే నమోదు కావాలని స్పష్టం చేశారు.

నిధులను వ్యయంచేయాలి!

జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా విడుదలైన నిధులను అవసరాలు, ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి వెంటనే ఖర్చు పెట్టాలని కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. లేకుంటే తదుపరి నిధులను జారీచేయడం జరగదని స్పష్టంచేశారు.

పదోన్నతుల చర్యలు తీసుకోవాలి!

అర్హులైన ఉద్యోగులు, అధికారులకు వెంటనే పదోన్నతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సహేతుక కారణాలు లేకుండా పద్నోతుల నిర్వహణలో జాప్యంచేస్తే మాత్రం క్రమశిక్షణ చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

ఖాళీలు భర్తీచేయాలి!

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు స్పష్టంచేశారు. ఈ నియామకాలు పూర్తికానందువల్ల సదరు పీహెచ్సీల పనితీరు వెనుబడినట్లు ఐవీఆర్ఎస్ ఫీడ్బ్యాక్లో కనిపిస్తుందని కమిషనర్ తెలిపారు.

## విజయ్‌కు సీబీఐ మరోసారి సమన్లు

దిల్లీలోని కేంద్ర దర్యాప్తు సంస్థ ముందు విజయ్ హాజరు కాగా.. ఆరు గంటల పాటు విచారించింది. మరోవైపు, ఈ కేసులో అనేక లోపాలున్నాయని టీవీకే ఆరోపించింది. ఘటన జరిగినప్పుడు అక్కడున్న పోలీసుల సంఖ్యపై ముఖ్యమంత్రి, డీజీపీ వేర్వేరు ప్రకటనలు చేశారని పేర్కొంది. మరోవైపు జన నాయగన్ సినిమా విడుదల అంశం త్వరలోనే పరిష్కారమవుతుందని తెలిపింది.

## 'నిరసనలు కొనసాగించండి'..

రెండు వేల మంది చనిపోయినట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ సంఖ్య మరింత భారీగా ఉండవచ్చని ప్రభుత్వ వ్యతిరేక మీడియా పేర్కొంటోంది. అటు ఐక్యరాజ్య సమితి సైతం ఇరాన్‌లో హింసపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో నిరసనలు కొనసాగించాలని ట్రంప్ పిలుపునివ్వడం గమనార్హం.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో

## మరో కీలక మలుపు

ఉత్తర్వులను తనకు అందజేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ కేసులో వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగాయన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు 54 రోజుల పాటు రిమాండ్‌లో ఉన్నారని పిటిషనర్ పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడు సెక్షన్ 164 ప్రకారం స్టేట్‌మెంట్ ఇచ్చినప్పటికీ, ఆ తరువాత కేసు ఏ విధంగా ముగిసిందన్న అంశంపై స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం ఉందని పిటిషన్‌లో వాదించారు. ఈ పిటిషన్‌పై వాదనలు వినిపించేందుకు పిటిషనర్ తరఫున మాజీ న్యాయమూర్తి జడ శ్రవణ్ కుమార్ హాజరుకానున్నారు. ఈ పిటిషన్‌ను జనవరి 19న విచారించనున్నట్లు ఏసీబీ న్యాయస్థానం స్పష్టం చేసింది. అదే రోజున పిటిషనర్ తరఫున వాదనలు వినిపిస్తామని జడ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఒకవేళ ఏసీబీ న్యాయస్థానం నుంచి అనుకూల ఉత్తర్వులు రాకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని పిటిషనర్ న్యాయవాది వెల్లడించారు.

ప్రతి కుక్క కాటుకు..

## భారీ జరిమానా

కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు (హ్తీఞఎ ఐశీస్త్ర -ఛ్ఖ్షఎం)కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. "ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా? వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలి" అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. "మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం" అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

18న మేడారంలో

## తెలంగాణ మంత్రివర్గ సమావేశం

నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

తిరుమలలో లగేజీ తరహాలో

## పాదరక్షల కౌంటర్లు

తిరుమలలో భక్తులు ఎదుర్కొంటున్న పాదరక్షల నిర్వహణ సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 వద్ద పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ విధానం మంచి ఫలితాలు ఇవ్వడంతో తిరుమలలోని పలు ప్రాంతాల్లో ఎనిమిది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వ్యవస్థ అమలుతో 99 శాతం భక్తులు తమ పాదరక్షలు తిరిగి పొందుతున్నారని, గతంలో గుట్టలుగా పడిపోవడంతో 70-80 శాతం మంది భక్తులు పాదరక్షలు వదిలేసి వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. సీఎస్ఆర్‌లో భాగంగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ పూర్తిస్థాయిలో ఈ విధానం అమలు చేస్తోందని చెప్పారు. కోరమండల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డా.కె.సత్యనారాయణ, తితిదే అధికారులు పాల్గొన్నారు.

## 'నెవర్ గివప్'.. విద్యార్థులకు శుభాంశు శుక్లా సక్సెస్ టిప్స్

**విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యోమగామి అవుతానని చిన్నతనంలో ఏనాడూ తాను అనుకోలేదని భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అన్నారు. తన జీవితంలో కొత్త అవకాశాలు వచ్చినప్పుడల్లా వాటిని స్వీకరించానని, ఆ లక్షణమే తనను ఈ స్థాయికి చేర్చిందని తెలిపారు. దిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న దిల్లీ ప్రపంచ పుస్తక ప్రదర్శనలో పలు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా అంతరిక్ష యాత్ర తదితర అంశాలపై తన అనుభవాలను పంచుకున్నారు. ఆచరణ, తర్కం పేరిట తరచూ మనలో ఉత్సాహాన్ని అణచివేస్తుంటామని.. నిజానికి, తొలి అడుగు వేస్తేనే ఆ తర్వాత పరిష్కారం కనిపెట్టొచ్చన్నారు. అనుకున్న లక్ష్య సాధనలో ఎలాంటి ఒడుదొడుకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రయత్నిస్తేనే విజయం వరిస్తుందన్నారు.

**ఐదేళ్ల కఠోర శ్రమ.. 20 రోజుల మిషన్..**

అంతరిక్ష యాత్రకు తన శిక్షణకాలం గురించి వివరిస్తూ.. " 2019లో ఎంపిక జరగ్గా.. 2020లో శిక్షణ ప్రారంభమైంది. దాదాపు ఐదేళ్ల కఠోర శ్రమ, శిక్షణ తర్వాతే కేవలం 18-20 రోజుల అంతరిక్ష యాత్ర సాధ్యమైంది. జీవితంలో ఏ గొప్ప విజయమూ ఆకస్మికంగా రాదు. జేఈఈ, నీట్,



సివిల్ సర్వీసెస్ వంటి పరీక్షలకు నాలుగైదేళ్ల పాటు విద్యార్థులు సిద్ధమవుతున్నట్లే.. ప్రతి లక్ష్యం వెనుక సుదీర్ఘమైన, కొన్నిసార్లు క్లిష్టతరమైన ప్రయాణం ఉంటుంది. ఈ ప్రక్రియను ఆస్వాదించడం అలవడితే.. ఒత్తిడి, ఆందోళన వాటంతటవే తగ్గుతాయి

**అదో కఠిన పరీక్షే..!**

"శిక్షణ తర్వాత ఒంటరిగా గడిపిన కాలం జీవితంలో అత్యంత కఠినమైన పరీక్ష. ఇలాంటి సమయంలో వ్యోమగామి మాత్రమే కాదు.. వారి కుటుంబ సభ్యులూ మానసికంగా దృఢంగా ఉండాలి. ఒక గొప్ప విజయం వెనుక ఒక టీమ్, కుటుంబ సహకారం ఉంటుంది. అంతరిక్ష యాత్రను నేను.. ఒంటరిగా పూర్తిచేయలేదు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, నా కుటుంబ సభ్యుల సహకారంతోనే అది సాధ్యమైంది. అంతరిక్షం నుంచి భూమిని చూస్తే.. ఓ ఇల్లులా కనిపిస్తుంది. అక్కడ సరిహద్దులు, దేశాలు అనేవి ఉండవు. ఈ అనుభవం మనిషి దృక్పథన్ని పూర్తిగా మార్చేస్తుంది. సువిశాలమైన విశ్వంలో మనం ఎంత చిన్నవాళ్లమో అర్థమయ్యేలా చేస్తుంది.

ఓటమికి తలవంచకపోవడమే అసలైన బలం

అంతరిక్ష యాత్రల్లో మహిళల పాత్ర అత్యంత కీలకం. ప్రసిద్ధ వ్యోమగామి డాక్టర్ పెగ్గీ విట్సన్‌కు తొమ్మిదిసార్లు వైఫల్యం ఎదురైనా ఆమె నిరాశ చెందలేదు. మళ్లీ మళ్లీ ప్రయత్నించారు. అందుకే ఈరోజు ఆమె ప్రపంచంలోనే గొప్ప వ్యోమగాములలో ఒకరిగా నిలిచారు. పట్టుదల, విశ్వాసం, ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా వెనకడుగు వేయని లక్షణమే విజయానికి అసలైన దారి. విజయం ఏ దారిలో వస్తుందో ఎవరికీ తెలియదు. కానీ, ఎవరైనా తమ లక్ష్యం నుంచి వెనకడుగు వేయకుండా (చీవజవతీ +అజవబజూ) ముందుకు సాగితే విజయం ఏ రూపంలోనైనా వరిస్తుంది. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. శుభాంశు నుంచి ఎన్నో గొప్ప లక్షణాలు నేర్చుకున్నామంటూ ఆనందం వ్యక్తంచేశారు.

కెనడాలో భారీగా

## బంగారం దోపిడీ కేసు..

కీలక నిందితుడు భారత్‌లో..



**విశ్వం వాయిస్ న్యూస్ :** కెనడాలోని టొరంటో ఎయిర్‌పోర్టులో బంగారంతో ఉన్న ఓ కంటైనర్‌ను మూడేళ్ల క్రితం కొందరు దుండగులు దోపిడీ చేశారు. ఈ కేసులో ముమ్మర దర్యాప్తు చేస్తోన్న కెనడా పోలీసులు తాజాగా ఓ నిందితుడిని అరెస్టు చేశారు. అతడి పేరు అర్సలాన్ చౌధరీ అని వెల్లడించారు. అతడికి ఒక చిరునామా అంటూ ఏమీ లేదని, దుబాయ్ నుంచి టొరంటో పియర్సన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే అరెస్టు చేసినట్లు చెప్పారు. అయితే ఈ కేసులో కీలక నిందితుడు సిమ్రన్‌ప్రీత్ పనేసర్ భారత్‌లోనే ఉన్నట్లు సమాచారం.

**కేసు నేపథ్యమిదీ..**

2023 ఏప్రిల్‌లో స్విట్జర్లాండ్ నుంచి ఓ కార్గో విమానం టొరంటో ఎయిర్‌పోర్టులో దిగింది. అందులోని ఓ కంటైనర్‌లో 400 కేజీల బరువైన 6,600 బంగారు కడ్డీలు ఉన్నాయి. అప్పట్లో వాటి విలువ 20 మిలియన్ కెనడియన్ డాలర్లు. బంగారంతో పాటు కంటైనర్‌లో 2.5 మిలియన్ కెనడియన్ డాలర్ల నగదు కూడా ఉంది. టొరంటోలోని ఓ బ్యాంక్‌లో భద్రపర్చేందుకు వీటిని తీసుకొచ్చారు. విమానం దిగగానే కంటైనర్‌ను ఎయిర్‌పోర్టులోని వేర్‌హౌస్ ఫెసిలిటీలో భద్రపర్చారు. అయితే, ఆ మరుసటి రోజు పోలీసులు వెళ్లి చూడగా.. కంటైనర్‌లోని బంగారం, నగదు మాయమైంది. కెనడా చరిత్రలోనే అతిపెద్ద దోపిడీగా అప్పట్లో ఈ ఘటన పెను సంచలనం సృష్టించింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టగా నకిలీ పత్రాలతో వేర్‌హౌస్‌లోని సిబ్బందే దాన్ని మాయం చేసినట్లు తెలిసింది. ఘటన సమయంలో ఇద్దరు భారతీయులు సిమ్రన్‌ప్రీత్, పరంపాల్ సిద్ధు వేర్‌హౌస్ ఫెసిలిటీలో విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో పోలీసులు వీరిద్దరితో సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే పరంపాల్‌ను అరెస్టు చేయగా.. సిమ్రన్‌ప్రీత్ పరారీలో ఉన్నట్లు కెనడా పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు ఆ బంగారాన్ని పోలీసులు గుర్తించలేదు. కొంత మొత్తం నగదును మాత్రం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# ఎడిటర్ వాయిస్

సంక్రాంతి బరిలో గెలిచేది కోడేనా ?

మన ఆచారాలు సంప్రదాయాలలో వినోదం ఉంది, అలాగే జీవ హింస వద్దు అని కూడా ఉంది.

మన ఆచారాలు సంప్రదాయాలలో వినోదం ఉంది, అలాగే జీవ హింస వద్దు అని కూడా ఉంది. అయితే కోడి పందేలు సరదాగాఆడడం అన్నది ఉంది కానీ కత్తులు కాళ్ళకు కట్టి దారుణమైన పోటీలకు అవకాశం ఇవ్వడం ఎక్కడా లేదు. అయితే కాలక్రమంలో చూస్తే కనుక కోడి పందేలు అన్నవి చాలా పెద్ద స్థాయిలోకి వెళ్ళిపోయాయి. ఇందులోకి బడా శక్తులు కూడా రంగంలోకి దిగడంతో పాటు లక్షల రూపాయలు చేతులు మారడం సైతం జరుగుతోంది. దాంతో కోడి పందేల మీద న్యాయ స్థానాలు సీరియస్ అవుతున్నాయి. కఠినమైన ఆదేశాలు కూడా జారీ చేస్తున్నారు. కోడి పందేలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తాజాగా ఏపీ హైకోర్టు ఆదేశాలు కూడా జిల్లా అధికార యంత్రాంగానికి జారీ చేసింది.

తనిఖీలు చేసి :

ఇక గ్రామ స్థాయిలో కోడి పందేలు ఎక్కడ కూడా జరగకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని కోరింది. అంతే కాదు, కేసులు కూడా పెట్టాలని ఆదేశించింది. ఈ విషయంలో దిగువ స్థాయి అధికారులు ఎవరైనా కూడా తగిన విధంగా వ్యవహరించకపోతే క్రమశిక్షణ చర్యలను తీసుకునే అధికారాన్ని కూడా జిల్లా యంత్రాంగానికి ఇచ్చింది. ఈసారి సంక్రాంతికి ముందే ఈ విధంగా కోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. మండల గ్రామ స్థాయిల వరకూ పోలీసులు రెవిన్యూ అధికారులతో కూడిన బృందాలు కోడి పందేలు జరగకుండా జల్లెడ పట్టాలని సూచనలు ఉన్నాయి.

గోదావరిలో సందడి : ఇదిలా ఉంటే బుధవారం నుంచి గోదావరి ప్రాంతంలో కోడి పందేలకు రంగం సిద్ధం అవుతోంది. పల్లెలన్నీ పందేల హోరుతో ఒక్క లెక్కన జూలు విదిలించుకుంటున్న నేపథ్యం ఉంది. కోడి పందేలు నిర్వహణ కోసం బరులు సైతం పూర్తి స్థాయిలో సిద్ధం అయిపోయార్యి. ఇక లెక్క చూస్తే ప్రతీ రెండు గ్రామ పంచాయతీలకు ఒకటి చొప్పున బరులని సిద్ధం చేస్తున్నారు. ఇక మరి కొన్ని చోట్ల అక్కడి గ్రామాలలో రెండేసి బరులు ఏర్పాటు చేసి మరీ పందేలకు సై అంటున్నారు.

కేపీఎల్ అంటూ : కోడి పందేలకు కూడా ఒక లీగ్ ఉంది అంటున్నారు. కోడి పందేల లీగ్ కేపీఎల్ అంటూ పెద్ద ఎత్తున దీనిపైన కూడా చర్చ జరుగుతోంది. ఏపీ అలాగే తెలంగాణా జిల్లాలలో సంక్రాంతి పండుగ వేళ కోడి పందేలు అన్నవి సాధారణం అయిపోయాయి. చట్టపరమైన ఆంక్షలు న్యాయపరమైన ఆదేశాలు ఒక వైపు ఉంటే భారీ స్థాయిలో బెట్టింగులు తో కోడి పందేలు జోరు చేస్తున్నాయి. ఆ విధంగా నిర్వాహకులు రహస్య బరులని ఏర్పాటు చేస్తూ తమ హవా సాగించేస్తున్నారు.

నిఘా పెడుతున్నా : కోడి పందెం రాయుళ్ళు వారితో పాటు స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు అలాగే బిగ్ షాట్స్ వ్యాపార ప్రముఖులు అంతా పెద్ద ఎత్తున ఈ కోడి పందేలలో పాల్గొంటున్నారు. ఇక కోడి పందేలు జరగకూడదని పట్టుదలతో పోలీసులు నిఘా పెట్టారు. అయినా ఎవరూ ఎక్కడా తగ్గకపోవడమే విశేషం. రాత్రివేళల్లో రహస్యంగా నిర్వహించే ఈ కోడి పందేలు అలాగే లక్షలు, కోట్లు చేతులు మారడం వంటి వ్యవహారాలు ఈ సంక్రాంతికి కూడా కీలకంగా ఉండబోతున్నాయి అంటున్నారు. కోడి పందేలు కాయడం తప్పు ఎవరైనా అలా చేస్తే కనుక కఠిన చర్యలు తీసుకుంటామని ఒక వైపు పోలీసు అధికారులు గట్టిగానే హెచ్చరిస్తున్నారు. సందడే సందడి : మరో వైపు చూస్తే సంక్రాంతి పండుగకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. దాంతో ఏపీలోని ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలో కోడి పందేల బరులు పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నాయి ఇంకో వైపు



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

విజయవాడలో కారు బీభత్సం కేసు..

## రౌడీషీటర్లు అరెస్ట్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** మద్యం మత్తులో బబ్బూరి గ్రౌండ్స్ వద్ద కారును నిర్లక్ష్యంగా, అతివేగంగా నడిపి బీభత్సం సృష్టించిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. కరుడుగట్టిన పాత నేరస్థులు, రౌడీ షీటర్లు.. కొండా యోహేవా అలియాస్ పెద్ద చిచ్చా, కొండా రమేష్ అలియాస్ చిన్న చిచ్చా, వీర్ల భార్గవ్‌లను అదుపులోకి తీసుకున్నామని నగర ఏడీసీపీ రామకృష్ణ తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్టు చెప్పారు. పెద్ద చిచ్చాపై 18 కేసులు, చిన్న చిచ్చాపై 42 కేసులు ఉన్నాయన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రిపేరు నిమిత్తం షెడ్డుకు వచ్చిన కారును వీరు.. జల్సాలకు వాడారన్నారు. రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంటుందని ఏడీసీపీ తెలిపారు. ఆదివారం సాయంత్రం రౌడీషీటర్ల ర్యాష్ డ్రైవింగ్ కారణంగా పఠాన్ రిహాన్‌ఖాన్(10), మీడియా విలేకరి నాగేంద్ర, మరో ఇద్దరు గాయపడిన విషయం తెలిసిందే.

## ఊరు ఊరంతా బూడిదైంది..

**కాకినాడ జిల్లాలో అగ్ని ప్రమాదం - 38 తాటాకిళ్లు భస్మీపటలం**

**మంటలు ఆర్పేందుకు ఓ ఇంటిపైకి ఎక్కి గిరిజనుడి సాహసం**



**రౌతులపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంకపల్లె అగ్ని ప్రమాదంలో చిక్కుకొని నిమిషాల్లో భస్మమైంది. మన్యంలో మారుమూలన ఉండే ఈ తండాలోని 3 పక్కా ఇళ్లు మినహా, 38 పూరిళ్లు కాలిపోయాయి. 120 మంది గ్రామస్థులు కట్టుబట్టలతో మిగిలారు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. అడవిని నమ్ముకొని జీవించే సార్లంక గిరిజనులు సంక్రాంతి సందర్భంగా సరకుల కొనుగోళ్లకు సోమవారం సాయంత్రం తుని పట్టణానికి వెళ్లారు. అంతలోనే ఇళ్లు కాలిపోతున్న వార్త తెలిసి తిరిగొచ్చే సరికి, ఊరంతా శ్మశానంగా మారింది. కష్టం ఊరందరినీ చుట్టుముట్టడంతో ఒకరినొకరు ఓదార్చుకునే పరిస్థితీ లేదు. నిప్పు రేగడం, మంటలు దావానలంలా వ్యాపించడం క్షణాల్లో జరిగిపోయింది. ఊళ్లో ఉన్నవారు నిస్సహాయ స్థితిలో ప్రాణాలు చేతపట్టుకుని పారిపోవడం మినహా చేసేదేమీ లేకుండాపోయింది. 50 కి.మీ. దూరంలోని తుని నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చేటప్పటికే ఊరంతా భస్మీపటలమైంది. సమాచారం తెలిసి ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ సార్లంకపల్లెకు వెళ్లారు. సహాయక చర్యల్లో పాల్గొనేలా అధికారులను సమన్వయం చేశారు.

## మాంజా గొంతుకు చుట్టుకుని పోస్ట్‌మాన్‌కు గాయాలు



**సింగరాయకొండ గ్రామీణం, విశ్వం వాయిస్ న్యూస్ :** గాలిపటాలకు ఉపయోగించే మాంజా గొంతుకు చుట్టుకొని పోస్ట్‌మాన్‌కు తీవ్ర గాయాలైన ఘటన ప్రకాశం జిల్లా సింగరాయకొండలో చోటుచేసుకుంది. బాధితుడి కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. సంక్రాంతి పండగ పురస్కరించుకుని గ్రామంలో పిల్లలు, యువత గాలిపటాలు ఎగరేస్తూ సందడి చేస్తున్నారు. స్థానిక డ్రైవర్‌పేట సమీపంలో ఓ వేప చెట్టులో గాలిపటం ఇరుక్కుపోయింది. దానికి సంబంధించిన నైలాన్ దారం వేలాడుతోంది. ఈ క్రమంలో ఉత్తరాలను బట్వాడా చేసేందుకు పోస్ట్‌మాన్ గోపీ మంగళవారం ద్విచక్ర వాహనంపై అటుగా వెళ్తుండగా.. దారం అతడి గొంతుకు చుట్టుకోవడంతో తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం అతడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాపాయం తప్పిందని బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

## లైంగిక వాంఛ తీర్చలేదని హత్య..

**మహిళా టెకీ మృతి కేసులో మలుపు**



**బెంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చిరుప్రాయంలోనే ఆ యువకుడి ఆలోచనలు అదుపు తప్పాయి. పక్కింటి యువతిని ఆరాధించి, ప్రేమించి, ఆమె ఒంటరిగా ఉన్నవేళ వయస్సుకు మించిన కోర్కెలతో అఘాయిత్యానికి తెగించాడు. ఆమె ప్రతిఘటించడంతో చివరకు హత్య చేసి, ఆధారాలు చెరిపేసేందుకు ఇంటికే మంటపెట్టాడు. ఆమె అగ్ని ప్రమాదంలో మరణించినట్లుగా తొలుత భావించినప్పటికీ.. పోస్టుమార్టం నివేదిక, సాంకేతిక ఆధారాలతో యువకుడి పాత్ర బయటపడింది. బెంగళూరులో జరిగిన ఈ దారుణంపై పోలీసుల కథనం.. కర్ణాటకలోని మంగళూరుకు చెందిన షర్మిల కుశాలప్ప (34) బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఇంజినీర్‌గా పని చేసేవారు. రామ్మూర్తినగర ఠాణా పరిధి సుబ్రహ్మణ్య లేఅవుట్‌లోని ఓ ఫ్లాట్‌లో తన స్నేహితుడితో కలిసి ఉండేవారు. ఈనెల 3న షర్మిల ఒంటరిగా ఉన్నవేళ ఫ్లాట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగగా, ఆమె మరణించినట్లు ఫిర్యాదు అందింది. పోలీసులూ ఆ కోణంలోనే దర్యాప్తు చేపట్టారు. అయితే, ఇది సాధారణ మరణం కాదని ఫోరెన్సిక్ నివేదికలో తేలింది. ఆమె శరీరానికి నిప్పు అంటుకోకముందే చేతిపై గాయాలయ్యాయని, ఆపై ఊపిరాడక చనిపోయినట్లు వైద్యులు తేల్చారు. దీంతో పోలీసులు అక్కడి సీసీ కెమెరాల ఫుటేజ్‌లు సేకరించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు.

**ఆధారాల్లేకుండా ఇంటికే మంటలు**

షర్మిల, ఆమె మిత్రుడు ఉండే ఫ్లాట్ పక్కనే కొడగు జిల్లా విరాజ్‌పేటెకు చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థి కర్నల్ కురై (18) తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 3న షర్మిల స్నేహితుడు ఇంట్లో లేని సమయంలో కురై ఆమె ఉండే గదిలోకి కిటికీలోంచి దూరాడు. లైంగిక కోర్కె తీర్చాలని ఒత్తిడి తేవడంతో షర్మిల గట్టిగా అరుస్తూ తోసివేశారు. కోపం పట్టలేని ఆ యువకుడు.. వంటగదిలోని కత్తితో ఆమెపై దాడి చేశాడు. ఆమె పరుపుపై పడిపోగా, మరోసారి కొట్టాడు. అరవొద్దంటూ నోటిని దిండుతో గట్టిగా మూయడంతో షర్మిల ఊపిరాడక చనిపోయారు. ఆపై సాక్ష్యాలను నాశనం చేసేందుకు రక్తపు మరకలున్న ఆమె దుస్తుల్ని తీసి, అదే గదిలో నిప్పంటించి కాల్చేశాడు. మంటలు వ్యాపించడంతో అక్కడి నుంచి పారిపోయేందుకు మళ్లీ కిటికీలోంచి దూకేశాడు. ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి ఆమె మరణించిందని, సహజ మరణంగా చూపేందుకు ఇలా చేసినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించాడు. షర్మిల సెల్‌ఫోన్‌లోని వివరాలు ఈ కేసు దర్యాప్తునకు ఉపకరించాయి. మృతురాలి స్నేహితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**పబ్‌లో అమ్మాయి పరిచయం..**

## తనతో మాట్లాడడం లేదని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి.. ఆపై..

ఆ యువతి, యువకుడి మధ్య కొంతకాలంగా పరిచయం ఉంది. ఆమె మరో యువకుడితో చనువుగా ఉండటం అతడికి నచ్చలేదు. అంతే.. అతనిలో ఉన్మాది బయటకు వచ్చాడు. అత్యంత పాశవికంగా హత్య చేశాడు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ లోని బోరబండ ప్రాంతంలో చోటుచేసుకుంది.. దీంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. హైదరాబాద్ బోరబండలో యువతి దారుణహత్యకు గురైంది.. తనతో మాట్లాడడం లేదని యువకుడు యువతిని చంపాడు.. పబ్‌లో పనిచేసే సమయంలో యువతితో యువకుడికి పరిచయం ఉంది.. ఇటీవలే వేరే పబ్‌లో ఆ యువతి ఉద్యోగంలో చేరింది. తనతో మాట్లాడడం లేదని అనుమానంతో ఆ యువకుడు ఆమెను హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే అక్కడికి చేరుకున్నారు. నిందితుడిని బోరబండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు ఖనీజ్ ఫాతిమాగా గుర్తించారు.. నిందితుడు జహీర్ జ్యూస్ సెంటర్‌లో పని చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఎర్రగడ్డ మెంటల్ ఆస్పత్రి వెనుక నిర్మానుష్య ప్రదేశంలో ఖనిజ ఫాతిమాను జకీర్ హత్య చేశాడని పోలీసులు తెలిపారు. అనంతరం పక్కనే ఉన్న బస్తీకి వెళ్లి విషయం చెప్పాడు. బస్తీ వాసులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఫాతిమా మృతదేహాన్ని పోలీసులు పోస్ట్‌మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. స్థానికులు చెప్తున్న దాని ప్రకారం హత్యకు యత్నించగా.. బాధితురాలు తప్పించుకుంది.. ఆ తర్వాత బండరాయితో మోది హత్యకు పాల్పడ్డాడు నిందితుడు . మరో యువకుడికి దగ్గరగా ఉండటంతో పగ పెంచుకున్న నిందితుడు.. ఈ దారుణానికి ఒడిగట్టాడని పోలీసులు తెలిపారు. అసలు హత్య చేసిందా ఒక్కడేనా? మరెవరైన పాత్ర ఉందా అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. తమ అదుపులో ఉన్న నిందితుడి నుంచి పోలీసులు వివరాలు రాబడుతున్నారు.. జన సంచారానికి మూడు కిలో మీటర్ల దూరంలో జరిగిందీ ఘటన. మాట్లాడుదామని పిలిచి హత్య చేశాడా? లేక హత్య చేసేందుకు యువతిని నిర్మానుష్య ప్రదేశానికి పిలిచాడా? ఇంతటి నిర్మానుష్య ప్రదేశానికి యువతి అసలు ఎందుకు వెళ్లిందన్న సందేహాలు ఇప్పుడు వెంటాడుతున్నాయి. ఈ ప్రశ్నలకు పోలీసు విచారణలో సమాధానం దొరికే అవకాశం ఉంది.

# హెల్త్ వాయిస్

ఉదయం లేదా సాయంత్రం..

## బరువు తగ్గడానికి గ్రీన్ టీ ఎప్పుడు తాగడం ఉత్తమమో తెలుసా?

బరువు తగ్గాలనే ప్లాన్ ఉన్నవారి డైట్‌లో కచ్చితంగా గ్రీన్‌టీ ఉంటుంది. ఎందుకంటే బరువు తగ్గడంలో గ్రీన్ టీ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే దీని డైట్‌లో ఉంచుకున్నప్పటికీ చాలా మంది దాని ప్రయోజనాలను పొందలేరు. ఇందుకు ప్రధాన కారణం గ్రీన్‌టీని ఎప్పుడు తాగాలో తెలియక పోవడం. కాబట్టి గ్రీన్ ఏ సమయంలో తాగితే దాని ప్రయోజనాలను పొందవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.బరువు తగ్గాలనుకునే వారికి గ్రీన్‌టీ చాలా మంచిది. ఇందులో బరువు తగ్గడానికి సహాయపడే కాటెచిన్స్ అనే ప్రత్యేక సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు జీవక్రియను వేగవంతం చేస్తాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి అలాగే మనస్సును చురుకుగా ఉంచుతాయి. జీవక్రియ బాగున్నప్పుడు, బరువు తగ్గడం సులభం అవుతుంది. గ్రీన్ టీలో కెఫిన్, పొటాషియం తక్కువ మొత్తంలో ఉంటాయి, ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. కానీ సరైన సమయంలో గ్రీన్ టీ తాగడంతో మాత్రమే వాటి ప్రయోజనాలు పొందవచ్చు. గ్రీన్ టీ తాగడానికి ఉత్తమ సమయం: గ్రీన్ టీ తాగేందుకు ఉత్తమ సమయం ఏదనే విషయానికి వస్తే.. ఉదయం లేదా వ్యాయామానికి ముందు గ్రీన్ టీ తాగడం ఉత్తమం అని వైద్యులు చెబుతున్నారు. ఉదయం కాఫీకి బదులుగా గ్రీన్ టీ తాగడం వల్ల మీరు డే మొత్తం ఫ్రెష్‌గా ఉండొచ్చు. ఇందులో తక్కువ మొత్తంలో కెఫిన్, ఎల్-థియనిన్ ఉంటాయి, ఇవి మానసిక స్థితిని పెంచుతాయి, ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. మీ లక్ష్యం బరువు తగ్గడం లేదా కొవ్వును కరిగించడం అయితే, వ్యాయామం చేసే ముందు గ్రీన్ టీ తాగడం మంచిది. అలా చేయడం వల్ల వ్యాయామం చేసేటప్పుడు కొవ్వు త్వరగా కరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. మీరు ఎప్పుడు గ్రీన్ టీ తాగకూడదు?: భోజనం చేసిన వెంటనే గ్రీన్ టీ తాగడం మంచిది కాదు. గ్రీన్ టీలోని కొన్ని సమ్మేళనాలు ఆహారంలోని ఖనిజాలతో శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయి. పడుకునే ముందు గ్రీన్ టీ తాగడం కూడా హానికరం. ఎందుకంటే ఇందులో ఉండే కెఫిన్ కంటెంట్ నిద్రలేమి, ఆందోళన, అధిక రక్తపోటు, భయానికి కారణమవుతుంది. కాబట్టి, సరైన సమయంలో, మితంగా గ్రీన్ టీ తాగడం మీ ఆరోగ్యానికి మంచిది. గ్రీన్ టీ తయారుచేసేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన విషయాలు: గ్రీన్ టీ తయారుచేసేటప్పుడు, నీరు చాలా వేడిగా లేదా చాలా చల్లగా ఉండకుండా చూసుకోండి. గ్రీన్ టీని 2 నుండి 3 నిమిషాల కంటే ఎక్కువసేపు నానబెట్టవద్దు. ఎక్కువసేపు నానబెట్టడం వల్ల టీ చేదుగా మారుతుంది. అప్పుడు మీరు దాని రుచిని కోల్పోతారు.

## భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా?

మన శరీరానికి నీళ్లు చాలా ముఖ్యం. అదేవిధంగా సరైన సమయంలో, సరైన పరిమాణంలో నీళ్లు తాగడం కూడా చాలా ముఖ్యం. సాధారణంగా మనం దాహం వేసినప్పుడు నీళ్లు తాగుతాం. అంతేకాకుండా చాలా మందికి భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగే అలవాటు ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ అలవాటు ఆరోగ్య దృక్కోణం నుండి మంచిది కాదు. ఈ అలవాటు జీర్ణవ్యవస్థను బలహీనపరుస్తుంది. ఇది అనేక వ్యాధులకు దారితీస్తుంది. కాబట్టి తిన్న తర్వాత ఎంతసేపటి తర్వాత నీళ్లు తాగాలో ఇక్కడ తెలుసుకుందాం..

**తిన్న తర్వాత ఎంతసేపటికి నీళ్లు తాగాలి?**

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఆహారం జీర్ణం కావడానికి కనీసం రెండు గంటలు పడుతుంది. ఈ సమయంలో నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. కాబట్టి తిన్న 45 నుంచి 60 నిమిషాల తర్వాత నీళ్లు తాగడం మంచిది. తినడానికి ముందు నీళ్లు తాగాలనుకుంటే, భోజనానికి అరగంట ముందు తాగడం మంచిది. ఇది శరీరం ఆహారంలోని పోషకాలను బాగా గ్రహించడానికి సహాయపడుతుంది.

**భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలు ఇవే**

ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఇబ్బంది. మన శరీరం ఆహారాన్ని జీర్ణం చేయడానికి కడుపులో జీర్ణ రసాలను ఉత్పత్తి చేస్తుంది. తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల ఈ జీర్ణ రసాలు బలహీనపడతాయి. వాటి ప్రభావం తగ్గుతుంది. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తుంది.

**కడుపులో బరువుగా అనిపించడం**



భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగడం వల్ల కడుపు ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీనివల్ల ఆహారం కడుపులో ఎక్కువసేపు ఉంటుంది. ఫలితంగా కడుపులో బరువుగా అనిపించడం, ఉబ్బరం, ఆమ్లత్వం పెరుగుతుంది.

**బరువు పెరగడం**

ఆహారం సరిగ్గా జీర్ణం కానప్పుడు శరీరంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది మీ జీవక్రియను నెమ్మదింపజేస్తుంది. ఈ అలవాటు దీర్ఘకాలంలో బరువు పెరగడానికి దారితీస్తుంది.

పోషకాల శోషణ తగ్గడం

ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే, శరీరం ఆహారం నుంచి పొందే పోషకాలను పూర్తిగా గ్రహించలేకపోతుంది. ఇది దీర్ఘకాలంలో విటమిన్, ఖనిజ లోపాలకు దారితీస్తుంది. సరైన సమయంలో నీళ్లు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు, భోజనం చేసిన గంట తర్వాత నీళ్లు తాగడం వల్ల శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుతుంది. బరువు అదుపులో ఉంటుంది. ఊబకాయం పెరగదు, జీర్ణక్రియ బలపడి కడుపు తేలికగా అనిపిస్తుంది. గ్యాస్, అసిడిటీ సమస్య ఉండదు. శరీరం ఆహారం నుంచి పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. శరీరం మరింత రిలాక్స్ అవుతుంది. భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగడం హానికరం. సరైన సమయంలో నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా ఊబకాయం, ఆమ్లత్వం, ఉబ్బరం వంటి సమస్యలను కూడా నివారించవచ్చు.

# విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం, 14 జనవరి 2026

www.viswamvoice.com




# భోగ భాగ్యాలిచ్చే భోగి పండుగ

## ఈ పండుగ విశిష్టత ఇదీ..



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : భోగికి ముందు తర్వాత చలి మంటలుగా పిలిచే వాటిని ఆరోజు మాత్రం భోగి మంటలు అంటారు. దక్షిణాయనం లోని వర్షాలకు,చలికి దేహంలో పెరిగిన వాత లక్షణాలు, అనారోగ్యాలు నువ్వుల నూనెతో, మూలిక గుణాలు గల కట్టెలు, కంపలతో కాగిన నీళ్లతో అభ్యంగన స్నానం చేస్తే తొలగుతాయనేది పూర్వీకుల విశ్వాసం. ఆరోగ్యం,నూతనోత్సాహం ఉత్త రాయణం వైపు నడిపిస్తుంది. భోగిమం టల్లో ఇంత అంతరార్థం ఉంది. దీన్నిబట్టే ఈ పండుగ ప్రాధాన్యత గ్రహించాలి. ఏడాది పొడవునా ఎన్నో పండగలు జరుపుకుంటాం. ప్రతి పండుగకు ఏదో ఒక నేపథ్యం ఉంటుంది. కానీ భోగి అరుదైన స్వతంత్రం ఉన్న పండుగ. భోగి అనే పేరులోని ఎంతో అంతరార్థం ఉంది. ఇది ఏ దేవుడిని, దేవతను సూచించదు. మరి భోగి అనే పేరు ఎందుకు వచ్చింది..? ఎలా వచ్చిందో తెలుసుకుందాం..

**రాజ భోగాలు...**

భోగములు..అంటే సుఖములను అనుభ వించేవాడు భోగి. తెలుగు నేల వ్యవసాయ ప్రధానమైనది.ఏడాది పొడవునా కష్టపడిన రైతు పండిన పంటతో ఆనందంగా ఇంటికి వచ్చి భార్యా పిల్లలు, బంధుమిత్రులతో రాజభాగాలను అనుభవించే పండుగ గనక దీన్ని భోగి అంటారు. దక్షిణాయానాం చివర రోజు ఇది. ఆనాడు ఐహికమైన, భౌతికమైన సుఖాలను భోగాలను అం దరితో పంచుకోవాలి. పండిన పంటలను పనివారికి, హరిదాసులకు, యాచకులకు, పశుపక్షాదులకు వితరణ చేయడం రాజభోగం. సంపదను పదిమందికి త్యాగం చేయడం భోగం... తానొక్కడే తినడం రోగం. అనే సత్యాన్ని తెలిపేదే భోగి పండుగ. మరునాటి ఉత్తరాయాణంలో ఆధ్యాత్మిక, పరమార్థక చింతనలో ప్రధానమైన త్యాగగుణాన్ని భోగి అందిస్తుంది. అన్ని లోహాలను బంగారంగా మార్చే పరుషవేదిని తయారు చేయడానికి వేమన తన స్నేహితులతో చాలా ప్రయోగాలు చేసి వైఫల్యాలు ఎదుర్కొన్నాడు. చివరికి విజయం లభించి మేలిమి బంగారం తయారయ్యేసరికి వైరాగ్యం వచ్చి యోగి అయ్యాడు. అదే భోగి పండుగ రహస్యం.

**పురుషులకు పండుగభోగం**

పాత బట్టలను పేదలకు పంచాలి.. పాడైపోయిన పాత వస్తువులను తగలబెట్టి అందరూ అందులో చలిమంట కాసుకుంటూ ఆనందించాలి. వేడి నీళ్లు పెట్టుకుని తలంటూ పోసుకోవాలి. బంధాలే దుఃఖాలకు కారణమని తెలుసుకోవాలి. ఎండిపోయిన చెట్టు కొమ్మలను విరిస్తే రాబోయే వసంతానికి కొత్త కొమ్మలు వస్తాయి. గత వర్షాకాలంలో మొలసిన కలుపు మొక్కలను తగలబెడితే నేల శుభ్రమవుతుంది. చలికి పెరిగిన దోమలు భోగిమంట పొగ, మంటలతో తగ్గిపోతాయి.

**గొబ్బెమ్మలను సాగనంపే భోగం**

ఆవు పేడ మనకెంతో పూజనీయంగా, ఆరోగ్యకరంగా ఉపయోగపడుతుంది. దాంతో ధనుర్మాసం నెల రోజులు గొబ్బెమ్మలు పెట్టి పూలతో అలంకరించి పూజిస్తారు. పిడకలపై ఆవుపాలతో కొత్త బియ్యంతో పొంగలి వండుతారు. భోగి పండుగనాడు సాయంకాలం సంధిగొబ్బెమ్మెలను పెట్టి పూజిస్తారు. పాటలు పాడి కోరికలు కోరుకుంటారు. పెద్ద ముత్తైదువులకు వాయినాలు, గొబ్బెమ్మలను గోపికలు గా భావిస్తారు. తల్లికి ప్రత్యామ్నాయంగా గోమాత చెప్పబడింది. తల్లిపాలు లేని పిల్లలకు ఆవుపాలే దిక్కు. భోగినాడు గోదా శ్రీ రంగనాదుల కళ్యాణం జరిగింది. ధనుర్మాసం నెల రోజులు ఆమె గోపికా భక్తితో పాటలు పాడింది. ఇల్లు పాడిపంటలతో వర్ధిల్లడానికి గోపికల వలే ప్రార్థించి గొబ్బబ్బలను సాగనంపడమే భోగి పండుగలో స్త్రీల పాత్ర.

**పిల్లలకు ఆరోగ్య భోగం..**

భోగి పళ్ళు, బొమ్మల కొలువులు కూడా ఈ పండుగకు ప్రధానమైనవి. రేగి పండ్లు చిన్నపిల్లల తలపై పోసి పేరాంటం జరుపుతారు. రేగి పండుగను ఆర్కఫలం అంటారు. సూర్యునికి ప్రతినిధిగా సౌరశక్తిని, జ్ఞానాన్ని ,ఆరోగ్యాన్ని ఇచ్చే శక్తి రేగి పండ్లకు ఉంది.ఉత్తరాయాణం లో రాబోతున్న మొదటి చాంద్ర మానమాసం మాఘమాసం. ఇది సూర్యారాధనాల కాలం. చిన్న పిల్లలకు రేగుపండ్లు తలపై పోయడం వలన వాటి స్పర్శ వారికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. సూర్యుడు ఆశీస్సులను అందిస్తున్నట్లు అవుతుంది. భోగినాడు బొమ్మల కొలువులకు హారతి ఇస్తారు. పిల్లల్లో సుజనాత్మకతను, పరిశీల విజ్ఞానాన్ని, పరిజ్ఞానాన్ని, నిర్మాణ శాస్త్ర దృష్టిని పెంపొందించే బొమ్మల కొలువలను ఆరోజు ఏర్పాటు చేస్తారు. అందుకే ఇది పిల్లల భోగి పండుగ.

**దంపతులకు ఇంద్రభోగం..**

ఇంద్రభోగాలు అన్నిటికంటే గొప్పవి దేవతల రాజుగా స్వర్గంలోనే కాక యజ్ఞయాగాది కర్మకుల లోనూ పెద్ద భాగాన్ని పొందుతారు. భోగి అనే పదానికి ఇంద్రుడే సరిపోడు. తూర్పు దిక్కుకు, మేఘాలకు అధిపతిగా భూమికి వర్షాన్ని ఇచ్చేవాడు ఇంద్రుడే. భోగి పండుగ ఇంద్ర పూజ కోసం ఏర్పడింది. ఉత్తరాయాణం దేవాయణం కాలం కనుక ముందు రోజు దేవతలు అధిపతి అయిన ఇంద్రున్ని పూజించి ప్రసన్నం చేసుకోవాలి. భోగి మంటలు మంత్ర రహితమైన హెూమాలుగా ఇంద్రుడిని ఆరాధించి సంతోష పరచాలి. ఆ మంటలతో నీరు, గాలిలో తేమ ఆవిరిగా మారి పొగతో నింగికి చేరి మేఘాలు ఏర్పడి అనుకూల పరిస్థితుల్లో వర్షాలు కురుస్తాయి. గోదాదేవి రంగనాథుడి కోసం ధనుర్మాసం అంతా చేసిన తపస్సుకు రంగనాథుడు ప్రత్యక్షమై పెళ్లి చేసుకున్నాడు. ఒకరికొకరు ఇష్టపడిన స్త్రీ పురుషులు దంపతులైతే అప్పుడే భోగి అవుతారని ఈ భోగి పండుగ తెలియజేస్తుంది.

మహిళలపై వరకట్న వేధింపులను

# నివారించాలి

- బాధితులకు తక్షణ సహాయం
- వరకట్న నిషేధ చట్టం - 1961 అమలుపై అవగాహన పెంచాలి
- తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో అడ్వైజరీ బోర్డ్ కమిటీ ఏర్పాటు
- ఇంచార్జ్ కలెక్టర్ మేఘా స్వరూప్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వరకట్న నిషేధ చట్టం–1961ను సమర్థవంతంగా అమలు చేయడం, మహిళలపై వరకట్న వేధింపులను నివారించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా జిల్లా అడ్వైజరీ బోర్డ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరకట్న నిషేధ చట్టం–1961 అమలు కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్/ కమిటీ చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి - (ప్రొహిబిషన్ ఆఫీసర్‌గా, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సభ్యులుగా, స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి ఐదుగురు సామాజిక కార్యకర్తలు (సోషల్ వర్కర్స్) సభ్యులుగా నియమించబడినట్లు మేఘా స్వరూప్ తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలను పరిశీలిస్తూ ఇన్‌చార్జ్ జిల్లా మేజిస్ట్రేట్ మరియు కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, వరకట్న నిషేధ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చట్టం ఉద్దేశ్యం, శిక్షలు, బాధితులకు లభించే రక్షణ, సహాయక వ్యవస్థలపై గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను సూచించారు. వరకట్న వేధింపులకు గురైన మహిళలు లేదా వారి కుటుంబ సభ్యులు వెంటనే 'ఉమెన్ హెల్ప్‌లైన్ 181'కు సమాచారం అందించవచ్చని, అదేవిధంగా మహిళలు శారీరక, మానసిక, సామాజిక వేధింపులకు గురైన సందర్భాల్లో 'సఖి వన్ స్టాప్ సెంటర్ల ద్వారా ఉచితంగా అందించే న్యాయ, వైద్య, కౌన్సెలింగ్, పోలీసు సహాయ సేవలను వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కమిటీ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం వరకట్న నిషేధ చట్టం అమలులో శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, పోలీస్, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఒకే దిశలో పనిచేయడం అన్నారు. అదే సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన మార్గనిర్దేశం అందించడం, ఫిర్యాదులు వచ్చిన వెంటనే తక్షణ చర్యలు చేపట్టే విధంగా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుంది అని తెలియ చేశారు. వరకట్నానికి వ్యతిరేకంగా సామాజిక బాధ్యతను పెంపొందించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి చట్టంలోని నిబంధనలు, బాధ్యతలను స్పష్టంగా తెలియజేయాలని, వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం నేరమని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి టి శ్రీదేవి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులైన ఐదుగురు సామాజిక కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ పరీక్ష సర్టిఫికెట్ల ధృవీకరణకు

# గడువు జనవరి 20 ఆఖరు

డిఈవివో కె.వాసుదేవరావు



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : డిసెంబర్ 7వ తేదీన నిర్వహించిన నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్షిప్(ఎన్.ఎం.ఎం.ఎస్) పరీక్షకు హాజరైన విద్యార్థులు తమ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు మరియు 7వ తరగతి మార్కుల శాతం సర్టిఫికెట్లను తప్పనిసరిగా జనవరి 20 తేదీ లోపు సిద్ధం చేసుకోవాలని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు సర్టిఫికెట్ల ధృవీకరణకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో పత్రికా ప్రకటన రూపంలోనూ, అలాగే పాఠశాల విద్యా శాఖ అధికారిక వెబ్‌సైట్ ఋఋఋ.ఎంఎ.ఖఞూ.న్రోజ.ఉఖ లో విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు www.bse.ap.gov.in వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తాజా సమాచారాన్ని తెలుసుకోవాలని కోరారు. ఈ పరీక్ష ఫలితాల ప్రక్రియలో భాగంగా, విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన నిమిత్తం జాబితాను పాఠశాల విద్యా సంచాలకులు ద్వారా సంబంధిత జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కార్యాలయానికి త్వరలో పంపడం జరుగుతుందని తెలిపారు. ఆ సమయంలో అధికారులు కోరిన వెంటనే హాల్ టికెట్ జిరాక్స్ కాపీతో సహా అన్ని అవసరమైన సర్టిఫికెట్లను జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి వారు సూచించిన గడువు తేదీలోపు సర్టిఫికెట్ల నకళ్లను సమర్పించని విద్యార్థుల వివరాలు తుది జాబితా నుంచి తొలగించబడతాయని, దీనికి తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా (గ్రూప్--1 లేదా (గ్రూప్--2 లేదా గ్రూప్--3కు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలని తెలిపారు. ఈ పరీక్షను జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని, స్కాలర్షిప్ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు www.scholarships.gov.in (జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్) లేదా www.bse.ap.gov.in (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్) లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తుది జాబితా విడుదలైన అనంతరం ఎటువంటి అభ్యర్థనలు, వినతులు, కోర్టు వ్యాజ్యాలు లేదా లోకాయుక్త ఫిర్యాదులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడవని స్పష్టం చేశారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, గడువు తేదీకి ముందుగానే అవసరమైన అన్ని సర్టిఫికెట్లను సిద్ధం చేసుకుని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కార్యాలయానికి అందజేయాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం కె. వాసుదేవరావు తెలిపారు.

సంక్రాంతి ప్రయాణాల్లో

# ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై ఉక్కుపాదం

- ప్రయాణికుల రక్షణే లక్ష్యం. - ఆర్టీసి ఛార్జీలకు మించి వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు
- అధిక ఛార్జీలపై ఫేర్ మానిటరింగ్ టీమ్‌లతో నిరంతర నిఘా : జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్.సురేష్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని తూర్పుగోదావరి జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా RTGS పర్యవేక్షణ వ్యవస్థతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన Fare Monitoring Teams ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు (అభిబస్, రెడ్‌బస్ తదితర యాప్‌లు)లో ప్రైవేట్ బస్సుల ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇజ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని, దానికంటే ఎక్కువ ధరలకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24x7 హెల్ప్‌లైన్ నెంబర్ 92816 07001ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు, టికెట్ ధరలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు వెల్లడించారు. గత ఐదు రోజులుగా నిర్వహించిన ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 13 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.1,30,000/- జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ తదితర నిబంధనలు ఉల్లంఘించిన 18 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.64,300/- జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతుందని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని ఆర్ సురేష్ స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# అవయవదానం, జీవన్ దాన్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

- పీఎంపీల సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) కొవ్వూరు మండలం ఆధ్వర్యంలో సభ్యులు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా అవయవదానం, జీవన్ దాన్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఈ కరపత్రాలను ఆవిష్కరించడం చాలా శుభదినమని,గ్రామాల్లో పీఎంపీలు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజా ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నందుకూను సంఘ పెద్దలను సంఘ సభ్యులు అందర్నీ అభినందించారు.జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం లు మాట్లాడుతూ గ్రామాల్లో అసోసియేషన్ ద్వారా ఈ ఏడాది అంతా అవయవదానం పై అవగాహన కల్పించడం జరుగుతుందని దీనిలో భాగంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ను కలవడం తద్వారా ఈ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు పోతుల సత్య వర ప్రసాద్ కార్యదర్శి పాండ్రాకుల వీర వెంకట సత్యనారాయణ కోశాధికారి పేరూరి దాని శంకరం రవి ప్రసాద్ సత్యనారాయణ మూర్తి వివిధ నాయకులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం ఉత్సవంతో

# కోనసీమకు ముందే సంక్రాంతి

**డ్రాగన్ పడవల పోటీలతో ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి వేగవంతం**

**ఉత్సవాలను విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే బండారు కృషి అమోఘం**

**రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రులు కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్**



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాలతో కోనసీమకు మకర సంక్రాంతి మూడు రోజుల ముందే వచ్చిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, పర్యాటక, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఎంఎంఎస్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లు అన్నారు. మంగళవారం లొల్లలాకుల వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్ లను వారు పరిశీలించారు. అనంతరం డ్రాగన్ పడవల



సెమీఫైనల్స్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ మించిన అందాలు కోనసీమలో ఉన్నాయని ఆత్రేయపురం ఉత్సవం ప్రపంచానికి చాటిందని తెలిపారు. ఆత్రేయపురం పూతరేకులకు ప్రసిద్ధి అని చిన్న గ్రామం అయినా పూతరేకులతో తెలుగు సంస్కృతిలో ప్రత్యేక స్థానం సాధించిందని, దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు పొందిందని అన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేసిన కృషి అమోఘమని అన్నారు. ఈ ప్రాంతమంతా టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి వైభవంతో ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని, ఆత్రేయపురం చుట్టుపక్కల టూరిజం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. లొల్ల లాకుల వద్ద శాశ్వతంగా టూరిజం అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలు చేపట్టాలన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆలోచనలకు సహకరిస్తామన్నారు. టూరిజం అభివృద్ధి చెందితే స్థానికులకు ఉపాధి లభిస్తుందని, యువతకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కేరళలోనే కాకుండా కోనసీమలో సైతం పడవల పోటీలు అద్భుతంగా నిర్వహించవచ్చని ఈ ఉత్సవాల ద్వారా అందరికీ తెలిసిందన్నారు. సంక్రాంతి సంబరాలకు కోనసీమకు రావడం ఆనందంగా ఉందని, టూరిజం అభివృద్ధికి ఇక్కడ అన్ని అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. అనంతరం హెూంమంత్రి వంగలపూడి అనిత గాలిపటాలను ఎగురవేసి గాలిపటాల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు ,దాట్ల బుచ్చిరాజు, రాజోలు తెదేపా ఇన్చార్జి గొల్లపల్లి అమూల్య, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్, డిఎస్పి సుంకర మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు ఎమ్మెల్యేలను ఎమ్మెల్యే బండారు ఘనంగా సత్కరించారు.



సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ పడవల పోటీలు

# విజయవంతమైనందుకు సంతోషంగా ఉంది : ఎమ్మెల్యే బండారు

**ఈ పోటీలు ప్రతి ఏడాది కొనసాగాలి : కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావుల వ్యాఖ్య**



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి పండుగ దేశంలోనే అత్యంత ఘనంగా నిర్వహించుకునేది మన గోదావరి జిల్లాలలోనేనని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. డ్రాగన్ పడవల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి శ్రీకర్, యువనాయకులు జ్యోతుల నవీన్, బండారు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. డ్రాగన్ పడవల పోటీల్లో 1000 మీటర్ల లో ఏలూరుకు చెందిన బండారు బలగం టీమ్ రూ. 2 లక్షలు ప్రథమ బహుమతిని గెల్చుకోగా,పల్నాడు టీమ్ ద్వితీయ బహుమతి రూ. 1లక్ష, తృతీయ బహుమతిగా కోనసీమ టీం రూ. 50వేలు గెలుచుకున్నాయి. 500 మీటర్ల లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంకు చెందిన ఎర్రకాలువ టీం ప్రథమ బహుమతి రూ. 70 వేలు,ద్వితీయ బహుమతి రూ. 50వేలను కర్నూలు టీమ్, తృతీయ బహుమతి రూ. 30వేలను పల్నాడు 2 టీమ్ గెలుచుకున్నాయి. వారందరికీ కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం కానీ, కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కానీ పెద్ద ఎత్తున ఖేల్ ఇండియా, ఫిట్ ఇండియా పేరుతో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. కోనసీమను టూరిజం పరంగా ఎలా అభివృద్ధి చేయాలో, ఏ ఏ ప్రాజెక్టులు తీసుకురావాలనే ఆలోచన చేసి చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. పడవల పోటీలు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయన్నారు. సంక్రాంతి అంటే కోడిపందాలు మాత్రమే అనే తత్వం ఈ మధ్య పెరుగుతుందని, సంక్రాంతి అంటే మన సంస్కృతి, సంప్రదాయాలు అని భావితరాలకు తెలియజేయడానికి ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాలు తోడ్పడ్డాయని, ఇక్కడ ఏర్పాటుచేసిన డ్రాగన్ పడవల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల్లోకి సంక్రాంతి ఉద్దేశ్యాన్ని తీసుకువెళ్లాయని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ అన్నారు. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను టూరిజం దిశగా అభివృద్ధి చేసే విధంగా కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మన రాష్ట్రానికి కేంద్ర నిధులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాలు కోనసీమ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మూడు రోజుల పాటు జరిగిన ఆత్రేయపురం ఉత్సవం విజయవంతం అయినందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే బండారు అన్నారు. డ్రాగన్ పడవల పోటీలు, ఈతల పోటీలు, లొల్ల లాకుల వద్ద ఫుడ్ ఫెస్టివల్, డ్వాక్రా ఉత్పత్తుల ఎగ్జిబిషన్ అండ్ సేల్, గాలిపటాల పోటీలు, మహాత్మా గాంధీ జూనియర్ కళాశాల ఆవరణలో సినీ ఆర్కెస్ట్రా, సహారా బ్యాండ్ వంటి వినూత్న కార్యక్రమాలతో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా ఆత్రేయపురం ఉత్సవం ఘనంగా జరిగిందన్న కీర్తి సాధించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సవాలకు ఆహ్వానించిన వెంటనే కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఈ కార్యక్రమానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం నిర్వహించిన కమిటీ వారిని ఎమ్మెల్యే అభినందించారు. కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు.



# తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఎలా ఉంటుంది..?

బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన వాయుగుండం కారణంగా శ్రీలంక, తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అయితే.. ఆంధ్రప్రదేశ్ కు అల్పపీడనం ముప్పు తప్పింది.. ఈ క్రమంలో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది.. బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన వాయుగుండం కారణంగా శ్రీలంక, తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అయితే.. ఆంధ్రప్రదేశ్ కు అల్పపీడనం ముప్పు తప్పింది.. ఈ క్రమంలో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది.. తాజా వెదర్ రిపోర్ట్ ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉంది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, యానములో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి..

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ఽ యానాం:-

మంగళవారం, బుధవారం, గురువారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశము ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:-

మంగళవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది.

బుధవారం, గురువారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశము ఉంది.

రాయలసీమ:-

మంగళవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. బుధవారం, గురువారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది.

గమనిక :- రాగల 5 రోజుల్లో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదులో గణనీయమైన మార్పు ఉండదు.

తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ విశ్లేషణ, వాతావరణ హెచ్చరికలు:

తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా తూర్పు/ఆగ్నేయ దిశల నుండి వీచుచున్నవి. వీటి ప్రభావంతో రాగల 3 రోజులకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. మంగళవారం, బుధవారం, గురువారం తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

వాడపల్లి వెంకన్న ఆలయంలో

# గోదా కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి





**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ఖ్యాతిగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సంక్రాంతి సందర్భంగా భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదా రంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు) ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనుర్మాస మాసోత్సవాల్లో భాగంగా భోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయం ప్రాంగణంలో బుధవారం ఉదయం భోగిమంట వేయడం జరుగుతుందని అనంతరం గోదాదేవి రంగనాథుని కళ్యాణాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు ఈ కళ్యాణోత్సవంలో సుమారు 2500 మంది యువతీ యువకులు పాల్గొననున్నారని వారు తెలిపారు.

సంక్రాతి పండుగ ఐక్యతను ప్రతిబింబించేలా

# ఘనంగా నిర్వహించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్** సంక్రాంతి పండుగ, కోనసీమ జిల్లా సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగను ఐక్యతను ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యాలయ ప్రాంగణాన్ని రంగవల్లులు, సంప్రదాయ అలంకరణలతో ముస్తాబు చేసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్ సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగ సందడిని పెంచారు. ఉద్యోగుల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందించేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, సంక్రాంతి ప్రాధాన్యతను చాటే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు ఎకో ఫ్రెండ్లీ విధానాలు అవలంబించాలని సూచించారు. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా స్టీల్ బాటిళ్లు, మట్టి పాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. డీఆర్ఓ కె. మాధవి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను శాంతియుతంగా, క్రమశిక్షణతో జరుపుకోవాలని, కోడి పందాలు, జంతు హింసకు సంబంధించిన కార్యక్రమాలు నిషేధించబడ్డాయని ప్రజలకు సూచించారు. ప్రజలు సంయమనం పాటించి ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. రంగవల్లులు, పట్టు వస్త్రాలు, పశువుల అలంకరణలతో సంప్రదాయాన్ని కాపాడుకుంటూ ఆనందంగా సంక్రాంతి జరుపుకోవాలని సూచించారు. గాలిపటాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా స్థాయి కమిటీల పర్యవేక్షణలో నిర్వహించాలన్నారు. చివరగా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా జాయింట్ కలెక్టర్, డీఆర్ఓలు ఎడ్లబండిపై ప్రయాణించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ అడపా ఉదయభాస్కర్, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, వికాస్ జిల్లా మేనేజర్ జీ. రమేష్, కలెక్టరేట్ సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు.

# గెద్దనపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కేంద్ర మంత్రి వర్మను కలిసిన బిజెపి ముఖ్య నేతలు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గెద్దనపల్లి గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ని భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు యాళ్ల దొరబాబు, బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు దూరి రాజేష్ తదితరులు మంత్రి వర్మకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారందరూ కలిసి గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి వేడుకలను పల్లెటూరి వాతావరణంలో జరుపుకోవడం ఆనందదాయకమని మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. కోనసీమ సంప్రదాయ పద్ధతుల్లో మంత్రికి ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసులు పక్షపాత వైఖరితో బాధిత దళితులను

# అక్రమ అరెస్ట్ చేయ్యడాన్ని ఖండిస్తున్నాం..

**దళిత చైతన్య వేదిక**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గం, కొత్తపేట మండలం గంటి గ్రామంలో బాధిత దళిత యువకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయ్యడం, రిమాండ్ కు పంపడం దుర్మార్గమని దళిత చైతన్య వేదిక నాయకులన్నారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు పట్టణంలో దళిత చైతన్య వేదిక కార్యాలయంలో మట్టా సురేష్ కుమార్ అధ్యక్షతన దళిత చైతన్య వేదిక కార్యవర్గ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గంటి గ్రామంలో దళిత యువకులపై జరిగిన దాడిని, పోలీసులు పక్షపాత వైఖరితో బాధిత దళితులను అక్రమ అరెస్ట్ చేయ్యడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. దళితులపై మూకుమ్మడిగా దాడిచేసిన దోషులను అరెస్ట్ చేయ్యకుండా ఆత్మరక్షణకోసం ప్రతిఘటించిన దళితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయ్యడం పోలీస్ వ్యవస్థ దళిత వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. ఒకే వర్గానికి కొమ్ముకాస్తూ దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఒకే వర్గానికి కొమ్ముకాస్తూ దళితులపై దాడులు పునరావృతం కావడానికి కారణమౌతున్న సంబంధిత పోలీస్ అధికారులపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. బాధిత దళిత యువకులపై కస్టోడియల్ టార్చర్ చేసిన సంబంధిత పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని, జిల్లా కలెక్టర్ ను కోరుతున్నట్లు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్, మండల అధ్యక్షులు మండపాటి మధు, ఉప్పే జగదీష్, కారుపల్లి గోపాలన్, గోగి మోహన్, చొప్పల జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల బరులను
# ధ్వంసం చేసిన పోలీసులు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోని వివిధ గ్రామాల్లో సంకాంత్రి వేడుకల సందర్భంగా కోడి పందాలు, పేకాట, గుండాట వంటి జూదాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్న బరులను పోలీసులు ధ్వంసం చేస్తున్నారు.అబశ్రీశ్రీ ప్రత్తిపాడు మండలం ధర్మవరం, శరభవరం, ఒమ్మంగి, లంపకలోవ గ్రామాల్లో సిద్ధం చేసిన కోడి పందాల నిర్వహణ బరులని సీఐ. బి.సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మికాంతం, తహశీల్దార్ ఎం.సూర్యప్రభ నేతృత్వంలో మంగళవారం ధ్వంసం చేశారు. దీనిలో భాగంగా బరులకు సిద్ధం చేస్తున్న నేలను బరుల ఆనవాళ్లు లేకుండా ట్రాక్టరుతో దున్నించారు. అలాగే శంఖవరం మండలం అన్నవరంలో ప్రతీ ఏటా ఒకే చోట బరులను నిర్వహిస్తుంటారు. ఆ చోటును ఎస్సై జి.శ్రీహరిబాబు, శంఖవరం మండల డిప్యూటీ తాహసిల్దార్ కిరణ్ సంయుక్త సారథ్యంలో సోమవారం ట్రాక్టరుతో దున్నించారు. అంతే కాకుండా కోడి పందాలు, పేకాటలు, గుండాటలు, రికార్డింగ్ డాన్స్ మొదలగు జూదాల బరుల తయారీ, జూదాల నిర్వహణ భారత న్యాయ సంహితలో పేర్కొన్న వివిధ చట్టాల రీత్యా నేరం. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని ఆయా స్థలాల్లో ఫ్లెక్సీలను ప్రదర్శించారు.అబశ్రీశ్రీ అనంతరం ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్సైలు ఎస్.లక్ష్మికాంతం, జి.శ్రీహరిబాబు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా భోగీ, సంక్రాంతి, కనుమ ఈ మూడు పండుగ రోజుల్లోనూ కోడి పందాలు, పేకాట, గుండాట, నంబరు గుండు వంటి జూదాలను, రికార్డింగ్ డ్యాన్సులనూ నిర్వహించరాదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలును ఉల్లంగించిన నిర్వాహకులు, ఆటగాళ్లపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూదాలు, కోడి పందాల జోలికి వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగను శాంతియుతంగా కుటుంబంతో ఆనందంగా జరుపు కోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పంతం నానాజీ సుడిగాలి పర్యటన

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
### ప్రతీ గ్రామంలో పజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పేదవానికి వైద్యం గ్రామాల్లోని అందే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. మంగళవారం కరప మండలంలోని ఎమ్మెల్యే పంతం నానాజీ సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. నడకుదురు, పెనుగుదురు, కరప చివరి ప్రాంతమైన వేపకాయల పాలెం లో గ్రామ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.108 లక్షలు , అరుట్లకట్ట గ్రామంలో 55 లక్షలతో నిర్మాణానికి భూమి పూజ చేశారు. 30 లక్షల తో నిర్మించిన సిసి రోడ్డు,రూ 2.50 లక్షలతో నిర్మించిన గోకులం ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, డిఇ శ్రీనివాస్, ఏఇ శైలజ,మాజీ మంత్రి చిక్కాల, సులికుర్తి వెంకటేశ్వరరావు, కరప డిసి చైర్మన్ పీజీ సత్యనారాయణ, ఆత్మ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్, భోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్,సొసైటీ చైర్మన్ వెలుగుబంట్ల సూరిబాబు, రెడ్డిపల్లి నారాయణరావు, దూడల నారాయుడు, సైనవరపు భవాని శంకర్,ఎం ఎస్ .ఎం .ఇ డైరెక్టర్ ఎం ప్రసన్నకుమార్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెండు గోవిందు, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ,బిరుదబాబులు తదితర జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటిన సంక్రాంతి వంటకాలు..

## దేశ, విదేశాల్లో తెలుగింటి గుమగుమలు

సంక్రాంతి అనగా గుర్తేది భోగి మంటలు, గాలిపటాలు, కొత్త అల్లుళ్లు, నోరూరించే పిండి వంటలు. కానీ ప్రస్తుత బిజీ జీవితంలో సంక్రాంతి సాంప్రదాయ పిండివంటలు తయారు చేసుకోవడం కష్టమైంది. ఈ నేపథ్యంలో ఇంటి తరహా వంటకాలకు, ముఖ్యంగా క్షీరపురి చీరాల పిండివంటలకు విపరీతమైన గిరాకీ పెరిగింది. నాణ్యత, శుచి, శుభ్రత పాటిస్తూ తయారు చేసే అరిసెలు, కజ్జికాయలు వంటివి దేశ విదేశాల్లో ప్రఖ్యాతి పొంది, సంక్రాంతి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సంక్రాంతి అనగా గుర్తేది భోగి మంటలు, గాలిపటాలు, కొత్త అల్లుళ్లు, నోరూరించే పిండి వంటలు. సంక్రాంతి సమయంలో ప్రతి ఇంటా ఘుమఘుమలాడే సువాసనలతో పిండివంటలు వండుతుంటారు. అరిసెలు, సకినాలు, గారెలు ఇలా రకాలు ఉన్నప్పటికీ పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇష్టపడే తినే వంటకాలు అనేకం ఉన్నాయి. జిహ్వాకో రుచి అన్నట్టుగా తీపి, కారాలతో రకరకాల పిండివంటలు వండి వడ్డించడం సంక్రాంతి విశేషం. అయితే ఇప్పుటు ఈ బిజీ లైఫ్లో ఇంట్లో వంటకాలు చేసుకోవాలంటే ఎవ్వరూ ఓపట్లేదు. సిటీలో ఎవరికి వారు యమునా తీరే అన్నట్టుగా ఉంటున్న ఈ కాలంలో రోజువారీ వంటకాలు చేసుకోవడమే కష్టమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో సాంప్రదాయ పిండివంటలు చేసేవారికి గిరాకీ పెరిగింది. ముఖ్యంగా క్షీరపురిగి పేరొందిన చీరాల పిండివంటలకు దేశ విదేశాల్లో మంచి డిమాండ్ ఏర్పడింది. తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతొ గతంలో సంక్రాంతి అంటే 10 రోజుల ముందు నుంచే ఇంటిళ్లపాది ఒక్క చోట చేరి అరిసెలు, చక్రాలు, కజ్జికాయలు, చక్రాలు, జంతికలు, మురుగులు, చెక్కలు లాంటి పిండి వంటలు తయారు చేయడం పరిపాటి. కానీ ఇదంతా ఒకప్పటి మాటొ ప్రస్తుతం ఆపరిస్థితులు ఉన్నాయా.. అంటే, చాలావరకు తగ్గిపోయాయనే చెప్పొచ్చు.. ఈ బిజీ లైఫ్లో సమయానికి భోజనం చేసే తీరికలేక ఉద్యోగం, వ్యాపారం అంటూ పరిగెడుతన్నారు. క్షణం తీరిక లేకుండా డబ్బు సంపాదన కోసం పరిగెత్తాల్సిన పరిస్థిలు ఉన్నాయి. ఇక సిటీల విషయంలో అయితే పిండివంటలు కాదు కదా, కనీసం రోజు వారీ వంటలు కూడా చాలావరకు మానేశారు. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే ఇక సిగ్వీ, జమోటా వంటి ఆన్లైన్ డెలివరీ చేసే సంస్థలకు ఫుడ్ ఆర్డర్లు ఇచ్చి కడుపునింపుకోవాల్సిన పరిస్థితులు. ఓ కుటుంబంలో నలుగురు ఉంటే నలుగురు కలిసి కూర్చొని మాట్లాడుకుంటూ భోజనం చేసే సందర్భాలు తక్కువైపోయాయి. ఇక పండగలకు, పబ్బాలకు పిండి వంటలు తయారీ సంగతి పూర్తిగా మర్చిపోయారు. ఇలాంటి క్షణం తీరిక లేని సమయాల నేపథ్యంలో పండుగ రోజుల్లో సంప్రదాయ వంటకాలు తయారు చేసి అందించే చిరు వ్యాపార సంస్థలకు గిరాకీ పెరిగింది. ఇంటి తరహా వంటకాలకు మార్కెట్లో ఆదరణ లభిస్తోంది. అందులోను సంక్రాంతి, దసరా, వినాయక చవితి వాంటి పండుగల రోజులలో మరింతగా హెూమ్లీ వంటకాలకు బాగా గిరాకీ ఏర్పడింది. ఈనేపథ్యంలో బాపట్ల జిల్లా లో క్షీరపురిగా పిలుచుకునే చీరాలలో ఇంటి తరహా వంటకాలకు పెట్టింది పేరు. అనేక మంది దీనినే ఉపాధిగా చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి హెూమ్ ఫుడ్స్లో తయారు చేస్తున్న లక్ష్మీ హెూమ్ఫుడ్స్లోని అరిసెలు, కజ్జికాయలు, సున్నుండలు, చక్కిలాలు, జంతికలు నాణ్యమైనవి తయారు చేస్తుండటంతో వీటికి మంచి పేరు ఉంది. ఇక్కడ తయారయ్యే పిండి వంటలు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా సహా మరికొన్ని దేశాలకు సరఫరా చేస్తున్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకపోవడం వల్ల తమ పిండి వంటలకు మంచి గిరాకీ ఉందని హెూమ్ ఫుడ్స్ నిర్వాహకులు చెబుతున్నారు. ఖచ్చితంగా రోటిలో కొట్టిన బియ్యాన్నే అరిసెల తయారీకి ఉపయోగిస్తున్నారు. పాత పద్ధతులు అంటే అమ్మమ్మ కాలంనాటి రుచులు వచ్చేలా శుచి ,శుభ్రత పాటిస్తూ పిండి వంటకాలను తాయారు చేస్తున్నారు. ఇలా తయారైన క్షీరపురి చీరాల పిండివంటకాల రుచులు దేశంలోని అని రాష్ట్రాలతో పాటుగా విదేశాలకు తరలివెళుతున్నాయి. మన బిజీ లైఫ్ లో సాంప్రదాయ వంటకాలను సొంతంగా తాయారు చేసుకోవడం మర్చిపోయి చాల మంది ఆర్డర్ లో అయినా తెప్పించుకొని సంక్రాంతి సాంప్రదాయ పిండి పంటకాలను ఆస్వాదించేస్తున్నారు. చీరాలలో తయరుచేస్తున్న పిండి వంటకాలను ప్రత్యేకంగా పండుగ రోజులను దృష్టిలో పెట్టుకుని రుచి, శుచిగా తయారు చేస్తామని, అందుకే తమ పిండి వంటలకు దేశ, విదేశాల్లో గిరాకీ బాగుంటుందని పిండి వంటల నిర్వాహకుడు పోలిశెట్టి రఘు చెబుతున్నారు.



## నగర సంకీర్తన భక్తులకు
# సన్మానం, జ్ఞాపికల బహుకరణ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలో ధనుర్మాసం 30 రోజులూ ఉదయం 5 గంటలకు నుండి నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్న 200 మంది భక్తులను జనసేన పార్టీ అధ్యక్షుడు, జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యులు మేకల కృష్ణ మంగళవారం ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహూకరించారు. పూర్వపు హిందూ మత సంప్రదాయం ప్రకారం ధనుర్మాసంలో స్థానికంగా నగర సంకీర్తన చేస్తున్న భక్తులను గుర్తించి వారికి సన్మానం చేసి సనాతన ధర్మం నియమాలను అనుసరించి "ధర్మమాన్ని నీవు కాపాడితే అది నిన్ను కాపాడుతుందనే" భగవద్గీత బావాన్ని అనుసరించి తన వంతు సహాయ సహకారాలను అందించాలనే సదుద్దేశంతో ఈ సన్మానం చేసారు. కృష్ణ తన తల్లి తండ్రులు మేకల సుభద్రమ్మ అప్పారావుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అబశ్రీశ్రీ ఈ విధంగా 23 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హరే రామ భజన బృందం సభ్యులు సురకాసుల యశోద, కర్రి అమ్మాజీ, సకిరెడ్డి పాపారావు, మరోతి సూరిబాబు, అద్దాల కనకాచారి, జట్లా లక్ష్మణరావు, బిరుదుల బాబురావు, కుర్రే మాణిక్యం, సకిరెడ్డి నాగు, వెలుగుల నూకరత్నం,అబశ్రీశ్రీ వెదురుపాక గంగ, చల్లపల్లి మంగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద
# 164వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం

### నివాళులర్పించిన వివేకానంద మెమోరియల్, స్పోర్ట్స్ క్లబ్, రీడింగ్ రూం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశపు గొప్ప ఆధ్యాత్మిక సామాజిక నాయకులలో ఒకరైన స్వామి వివేకానంద 164వ జయంతి, జాతీయ యువజన దినోత్సవ వేడుకలను సోమవారం అన్నపూర్ణమ్మ పేటలోని స్వామి వివేకానంద మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ రీడింగ్ క్లబ్బు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ సభ్యులందరూ హాజరై వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోమండల సూర్యనారాయణ, జాంశెట్టి గాంధీప్రసాదుల హరినాథ్, ఆవాలదుర్గాప్రసాద్, ఎం.చంద్రశేఖర్, ఏ.మల్లికార్జునరావు, బురిడిత్రిమూర్తులు ,వి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు

## సంక్రాంతి వేడుకల్లో
# మహిళలకు రంగవల్లుల పోటీలు

### లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకగా కార్యక్రమాలు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా మహిళలకు రంగవల్లుల పోటీల నిర్వహణతో తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో సందడి వాతావరణం నెలకొంది. స్థానిక ఈశ్వర రెడ్డి నగర్ (జమిందార్ కాలనీ)లో శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ, ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్ టెల్ అనపర్తి బ్రాంచ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళామణులకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవం కమిటీ సభ్యులు మాట్లాడుతూ అనుదినం పలు పనుల్లో నిమగ్నమై సాగే ఉరుకుల,పరుగుల జీవితాలలో పండుగలు ఆంటీ విడుపు వంటివని ఈ సమయాలను అందరితో సందడిగా గడపడానికే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనగా ప్రతిభను కనబరిచిన తొలి ఐదు స్థానాలకు ఉత్సవ కమిటీ బహుమతులు అందిస్తుందని, అనపర్తి ఎయిర్ టెల్ ఉద్యోగుల ద్వారా పోటీలలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు రామారెడ్డి, పులగం శ్రీనివాసరెడ్డి (మెడికల్ షాపు శ్రీను), శ్రీనివాస రెడ్డి ( పి.ఎస్.ఆర్), శర్మ, హేమకంఠ సుబ్బారెడ్డి ఎయిర్ టెల్ జి.ఎస్.ఎమ్ వంశీ, పి.ఎస్.ఎమ్ శంకర్, డిస్ట్రిబ్యూటర్ శ్రీను తదితర సిబ్బంది, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ ఏపీ ప్రభుత్వం నుంచి అదిరే న్యూస్..

### వారందరికీ తగ్గనున్న ఈఎంఐల భారం..

సంక్రాంతి ఆనందాన్ని మరింత రెట్టింపు చేసేందుకు ప్రజలకు ఉపయోగపడేలా ఏపీ ప్రభుత్వం అనేక నిర్ణయాలు కొత్తగా తీసుకుంటోంది. ఈ క్రమంలో పండుగ వేళ కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం నుంచి రుణాలు తీసుకున్న నిరుద్యోగులకు శుభవార్త అందించింది. సంక్రాంతి సందర్భంగా ఏపీ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలను చేపడుతోంది. ప్రజలకు ఉపయోగపడేలా నిర్ణయాలు తీసుకుంటోంది. అన్ని వర్గాలకు లాభం జరిగేలా కొత్త కార్యక్రమాలను మొదలుపెడుతోంది. సంక్రాంతి అంటేనే ఏపీలో పెద్ద పండుగ. ఇతర రాష్ట్రాల్లో ఉండేవారు కూడా ఖచ్చితంగా పండక్కి తమ సొంతూర్లకు చేరుకుంటారు. కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఇళ్లల్లో గుమగుమలాడే రకరకాల పిండి వంటలు వండుతూ ఉంటారు. ఇక పండక్కి రకరకాల నాన్ వెజ్ వంటకాలు ఇంటికి వచ్చే అతిథులకు వడ్డిస్తూ ఉంటారు. ఈ క్రమంలో ప్రజలకు పండగ ఆనందాన్ని రెట్టింపు చేసేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది.

**నిరుద్యోగులకు శుభవార్త**

ఏపీలోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త అందించింది. జాతీయ షెడ్యూల్ కులాల ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకున్నవారికి ఊరట లభించింది. వారి రుణాలకు పూర్తిగా వడ్డీ మాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేవారికి పూర్తి వడ్డీ రాయితీ అందించనున్నారు. ఎస్సీ కార్పొరేషన్తో పాటు జాతీయ సఫాయికర్మచారీల ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఈ రుణాలు లబ్దిదారులకు అందించారు. 2014 నుంచి 2019 మధ్య స్వయం ఉపాధి పొందాలనుకునేవారికి యూనిట్కు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు రుణాలు అందించారు. ప్రస్తుతం లోన్ల మంజూరు ప్రక్రియ నిలిచిపోగా.. తీసుకున్నవారి దగ్గర డబ్బులు వసూలు చేయడం కూడా నిలిచిపోయింది. ఈ క్రమంలో రుణాలు తీసుకున్నవారికి ఏపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ ఏడాది ఏప్రిల్లోపు రుణం తిరిగి చెల్లించినవారికి వడ్డీ మాఫీ చేయనుంది. కేవలం తీసుకున్న అసలు చెల్లిస్తే సరిపోతుంది.

**6 శాతం వడ్డీ**

నిరుద్యోగులకు ఇచ్చిన రుణాలకు ప్రభుత్వం 6 శాతం వడ్డీ నిర్ణయించింది. తిరిగి చెల్లించినవారికి పూర్తిగా వడ్డీ మాఫీ చేయడంతో లోన్లు తీసుకున్నవారికి ఊరట కలిగినట్లయింది. ఏప్రిల్ లోపు రుణం చెల్లించి ఈ అవకాశాన్ని ఉపయోగించాలని రుణగ్రహీతలకు ఏపీ ప్రభుత్వం సూచించింది. గతంలో రుణాలు తీసుకుని చెల్లించనివారితో పాటు ఈఎంఐలు కట్టనివారికి ఇది మంచి అవకాశమని స్పష్టం చేసింది. ఏప్రిల్లోపు తీసుకున్న రుణం మొత్తం చెల్లిస్తేనే వడ్డీ మొత్తం మాఫీ చేస్తారు. కాగా నిరుద్యోగులకు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలంటే ఏపీ ప్రభుత్వం 45 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఇక ఎన్ఎఫ్డీసీ నుంచి 53 శాతం లోన్ రూపంలో అందిస్తుండగా.. మిగతా 2 శాతం లబ్దిదారుడు భరించాల్సి ఉంటుంది. ఈ లోన్లను ఈఎంఐ రూపంలో చెల్లించవచ్చు.

# "భోగి పిడకలు" తయారీలో ఎంతో ఆనందం

## ఇప్పుడంతా రెడీమేడ్ దండలే..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత కొద్దిరోజులుగా ఎక్కడ చూసినా భోగి పిడకల దండలు షాపుల వద్ద వేలాడుతూ కనిపిస్తున్నాయి. పట్టణాల్లో భోగి పిడకలు అమ్ముతున్నారని గతంలో వార్తలు వచ్చేవి. అది ఇప్పుడు పల్లెలకు విస్తరించింది. పట్టణాల్లో ఆన్ లైన్ ద్వారా తెప్పించుకుంటున్నారు. వీటికి ఇప్పుడు స్టైల్ గా కౌడంగ్ కేకులని పేరు పెట్టుకున్నారు. బొత్తిగా పిడకలంటే ఇంగ్లీష్ మీడియం జనాలకు అర్థమయ్యి చావదు కదా అందుకన్న మాట. సంక్రాంతికి సొంతూరు రాలేకపోయేవాళ్లు ఇప్పుడు ఆన్ లైన్లో భోగి పిడకలు తెప్పించుకుంటున్నారు. మన కళా సంస్కృతుల విలువ మాత్రమే కాదు.. సాంస్కృతిలో అవిభాజ్యమైన పిడకల విలువ కూడా వాళ్లకు బాగానే తెలుస్తుందని చెప్పవచ్చు. ఆన్ లైన్లో ఆర్డర్ పెడితే చాలు పిడకల పార్సల్ ఇంటికి వచ్చేస్తుంది. వాటితో అక్కడ సాంప్రదాయానికి లోటు రాకుండా భోగి మంటలో వేసుకుంటున్నారు. ఇక గోదావరి జిల్లాలలో కూడా ఇలా భోగి పిడకలు కొనే సంస్కృత పెరుగుతూ వస్తుంది. పశు సంపద తగ్గిపోవడం.. నేటి పిల్లలు పేడ ముట్టుకోవడాని ఇష్టపడకపోవడం వల్ల దుకాణాల్లో దొరికే బోగి పిడకల దండలను కొని భోగి మంటల్లో వేస్తున్నారు.నిత్యం చదువుతో ఉంటే నేటి బాలలు సంక్రాంతి సెలవులు రావడంతో సెల్ ఫోన్లు తో కాలం గడుపుతున్నారు.అటువంటి పిల్లలను మోటారు సైకిల్ పై భోగి మంట దగ్గరకు తీసుకెళ్లి మంటలో దండ వేసి ఫొటోలు తీయించుకుని స్టేటస్ ఇతర సోషల్ మీడియోలో పెట్టుకుంటున్నారు. అంతే బోగి పండగ అయిపోయిందనుకుంటున్నారు. పేడ ముట్టుకోరు,పిడకలు వేయరు,వాటిని ఎండబెట్టరు.రెడీమేడ్ దండలతోనే భోగి పండగను జరుపుకుంటున్నారు. మా చిన్నప్పుడు అంటే ఎనభై దశకంలో బోగి పండగ ఎలా జరిగిందో తెలుసుకుందాం... అప్పుడు పల్లెల్లోనే కాదు పట్నాల్లోనూ పశు సంపద పుష్కలంగా ఉండే రోజులవి. భోగి పండుగ అంటే చిన్నారులకు పట్టరాని ఆనందం. ఎందుకంటే పిడకలు తయారు చేయడానికి. అప్పట్లో ఆవు పేడ సేకరించడం అంటే ఎంతో ఆనందం.జెర్సీ ఆవులు కాకుండా కేవలం దేశీయ ఆవులు వేసిన పేడ తోనే ఈ బోగి పిడకలు తయారు చేయాలని ఆ నాటి అందరి విశ్వాసం. అందుకనే అలా దేశీయ ఆవు పేడను సేకరించి దానితో పిడకలు ఎవరికి వాళ్లే తయారు చేసుకుని గోడలు, చెట్లు పై ఎండబెట్టేవారు. అలా ఎండబెట్టిన పిడకలను జాగ్రత్తగా ఇంటికి తెచ్చి దండగా తయారు చేసేవారు. ఎవరు ఎంత పెద్ద దండ తయారు చేస్తున్నారనేది తెలియకుండా ఎవరికి వారు పోటీ పడే వారు.



భోగి రోజు వచ్చిందంటే వాళ్ళు మొహల్లో ఆనందం మామూలుగా ఉండేది కాదు. అమ్మ లేదా అమ్మమ్మ కుంకుడుకాయలతో తలంటి, నలుగు పిండితో స్నానం చేయించేవారు. అప్పట్లో ఇన్ని రకాల షాంపూలు, సబ్బులు ఉండేవి కాదు. అలాగే టైలర్ వద్ద కుట్టించిన బట్టలు వేయించి భోగి మంట వద్దకు బయలుదేరేవారు. కుంకుడుకాయ పులుసు కళ్ళుల్లో పడటం వల్ల ఎర్రబారిన కళ్ళతో కొత్త బట్టలు వేసుకుని, వారు స్వయంగా తయారు చేసిన భోగి దండ పట్టుకుని భోగి మంట వద్దకు నడుచుకుంటూ వెళ్లేవారు. అప్పుడు వాళ్ళ ఆనందం మాటల్లో చెప్పలేము.ఎందుకంటే ఆ దండ వారు తయారు చేసుకున్నది. అంటే ఎవరు బ్రాడ్ కాదు.ఓన్ బ్రాడ్. అందుకనే రెండు చేతులతో దండ పట్టుకుని ఎవరు ఎలాంటి దండలు తెస్తున్నారో చూసుకుంటూ భోగిమంట వద్దకెళ్ళేవారు. అలా పిల్లలంతా అక్కడికి చేరి ఎవరి దండ గొప్పదనేది చర్చించుకుంటూ ఆ మంటల్లో వేసేవారు. ఆ మంటల్లో బూడిదని బొట్టు పెట్టుకుని తెగ ఆనందపడేవారు.దండ గొప్పదనంతో పాటు వారు వేసుకున్న బట్టల గురించి విపరీతమైన చర్చలు జరిగేవి. ఆ రోజు కోసమే ఎన్నో రోజుల నుంచి ఎదురు చూసేవారు. ఇలాంటి అనుభూతులు నేటి కంప్యూటర్ కాలంలో కష్టమే.అలా పేడతో పిడకలు వేయడం కూడా గొప్పేనా అనేసుకోవచ్చు.అలా సొంతంగా పేడ సేకరించి పిడకల దండ తయారు చేయడంలో బోలెడన్ని జీవిత పాఠాలను నేర్చుకోవచ్చు. మార్కెట్ లో ఇప్పుడు దండ కొనుక్కోవడానికి డబ్బులుంటే సరిపోతుంది. అలా కొనడం వల్ల జీవితంలో నేర్చుకునేది ఏమీ ఉండదు.అందుకుఅబఙ్రీశ్రీనే ఇటీవలి కమ్యూనికేషన్ స్కిల్స్ లేవనే మాట తరుచూ వినబడుతుంది. అవునులేండి ఏ కాలంలో కావలసింది ఆ కాలంలో ఉండాలి. నేటి పిల్లలను పిడకలు వేసుకోమనడం కూడా సరికాదు.

### ఘనంగా అభయ ఆంజనేయస్వామి

# 30వ వార్షికోత్సవ వేడుకలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** దోసకాయలపల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి 30వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు స్వామివారి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అభయ ఆంజనేయ స్వామి మహెూత్సవం సందర్భంగా రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు శాసనసభ్యులు బత్తులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. స్వామివారి వార్షికోత్సవ సందర్భంగా భక్తులకు భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. మహిళ భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతగానో అలరించాయి. భోగి ముందు రోజున వచ్చే అభయ ఆంజనేయ మహెూత్సవానికి అమెరికా, మలేషియా, కెనడా, న్యూజిలాండ్ తదితర దేశాల్లో ఉన్న గ్రామస్తులు అందరూ తప్పనిసరిగా విచ్చేసి, స్వామివారి మహెూత్సవంతో పాటు సాంప్రదాయ బద్ధంగా సంక్రాంతి వేడుకలు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించడం, కుటుంబ సమేతంగా కోడిపందాలు తిలకించడం, పల్లెటూరి సంస్కృతి సాంప్రదాయాలతో సరదాగా గడిపి వెళ్లడం ఇక్కడ ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో మార్ని రాము, సూదిన గంగాధర్, మార్ని సుధీర్, మార్ని సాహిత్, ఎం వెంకన్న దొర, మద్దిపాటి కిషోర్, మార్ని సీతారామచంద్రమూర్తి, మార్ని శ్రీనివాస్, మార్ని బుజ్జి, గడ్డం శ్రీను, అడ్డాల శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరం మండలంలో

# తీరనున్న విద్యుత్ కష్టాలు

### చిన్నకొండెపూడి సబ్ స్టేషన్లో ఫీడర్ చార్జింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్.డి.ఎస్.ఎస్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం పనుల్లో భాగంగా సీతానగరం మండ లంలో విద్యుత్ సమస్యలను పరిష్కరిం చేందుకు పురుషోత్తపట్నం గ్రామంలో అగ్రికల్చర్ ఫీడర్ నుంచి సప్లై చేయబడు తున్న చీపురుపల్లి, పెద్ద కొండేపూడి, అచ్చియ్యపాలెం మరియు కోరుకొండ నుండి సప్లై చేయబడుతున్న నాగంపల్లి గ్రామాలకు కొత్తగా 24 గంటలు 3 పేజ్ సప్లై ఇవ్వడానికి గాను సుమారు రూ. 2 కోట్లతో చిన్నకొండెపూడి గ్రామంలో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్ చార్జింగ్ ను రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ సీతానగరం మండలంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేసేలా 3 పేజ్ సప్లై ఇవ్వడానికి సుమారు రూ. 2 కోట్లతో చిన్నకొండెపూడి గ్రామంలో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ నందు ఫీడర్ చార్జింగ్, చీపురుపల్లి గ్రామంలో రెండు 100 కెవి ట్రాన్స్ఫార్మర్లు, నాగంపల్లి గ్రామంలో రెండు 63 కెవి ట్రాన్స్ఫార్మర్లు, అచ్చియ్యపాలెం గ్రామంలో ఒక 63 కెవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రజలకు ఇక నుండి ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉండబోవని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొబ్బిళ్లు సంక్రాంతి సంస్కృతి

## సంప్రదాయాలకు ప్రతీకగా కన్నెపిల్లల గొబ్బిళ్లు మొదలైన సంక్రాంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సంప్రదాయ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇంటి ముంగిట్ల వద్ద కన్నెపిల్లలు గొబ్బిళ్లు పెట్టి, రంగురంగుల ముగ్గులతో అలంకరించడంతో పరిసరాలు కళకళలాడుతున్నాయి. ఈ గోబ్బిళ్లు సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మారుస్తున్నాయి. ప్రభాత వేళల నుంచే చిన్నారులు, యువతులు భక్తి శ్రద్ధలతో గోబ్బిళ్లు పెట్టి పూజలు నిర్వహించారు. పూలతో, పసుపు, కుంకుమతో అలంకరించిన గొబ్బిళు కుటుంబ సభ్యులందరినీ ఒకే చోట కలిపే సంప్రదాయానికి నిదర్శనంగా నిలిచాయి. పల్లెల్లో ఈ దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా మారింది. నూతన పంటలకు కృతజ్ఞతగా జరుపుకునే ఈ పండుగలో గోబ్బిళ్లు మహిళల ఆచారాలు, మన సంస్కృతిని తరతరాలకు అందించే వారధిగా భావిస్తున్నారు. సంక్రాంతి వేడుకలు సంప్రదాయ విలువలను గుర్తుచేస్తూ, ఆనందం, ఐక్యతను పంచుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనిధి,ఉజ్జల లక్ష్మి సాయి,మైథిలి, పూజిత శ్యామల,లాస్య తదితరులు పాల్గొన్నారు.

### న్యాయవాదులకు ప్రత్యేక

# రక్షణ చట్టం ఏర్పాటు చెయ్యాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి పి.వి.వి.ఎస్.బి రాజు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గల ఏ పి స్టేట్ బార్ కౌన్సిల్ సెక్రటరీ బి.పద్మావతి కు వినతిపత్రం సమర్పించడం జరిగింది అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్వకేట్ రాజు మాట్లాడుతూ న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని,పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి ఇచ్చిన బెయిల్ నోటీసు 41ఏ ను రద్దు పరచాలని,న్యాయవాదులు కు తెల్లరంగు రేషన్ కార్డులు మంజూరుచేయాలని, న్యాయవాదులు కి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చి ఉచితంగా ఇళ్ళు నిర్మించి యివ్వగలరు అని, జూనియర్ న్యాయవాదులు కి ఇచ్చే పదివేలు స్టైఫండ్ ఇవ్వాలని, న్యాయ వాదులకు ఐచ్చే వెల్ఫేర్ మరియు మ్యాచింగ్ గ్రాంట్ ను తొమ్మిది లక్షలు నుండి 25లక్షలు కి పెంచాలని, న్యాయ వాదులకు 50లక్షలు వరకు వారి కుటుంబ సభ్యులు కి ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలని,కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీద్దిక్ హుస్సేన్,దూడల వీర వెంకట త్రినాద్, పవన్ కుమార్, ఉట్ల శోమసుందర శ్రీనివాస్, పి తాతారావు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పాల ఉత్పత్తిపై దృష్టి సారించాలి : బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతులు వ్యవసాయంతో పాటు పశువుల పెంపకం ద్వారా పాల ఉత్పత్తి పైన దృష్టి సారించాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. మంగళవారం మధురపూడి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా బాపనమ్మ నిర్మించిన గోకులం షెడ్ ను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో అంతర్ పంటల పాటు పశువుల పెంపకం పైన ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ప్రభుత్వం రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి విత్తనాలు, ఎరువులు, యంత్ర పరికరాలు అందజేస్తుందన్నారు. పశువుల షెడ్ నిర్మాణానికి, పశువులకు గడ్డి పెంపకానికి ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బత్తిన అశోక్ కుమార్, అడ్డాల శ్రీను, ఏపీవో సత్యనారాయణ, యర్రంశెట్టి పోలారావు, పలువురు ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగైన అభివృద్ధి, సంక్షేమం

### ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా నిర్వీర్యం అయిందని, పేదలకు పండగలలో చేయూతనిచ్చే సంక్షేమ పథకాలు పూర్తిగా కనుమరుగయ్యాయని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. మండపేట మండలం ఏడిద గ్రామానికి ఓ ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేశారు. అనంతరం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్ స్వగృహంలో స్థానిక వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 50 శాతం కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వంలో సాంప్రదాయ పండుగలు క్రిస్మస్,సంక్రాంతి పండుగలలో పేదవాని ఎకౌంట్లో వివిధ పథకాల ద్వారా నగదు జమ అయ్యేదని పేర్కొన్నారు. తద్వారా పేదవాడు పండుగను సంతోషంగా జరుపుకునే వాడని అన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పూర్తిగా పేదవాళ్లు నిరుత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకీ ప్రజల్లో తిరిగి ఆదరణ పొందుతుందని ఆయన పేర్కొన్నారు. 2029లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని పేర్కొన్నారు. తొలిసారి ఏడిద గ్రామానికి వచ్చిన ఎమ్మెల్సీ నీ దుస్సాలువతో, పూలమాలతో ఘనంగా స్థానిక నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ వాసిరెడ్డి అర్జున్, కార్యదర్శి కొడమంచిలి హరీష్, పార్టీ జిల్లా కార్యదర్శి టేకుమూడి శ్రీనివాస్, పార్టీ నాయకులు తాతపూడి రాజు, తాతపూడి రాజేష్ శర్మ, పైడిమల్ల రాజు, దుల్ల నాగేంద్ర , వెంకటేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేద ప్రజలకు

# చీరలు, దుప్పట్లు పంపిణీ





**అయినవిల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గురువారం స్థానిక అయిన విల్లీ వండలం సానపల్లిలంక గ్రామంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద మహిళలకు, ప్రజలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి తాతపూడి జై శ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసే ఇటీవల పదవీ విరమణ చేసినటువంటి మరియు ఆయన సతీమణి మెటిల్డా ఆర్థిక సహాయం చేశారు,ఆమె చేతుల మీదుగా చీరలను దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.అనేకమంది దాతలు పేదలకు సహాయం చేయడానికి ముందుకు రావాలని ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సమస్త ప్రతినిధులు సి.హెచ్ ప్రదీప్ కుమార్,ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కోడిపందాలపై హైకోర్టు ఆదేశాలు ప్రచారం : ఎస్సై శ్రీనివాస్



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కోడి పందాలు, గుండాట, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, గౌరవ హైకోర్టు ఆదేశాలను ఊరురా ప్రచారం చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టే చర్యల్లో భాగంగా మధురిపూడి,రాఘవాపురం, గాదరాడ,రాజవరం, దోసకాయలపల్లి, కోటి, శ్రీరంగపట్నం, జంబుపట్నం, నరసాపురం గ్రామాలలో జూదాలు, కోడిపందేలు (బరులు) నిర్వహించేందుకు చేపట్టిన టెంట్లను తొలగించినట్లు ఆయన తెలిపారు.సంబంధిత నిర్వాహకులు,స్థల యజమానులకు చట్టపరమైన నోటీసులు జారీ చేసి, భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలు నిర్వహించరాదని కఠినంగా హెచ్చరించమన్నారు. ఈ సందర్భంగా గౌరవ హైకోర్టు ఆదేశాలను ఆటో ద్వారా గ్రామ,గ్రామాన ప్రచారం నిర్వహించమన్నారు. సంక్రాంతి ముసుగులు కోడిపందాలు, గుండాట, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

### ముత్యాల వెంకటేశ్వరరావును

# పరామర్శించిన మాజీ ఎంపీ మార్గాని



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సెల్ తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ వారి అన్నయ్య ముత్యాల వెంకటేశ్వరరావు (శ్రీను)కి రోడ్డు ప్రమాదంలో కాలుకి సర్జరీ అయిన కారణంగా ఉదయం రాజమహేంద్రవరం మాజీ పార్లమెంటు సభ్యులు. నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్గానీ భరత్ రామ్ ముత్యాల వెంకటేశ్వరరావుని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీతూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ డైరెక్టర్ కానబోయినసాగర్ పాల్గొన్నారు.

# ఘనంగా గంగిశెట్టి చంటిబాబు జన్మదిన వేడుకలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగిశెట్టి చంటిబాబు జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వంటి ఎన్నో పదవులు అధిరోధించి, పార్టీలకు కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై, అందరి మన్ననలు పొందుతున్న గంగిశెట్టి జన్మదిన వేడుకలలో భాగంగా కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగిశెట్టి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

### జమ్మూకశ్మీర్‌లో

# మరోసారి డ్రోన్ల కలకలం..

## 48 గంటల్లో రెండోసారి.. సైన్యం సెర్చ్ ఆపరేషన్..



జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో శత్రువుల డ్రోన్ల కలకలం రేగుతోంది. రాజౌరి సెక్టార్‌లోని నియంత్రణ రేఖ వెంబడి అర్ధరాత్రి వేళ అనుమానాస్పద డ్రోన్లు సంచరించడం భద్రతా దళాలను అప్రమత్తం చేసింది. కేవలం 48 గంటల వ్యవధిలో రెండోసారి డ్రోన్లు కనిపించడంతో భారత సైన్యం గట్టిగా బదులిస్తూ కాల్పులు జరిపింది. జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి మళ్లీ డ్రోన్ల కదలికలు భద్రతా దళాలను ఉలిక్కిపడేలా చేశాయి. రాజౌరి జిల్లాలోని కేరి సెక్టార్, దూంగా గాలి ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో అనుమానాస్పద డ్రోన్లు సంచరించినట్లు నివేదికలు అందాయి. శత్రు దేశం నుండి వచ్చిన ఈ డ్రోన్ల ద్వారా ఆయుధాలు లేదా మాదకద్రవ్యాలను తరలించే అవకాశం ఉందన్న అనుమానంతో సైన్యం అప్రమత్తమైంది.

**సైన్యం సెర్చ్ ఆపరేషన్**

డ్రోన్ల కదలికలను గమనించిన వెంటనే భారత సైన్యం అప్రమత్తమైంది. వాటిని కూల్చివేసేందుకు దళాలు వేగంగా కాల్పులు జరిపాయి. డ్రోన్ల ద్వారా ఏదైనా పేలుడు పదార్థాలు లేదా నిషేధిత వస్తువులను పంపించారా అనే కోణంలో ఆ ప్రాంతమంతటా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. అడవి ప్రాంతం కావడంతో డ్రోన్ల సాయంతోనే గాలింపు చర్యలు చేపడుతున్నారు.

**48 గంటల్లో రెండో ఘటన**

రాజౌరి సెక్టార్‌లో గత 48 గంటల వ్యవధిలో ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారి. నియంత్రణ రేఖతో పాటు అంతర్జాతీయ సరిహద్దు వెంబడి డ్రోన్ కార్యకలాపాలు అకస్మాత్తుగా పెరగడం భద్రతా వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. గతేడాది మే నెలలో చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇంత తక్కువ సమయంలో వరుసగా డ్రోన్లు కనిపించడం ఇదే మొదటిసారి.

**అప్రమత్తమైన నిఘా వర్గాలు**

చలికాలంలో మంచు కురిసే సమయాన్ని ఆసరాగా చేసుకుని ఉగ్రవాదులు లేదా సరిహద్దు ఆవల ఉన్న శక్తులు డ్రోన్ల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడుతున్నాయని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. దీనితో ఎల్ఓసీ వెంబడి ఉన్న అన్ని పోస్టులను హై అలర్ట్‌లో ఉంచారు. రాత్రిపూట నిఘాను పెంచడానికి యాంటీ-డ్రోన్ సిస్టమ్స్‌ను కూడా వినియోగిస్తున్నారు.

# హోంగార్డ్ సర్వీసుల్లోకి ట్రాన్స్ జెండర్స్..

## 50 మందికి నియామక పత్రాలు అందజేసిన సీఎం



ట్రాన్స్‌జెండర్‌లకు సమాజంలో గుర్తింపు ఇచ్చేందుకు తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర పోలీస్ శాఖలో ట్రాన్స్‌జెండర్లకు చోటు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. తాజాగా హోంగార్డ్ సర్వీసులలో శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు ట్రాన్స్‌జెండర్లకు సీఎం స్టాలిన్ నియామక పత్రాలను అందజేశారు.

ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గుర్తింపు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం వారిని ట్రాఫిక్ పోలీస్ విధుల్లోకి చేర్చగా.. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కూడా ఇదే తరహాలో ట్రాన్స్‌జెండర్లకు హోంగార్డ్ సర్వీసుల్లోకి చేర్చుకుంది. రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇటీవలే హోంగార్డు సర్వీసుల్లో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న సుమారు 50 మంది ట్రాన్స్ జెండర్లకు మంగళవారం సీఎం స్టాలిన్ నియామక పత్రాలను అందజేశారు. మొదటి దశలో, చెన్నైలో ఐదుగురు, తాంబరంలో 15 మంది, అవడిలో 10 మంది, కోయంబత్తూర్, మధురైలలో ఏడుగురు, తిరుచ్చిలో ఆరుగురికి పోస్టింగ్ ఇచ్చారు. పండుగల సమయంలో వాహనాల ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణలో వీరు విధులు నిర్వహించనున్నారు. అనంతరం హిందూ మతం, ఆలయాల ఎండోమెంట్స్ శాఖ ఆధీనంలో ఉన్న దేవాలయాల్లో సేవలందించిన పలువురు పెన్షనర్లకు సీఎం స్టాలిన్ పొంగల్ బోనస్‌ను పంపిణీ చేశారు. అలాగే, తమిళనాడు కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ రూ.80.62 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన కొత్త ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. తర్వాత కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి శాఖ నిర్వహించిన శిబిరం ద్వారా ఉపాధి పొందిన ఒక లబ్ధిదారుడికి ఆయన నియామక ఉత్తర్వును అందజేశారు. తాజాగా జరిగిన ఈ నియామకంతో, ఇటువంటి శిబిరాల ద్వారా ఇప్పటి వరకు మొత్తం 3 లక్షల మంది ఉపాధి పొందారు.

# రెచ్చగొడితే పాకిస్తాన్ ఖతమే..

### చైనా కబ్జాలో ఉన్న షక్స్‌గామ్ భూభాగం భారత్‌దే..
### ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది



ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని, పాక్ రెచ్చగొడితే మళ్లీ గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది. చైనాకు పాకిస్తాన్ అప్పగించిన షక్స్‌గామ్ భూభాగం ముమ్మాటికి భారత్‌దే అన్నారు. షక్స్‌గామ్‌పై చైనా విదేశాంగశాఖ వ్యాఖ్యలను ఆర్మీ చీఫ్ తీవ్రంగా ఖండించారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని, రెచ్చగొడితే మళ్లీ గుణపాఠం తప్పదంటూ.. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఒకేసారి పాకిస్తాన్, చైనాకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందన్నారు. భూతల దాడులకు భారత సైన్యం సిద్ధంగా ఉందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్తాన్ గట్టి గుణపాఠం చెప్పామన్నారు. ఉగ్రవాదం విషయంలో పాకిస్తాన్ తీరుమారకుంటే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాకిస్తాన్‌లో ఇంకా 8 టెర్రర్ క్యాంప్‌లు యాక్టివ్‌గా ఉన్నట్టు గుర్తించామని ఆర్మీ చీఫ్ వెల్లడించారు. ఉగ్రవాదులు ఏమాత్రం చెలరేగినా సమాధానం చెప్పేందుకు భారత బలగాలు సిద్దంగా ఉన్నాయన్నారు. ఆర్మీ వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. "అప్పట్లో భారీగా బలగాలను మోహరించాం.. మన బలగాలు చాలా అప్రమత్తంగా ఉన్నాయి. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతోంది. ఏమాత్రం కవ్వింపు చర్యలు చేపట్టినా గట్టిగా బదులిస్తాం. టెర్రరిస్ట్ శిక్షణా శిబిరాల విషయానికొస్తే ఇంకా 8 క్యాంప్‌లు యాక్టివ్‌గా ఉన్నట్టు గుర్తించాం. సరిహద్దుల దగ్గర ఈ క్యాంప్‌లు ఉన్నాయి. ఆ క్యాంప్‌లపై గట్టి నిఘా పెట్టాం. రెచ్చగొడితే కఠినచర్యలు తప్పవు." అంటూ.. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.

**చైనా కబ్జాలో ఉన్న షక్స్‌గామ్ భూభాగం..**
**ముమ్మాటికి భారత్‌కే చెందుతుందన్న ఆర్మీ చీఫ్**

రాకెట్ ఫోర్స్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది. చైనా,పాకిస్తాన్‌ల రాకెట్ ఫోర్స్ బలంగా ఉందన్నారు. చైనా కబ్జాలో ఉన్న షక్స్‌గామ్ భూభాగం ముమ్మాటికి భారత్‌కే చెందుతుందన్నారు ఉపేంద్ర ద్వివేది. 1961లో ఈ ప్రాంతాన్ని చైనాకు పాకిస్తాన్ అప్పగించడాన్ని తాము గుర్తించడం లేదన్నారు. షక్స్‌గామ్ ప్రాంతం తమదే అన్న చైనా విదేశాంగశాఖ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. మరోవైపు జమ్ముకశ్మీర్ లోని కథువా ప్రాంతంలో ఉగ్రవాదులు చొరబడ్డారన్న సమాచారంతో భద్రతా బలగాలు గాలింపు చర్యలను చేపట్టాయి. శ్రీనగర్‌లో కూడా రిపబ్లిక్ డే సందర్భంగా హైఅలర్ట్ ప్రకటించారు. ప్రతి వాహనాన్ని భద్రతా బలగాలు చెక్ చేస్తున్నాయి.

# సోమనాథ్ ఆలయ జెండా రహస్యం..!

## రోజుకు 3 సార్లు ఎందుకు మారుతుందో తెలుసా..?

సోమనాథ్ ఆలయం, 12 జ్యోతిర్లింగాలలో ఒకటి. ఈ ప్రాచీన ఆలయంలో రోజుకు మూడుసార్లు జెండా మార్చే శతాబ్దాల నాటి అద్భుతమైన సంప్రదాయం ఉంది. సూర్యుని గమనాన్ని, శివుని త్రివిధ శక్తిని సూచించే ఈ ఆచారం వెనుక మతపరమైన, చారిత్రక కారణాలున్నాయి. ఈ వేడుక వేలాది మంది భక్తులను ఆకర్షిస్తూ, ఆలయ దైవత్వాన్ని, భారతీయ సంస్కృతి గొప్పదనాన్ని చాటుతుంది. భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలలో సోమనాథ్ ఆలయం అత్యంత ప్రముఖమైనది. ఈ ఆలయం హిందూ విశ్వాసానికి కేంద్రంగానే కాకుండా శక్తివంతమైన చరిత్ర, సంప్రదాయానికి చిహ్నంగా కూడా ఉంది. గుజరాత్‌లోని ప్రభాస్ పటాన్‌లో ఉన్న ఈ ఆలయంపై డజన్ల కొద్దీ దాడులు జరిగినప్పటికీ, ఈ భోలేనాథ్ ఆలయం దాని పూర్తి వైభవంతో నిలుస్తుంది. ఈ రెండు అంతస్తుల, అద్భుతమైన ఆలయం 155 అడుగుల ఎత్తులో ఉంది. ఆలయం పైభాగంలో 11 మీటర్ల ధ్వజస్తంభం ఏర్పాటు చేయబడింది. ఇది కాషాయ రంగు జెండాను ఎగురవేస్తుంది. ఈ జెండా శివుని త్రిశూలం, నంది చిత్రాన్ని కలిగి ఉంటుంది. ఈ జెండాను రోజుకు మూడు సార్లు మారుస్తారని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. జెండాను మార్చే సంప్రదాయం శతాబ్దాల నాటిది. ఈ సంప్రదాయం వెనుక అనేక మతపరమైన, చారిత్రక, శాస్త్రీయ కారణాలు ఉన్నాయి.

**జెండాలు ఎప్పుడు మారుతాయి?**

సోమనాథ్ ఆలయం జెండాను రోజుకు మూడు సార్లు మారుస్తారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం. ఈ మార్పు సూర్యుని స్థానం ఆధారంగా ఉంటుంది. ఉదయం సూర్యోదయం సమయంలో కొత్త జెండాను ఎగురవేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు మళ్ళీ మార్చబడుతుంది. ఆపై సాయంత్రం సూర్యాస్తమయం సమయంలో మళ్ళీ మార్చబడుతుంది. ఈ మూడు సమయాలు సూర్యుని మూడు ప్రధాన దశలను సూచిస్తాయి. సూర్యోదయం, మధ్య సూర్యాస్తమయం, సూర్యాస్తమయం.



**జెండా మార్పు మతపరమైన ప్రాముఖ్యత**

సోమనాథ్ వద్ద శివుడిని సోమనాథ్ గా పూజిస్తారు. అంటే చంద్రునికి ప్రభువు. చంద్రుడు, సూర్యుడు ఇద్దరూ శివుని చిహ్నాలు. రోజుకు మూడుసార్లు జెండాను మార్చడం సూర్యుని శక్తిని, శివుని త్రివిధ శక్తిని (సృష్టి, సంరక్షణ, విధ్వంసం) సూచిస్తుంది. ఉదయపు జెండా సృష్టి, కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. మధ్యాహ్నం జెండా సంరక్షణ, స్థిరత్వాన్ని సూచిస్తుంది. సాయంత్రం జెండా విధ్వంసం, విశ్రాంతిని సూచిస్తుంది.

**చారిత్రక సంప్రదాయం**

సోమనాథ్ ఆలయం 17 సార్లు దోచుకోబడి. ధ్వంసం చేయబడింది. కానీ, ప్రతిసారీ పునర్నిర్మించబడింది. జెండాను మార్చే ఈ సంప్రదాయం పురాతన కాలం నాటిది. సూర్యచంద్రుల శక్తులను సమతుల్యం చేయడానికి సోమనాథ్‌లోని జెండాను రోజుకు మూడుసార్లు మార్చారని పురాణాలు కూడా పేర్కొన్నాయి. ఈ సంప్రదాయం భక్తులకు రోజంతా శివుని ఉనికిని గుర్తు చేస్తుంది. జెండా మార్చే సమయంలో ప్రత్యేక మంత్రాలను జపిస్తారు. ఇది ఆలయ దైవత్వాన్ని మరింత పెంచుతుంది. నేటికీ వేలాది మంది భక్తులు ప్రతిరోజూ సోమనాథ్ ఆలయాన్ని సందర్శిస్తారు. శతాబ్దాల నాటి ఈ జెండా మార్పిడి సంప్రదాయాన్ని వారు భక్తితో పాటిస్తారు. జెండా మార్పిడి వేడుకలో, ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు నిర్వహిస్తారు. ఈ జెండా మార్పిడి సంప్రదాయం శివుని నిరంతర ఉనికిని, ప్రకృతితో సామరస్యాన్ని సూచిస్తుంది.

# రాష్ట్రపతికి రక్తంతో లేఖ రాసిన మహిళా ఉపాధ్యాయురాలు..

ఉత్తరప్రదేశ్ నుండి అత్యంత సున్నితమైన, కలతపెట్టే వార్త ఒకటి వెలుగులోకి వచ్చింది. కళాశాల యాజమాన్యంపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ ఒక మహిళా అధ్యాపకురాలు రక్తంతో రాసిన మెమోరాండంను జిల్లా మేజిస్ట్రేట్‌కు సమర్పించింది. మానసిక, శారీరక వేధింపులతో బాధపడుతున్న ఆ ఉపాధ్యాయురాలు తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడానికి రాష్ట్రపతి అనుమతి కోరింది.

ఉత్తరప్రదేశ్ నుండి అత్యంత సున్నితమైన, కలతపెట్టే వార్త ఒకటి వెలుగులోకి వచ్చింది. కళాశాల యాజమాన్యంపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ ఒక మహిళా అధ్యాపకురాలు రక్తంతో రాసిన మెమోరాండంను జిల్లా మేజిస్ట్రేట్‌కు సమర్పించింది. మానసిక, శారీరక వేధింపులతో బాధపడుతున్న ఆ ఉపాధ్యాయురాలు తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడానికి రాష్ట్రపతి అనుమతి కోరింది. ఈ సంఘటన మొత్తం అధికారయంత్రంగంలో తీవ్ర కలకలం రేపింది. బులంద్‌షహర్‌కు చెందిన నేహా (పేరు మార్చడం జరిగింది) 2022లో ఎంపికై బాగ్‌పత్‌లోని హజారీ లాల్ ఇంటర్ కాలేజీలో విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం (జనవరి 12), ఆ ఉపాధ్యాయురాలు తన కుటుంబసభ్యులతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చింది. తాను నియమితులైనప్పటి నుండి, కళాశాల అప్పటి ప్రిన్సిపాల్, ప్రస్తుత మేనేజర్ రాజేంద్ర సింగ్ భాటి తనను నిరంతరం మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని నేహా ఆరోపించింది. ఉపాధ్యాయురాలికి మద్దతుగా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో స్థానికలు ఆందోళన చేపట్టారు. కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శన సందర్భంగా, ఒక ప్రత్యేకమైన, భయంకరమైన నిరసన పద్ధతిని అవలంబించారు. నిరసనకారులు తమ సొంత రక్తాన్ని సేకరించి, రాష్ట్రపతికి ఒక మెమోరాండం రాయడానికి ఉపయోగించారు. ఈ హింసను భరించే శక్తిని తాను కోల్పోయానని, ఇప్పుడు తన కుటుంబంతో పాటు మరణాన్ని కోరుకుంటున్నానని ఉపాధ్యాయురాలు లేఖలో స్పష్టంగా పేర్కొంది. ఈ విషయంపై జిల్లా యంత్రాంగం నుండి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వరకు అందరికీ విజ్ఞప్తి చేశానని, కానీ కళాశాల యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఉపాధ్యాయురాలు నేహా తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ పరిపాలనా ఉదాసీనత వల్లే తాను ఆత్మహత్యాయత్నం చేయాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ విషయం తీవ్రత దృష్ట్యా, మానవ హక్కుల సంస్థలు కూడా జోక్యం చేసుకుని నిష్పాక్షిక దర్యాప్తును డిమాండ్ చేశాయి. ఈ మెమోరాండంను అంగీకరిస్తూ, బాగ్‌పత్ జిల్లా మేజిస్ట్రేట్ అస్మితా లాల్ సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బిజినెస్ వాయిస్

# సామాన్యులకు అందుబాటు ధరలో బంగారం..

### కేంద్రం కొత్త మార్గం..! వేచి చూడాల్సిందే..




బంగారం, వెండి ధరలు భారీగా పెరిగి సామాన్యులకు పెను భారాన్ని మోపుతున్నాయి. పెళ్లిళ్లు, పండుగలకు ఆభరణాలు కొనుగోలు చేసేవారికి ఇది పెద్ద సవాలుగా మారింది. ప్రపంచ ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న డిమాండ్ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు బంగారాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. వెండి ధరలు కూడా రికార్డు స్థాయికి చేరాయి. నేటి ధరలు బంగారం, వెండి ధరలు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కన్నీళు పెట్టిస్తున్నాయి. పెళ్లిళ్లు, పండుగల వంటి ప్రత్యేక సందర్భాల్లో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసే లేదా పెట్టుబడి పెట్టే వారికి షాక్ ఇస్తున్నాయి. గతేడాది కాలంగా బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. రికార్డు స్థాయిలో లక్షన్నర వద్దకు చేరాయి. ప్రపంచ ఆర్థిక అస్థిరత, పెట్టుబడిదారుల నుండి పెరిగిన డిమాండ్, సరఫరా లేకపోవడం ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు వేగంగా పెరగడం ప్రజలను ఆందోళనకు గురిచేసింది. పెట్టుబడి కోణం నుండి బంగారం ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, ఆభరణాలు కొనుగోలు చేసేవారికి ఇది పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో సామాన్యులకు బంగారాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గాలను అన్వేషిస్తుందని తెలిసింది. మరోవైపు, వెండి మార్కెట్లో ఆశ్చర్యకరమైన పెరుగుదల కనిపించింది. వెండి ధరలు 6శాతం పెరిగి రూ.2.65లక్షలకు చేరుకోగా, బంగారం కూడా ఆల్‌టైమ్ గరిష్టస్థాయి రూ.1.44లక్షలకు చేరుకుంది. శాతం భారీ పెరుగుదలను నమోదు చేసింది. దీంతో వెండి దాని మునుపటి రికార్డులన్నింటినీ బద్దలు కొట్టింది. ఇరాన్, వెనిజులా, గ్రీన్‌ల్యాండ్‌లో కొనసాగుతున్న కార్యకలాపాల కారణంగా, పరిశ్రమ నుండి డిమాండ్ కారణంగా ఈ తెల్ల లోహం నిరంతరం పెరుగుతోంది. ఈ క్రమంలోనే ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ వెండి ధరలకు ఆశ్చర్యకరమైన టార్గెట్ ధరను ఇచ్చింది. రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని సూచిస్తుంది. మార్కెట్లో వెండికి డిమాండ్ ఎక్కువగా ఉండటం, సరఫరా తక్కువగా ఉండటం ధర పెరుగుదలకు ప్రధాన కారణం. బంగారం, వెండి ధరల పెరుగుదల పెట్టుబడిదారులకు ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, సామాన్యులకు ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ కారణంగా, బంగారం కొనుగోలును సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలు, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తుండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రభుత్వ ఈ నిర్ణయాలు రాబోయే రోజుల్లో సామాన్యులకు నిజంగా సహాయపడతాయో లేదో చూడాలి.

### మీరు కారు కొన్న డబ్బులో

## కొంత ప్రభుత్వం మీకు తిరిగి ఇస్తుంది!

కారు కొనుగోలుపై 10 లక్షల పైన ఉండే వాటికి వర్తించే 1 శాతం టిసిఎస్ పన్ను కాదు, అది మీరే ప్రభుత్వానికి ముందే చెల్లించిన మీ డబ్బు. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసేటప్పుడు మీరు ఈ మొత్తాన్ని తిరిగి పొందవచ్చు. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం.. కారు కొనాలంటే లక్షలతోనే పని. నిజానికి కారు ఖరీదు తక్కువగానే ఉన్నా.. పన్నుల రూపంలో కారు ధర డబుల్ అవుతోంది. బేస్ ప్రైజ్‌తో పాటు ఇన్సూరెన్స్, జీఎస్టీ, మరిన్ని ట్యాక్స్‌లు కలిసి కారు ధర భారీగా పెరిగిపోతుంది. అయితే మీరు ఓ రూ.10 లక్షల కారు కొంటే.. అందులో కొంత డబ్బు మీరు ప్రభుత్వం నుంచి తిరిగి తీసుకోవచ్చు. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. మీరు కారు కొన్నప్పుడు 1 శాతం ఎజూ యాడ్ అయి ఉంటుంది. కానీ ఆ 1 శాతం టిసిఎస్, జిఎస్‌టి లేదా రిజిస్ట్రేషన్ ఛార్జీల మాదిరిగా కాదు.. మీరు ప్రభుత్వానికి కొంచెం ముందుగానే చెల్లించిన మీ స్వంత డబ్బు. మీరు దానిని తిరిగి పొందవచ్చు. పన్ను శాఖ పెద్ద మొత్తంలో ఖర్చు చేయడంపై నిఘా ఉంచడంలో సహాయపడటానికి కార్ల కొనుగోళ్లపై ఎజూ ప్రవేశపెట్టారు. రూ.10 లక్షల కంటే ఎక్కువ ఎక్స్-షోరూమ్ ధర ఉన్న ఏ కారుకైనా 1 శాతం ఎజూ వర్తిస్తుంది. దానిని డీలర్ సేకరించి మీ పాన్‌లో జమ చేస్తారు. కానీ మీరు స్టిక్కర్ ధర కంటే ఎక్కువ చెల్లించినట్లు అనుకుంటారు. వాస్తవానికి మీరు మీ పన్నులో కొంత భాగాన్ని ముందే కట్టినట్లు. టిసిఎస్ ఫారమ్ 26 ఎఎస్, ఎఐఎస్‌లో కనిపిస్తుంది. మీరు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేసినప్పుడు తిరిగి పొందవచ్చు. సంవత్సరానికి మీ మొత్తం పన్ను ఇప్పటికే తగ్గించబడినా లేదా వసూలు చేసిన దానికంటేఎక్కువగా ఉంటే, ఈ మొత్తం మీరు ఇంకా చెల్లించాల్సిన మొత్తాన్ని తగ్గిస్తుంది. కానీ మీ జీతం ఎజూ, ఇతర తగ్గింపులు ఇప్పటికే మీ పన్నును కవర్ చేసి ఉంటే, ఈ TCS మీకు తిరిగి వస్తుంది.

**డబ్బు ఎప్పుడు తిరిగి వస్తుంది?**

ప్రత్యేక టిసిఎస్ రిటర్న్ ఫారం లేదు. మీరు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేసినప్పుడు ప్రతిదీ ఆటోమేటిక్‌గా జరుగుతుంది. మీ రిటర్న్ ప్రాసెస్ చేయబడిన తర్వాత, సిస్టమ్ మీ మొత్తం పన్నులను పరిశీలించి, మీ తరపున ఇప్పటికే చెల్లించిన అన్ని పన్నులతో పోల్చి చూస్తుంది. మీరు అవసరమైన దానికంటే ఎక్కువ చెల్లించినట్లయితే, మీ కారుపై ఉన్న టిసిఎస్ తో సహా అదనపు మొత్తం మీ బ్యాంక్ ఖాతాకు తిరిగి జమ అవుతుంది. చాలా సందర్భాలలో కొన్ని వారాలు లేదా రెండు నెలల్లోపు ఈ డబ్బు వాపసు వస్తుంది.

### జియో 5జి తెలుగు రాష్ట్రాల్లో

# మెరుగైన నెట్‌వర్క్ కవరేజ్, వేగంతో జియో ఆధిపత్యం




జియో 5జి 2025 సెప్టెంబర్ త్రైమాసికంలో జియో వినియోగదారుల సగటు డేటా వినియోగం నెలకు 38.7 జీబీకు చేరింది. ఇది గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 31.0 జీబీతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల. అయితే విశ్లేషకుల అంచనాల ప్రకారం, జియో వినియోగదారులు సగటున.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొబైల్ డేటా వినియోగం వేగంగా పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణాలు 5+ సేవలు అధికంగా వినియోగించుకోవడమే. అధిక వేగం, విస్తృత కవరేజ్, అన్‌లిమిటెడ్ ప్లాన్ల కారణంగా రిలయన్స్ జియో ఈ డేటా వృద్ధికి కేంద్రబిందువుగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా భారత్‌లో వినియోగించే మొత్తం మొబైల్ డేటాలో దాదాపు 60% ట్రాఫిక్‌ను జియోనే. 2025 సెప్టెంబర్ త్రైమాసికంలో జియో వినియోగదారుల సగటు డేటా వినియోగం నెలకు 38.7 +దీకు చేరింది. ఇది గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 31.0 +దీతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల. అయితే విశ్లేషకుల అంచనాల ప్రకారం, జియో వినియోగదారులు సగటున రోజుకు సుమారు 1 జీబీ డేటాను వినియోగిస్తున్నారు. ఇది ఇతర టెలికాం ఆపరేటర్ల వినియోగదారుల సగటు నెలవారీ వినియోగం కంటే చాలా ఎక్కువ.

5+కు మారడం వల్ల వినియోగ విధానాల్లో మౌలికమైన మార్పులు వస్తున్నాయని పరిశ్రమ గణాంకాలు చెబుతున్నాయి. ఓపెన్‌సిగ్నల్ నివేదిక ప్రకారం, 5+ కవరేజ్, నెట్‌వర్క్ స్థిరత్వంలో జియో మార్కెట్‌లో ముందంజలో ఉంది. జియో 5+ లభ్యత దాదాపు 70%కు చేరువలో ఉంది. ముఖ్యంగా జియో వినియోగదారుల 5+లో గడిపే సమయం 67.3%గా ఉండగా, ఇతర సంస్థల వద్ద ఇది కేవలం 28% మాత్రమే ఉంది. జియో స్టాండ్‌అలోన్ 5+ కారణంగా వినియోగదారులు డేటా సెషన్ మొత్తం 5+లోనే ఉండగలుగుతున్నారు. దీని ఫలితంగా డేటా వినియోగం మరింత పెరుగుతోంది.ఈ ధోరణులు ఏపీ, తెలంగాణలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. టెలికాం రెగ్యులేటరీ అథరిటీ ఆఫ్ ఇండియావిడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. తెలంగాణను కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్‌లో వైర్‌లెస్ మొబైల్, ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ విభాగాల్లో జియో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. 2025 నవంబర్‌లో జియో ఈ రెండు రాష్ట్రాల్లోనే అత్యంత వేగంగా ఎదిగిన ఆపరేటర్‌గా నిలిచింది. సుమారు 1.17 లక్షల కొత్త మొబైల్ వినియోగదారులను చేర్చుకుని మొత్తం వినియోగదారుల సంఖ్యను దాదాపు 3.18 కోట్లకు పెంచుకుంది. బ్రాడ్‌బ్యాండ్ విభాగంలో వృద్ధి ఇంకా వేగంగా ఉంది. ఒకే నెలలో సుమారు 50,000 కొత్త వైర్‌లైన్ వినియోగదారులు చేరారు. ఇది టైర్-2, టైర్-3 పట్టణాల్లో జియోఫైబర్, ఎంటర్‌ప్రైజ్ కనెక్టివిటీకి పెరుగుతున్న డిమాండ్‌ను సూచిస్తోంది. జియో నెట్‌వర్క్ విస్తరణ పరిమాణం చూస్తే డేటా ట్రాఫిక్ ఎంతగా పెరుగుతోందో స్పష్టమవుతోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేల సంఖ్యలో 5+ బేస్ స్టేషన్లను ఏర్పాటు చేయడంతో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలతో పాటు చిన్న పట్టణాల్లో కూడా హైస్పీడ్ డేటా విస్తృతంగా అందుబాటులోకి వచ్చింది. వీడియో స్ట్రీమింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్, క్లౌడ్ ఆధారిత సేవల కోసం వినియోగదారులు రోజుకు అనేక గిగాబైట్ల డేటాను వినియోగిస్తున్నారు.

**4+, 5+లోనూ జియో ఆధిపత్యం:**

4+, 5+ రెండింట్లోనూ జియో ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ, స్టాండ్‌అలోన్ 5+నే ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా మారింది. ఓపెన్‌సిగ్నల్ అంచనాల ప్రకారం, జియో మొత్తం మొబైల్ డేటా ట్రాఫిక్‌లో దాదాపు 45% ఇప్పుడు 5+ ద్వారానే వెళ్తోంది. 5+ వినియోగదారులు 4+తో పోలిస్తే అనేక రెట్లు ఎక్కువ డేటాను వినియోగిస్తున్నారు. నాన్-స్టాండ్‌అలోన్ 5+ వినియోగదారులు తరచుగా మళ్లీ 4+కు మారాల్సి రావడం వల్ల అధిక పరిమాణంలో నిరంతర డేటా వినియోగం పరిమితమవుతోంది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్, 5+ ఆధారిత ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ కూడా ఈ డేటా బూమ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాయి. జియో ఫైబర్, ఎయిర్‌ఫైబర్ సేవల వేగవంతమైన విస్తరణతో గృహస్థాయిలో డేటా వినియోగం భారీగా పెరిగింది. చాలా మంది వినియోగదారులు ఇప్పుడు నెలకు పదిల నుంచి వందల గిగాబైట్ల వరకు డేటాను వినియోగిస్తున్నారు. మొత్తంగా చూస్తే 5+ వేగం పెరుగుతున్న కొద్దీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు అధిక డేటా వినియోగ మార్కెట్లుగా రూపుదిద్దుకుంటున్నాయి. 5+, ఫైబర్, ఫిక్స్‌డ్ వైర్‌లెస్ నెట్‌వర్క్‌లలో కొనసాగుతున్న పెట్టుబడులతో ఈ రెండు రాష్ట్రాల్లో డేటా వినియోగం మరింత పెరగనుంది. తద్వారా ఇవి భారతదేశ డిజిటల్ వృద్ధి తదుపరి దశకు బలమైన ఆధారంగా నిలవనున్నాయి.

### బంగారం, వెండి పరుగులు..

# మధ్యలో పోటీ పడుతున్న మరో లోహం..!




భారతదేశంలో బంగారం, వెండి, రాగి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇప్పటికే ధరలు చారిత్రక రికార్డు స్థాయిలకు చేరుకున్నాయి. బంగారం, వెండి ధరలలో హెచ్చుతగ్గుల మధ్య పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు మరొక లోహం వైపు ఆకర్షితులవుతోంది. బంగారం, వెండిని అధిగమించిన రాగి కంటే ఎక్కువగా ఏ లోహం కొనుగోలు చేయబడుతుందో మీకు తెలుసా? ఇది తక్కువ ధరకే ఊహించలేని ప్రయోజనాలను అందిస్తుంది. రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం, వెండి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. అదే సమయంలో రాగి ధర కూడా వేగంగా పెరుగుతోంది. ఇంతలో నిపుణులు మరొక లోహం గురించి ముఖ్యమైన అంచనాలు వెల్లడించారు. బంగారం, వెండి ధరలలో హెచ్చుతగ్గుల మధ్య పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు మరొక లోహం వైపు ఆకర్షితులవుతోంది. ఆ లోహం లిథియం. ప్రపంచ మార్కెట్లో ఇప్పుడు లిథియం డిమాండ్ ఆశ్చర్యకరమైన స్థాయిలో పెరిగింది. ఇటీవలి కాలంలో పెట్టుబడిదారులు బంగారం, వెండి, ప్లాటినంతో పాటు ఇతర లోహాలపై దృష్టి సారిస్తున్నారు. ప్లాటినం, రాగి ధరలు ఇప్పటికే పెరిగాయి. లిథియం కూడా అదే జాబితాలో చేరింది. తక్కువ ధరకు లభించే ఈ లోహం భవిష్యత్తులో పెద్ద లాభాలను ఆర్జించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో బంగారం కేవలం ఒక లోహం మాత్రమే కాదు. అది సంప్రదాయం, భద్రతకు చిహ్నం. వివాహాలు, పండుగలు, ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో బంగారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే బంగారాన్ని పెట్టుబడి ఆస్తిగా చూసే వారి సంఖ్య పెరుగుతోంది. కానీ, ఆధునిక సాంకేతిక యుగంలో లిథియం అవసరం రోజురోజుకూ పెరుగుతోంది. ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, కెమెరాలు మొదలైన అనేక ఎలక్ట్రానిక్ పరికరాల్లో లిథియం ఉపయోగించబడుతుంది. క్లీన్ ఎనర్జీ రంగంలో కూడా దీని ప్రాముఖ్యత పెరుగుతోంది. లిథియం-అయాన్ బ్యాటరీలు ఎక్కువ కాలం పనిచేస్తాయి. వేగంగా ఛార్జ్ అవుతాయి. తక్కువ బరువుతో ఎక్కువ శక్తిని అందిస్తాయి. అందుకే వీటిని ఎలక్ట్రిక్ వాహనాలలో (జుఎలు) విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. రాబోయే సంవత్సరాల్లో జుఎల వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున లిథియం డిమాండ్ మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద లిథియం నిల్వలు కలిగిన దేశం ఆస్ట్రేలియా. తరువాత చిలీ, అర్జెంటీనా, బొలీవియా, చైనా ఉన్నాయి. భారతదేశంలో లిథియం నిల్వలు పరిమితంగా ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్, కర్ణాటక, రాజస్థాన్‌లోని కొన్ని ప్రదేశాలలో అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో దేశీయ డిమాండ్ పెరిగితే, లిథియం దిగుమతులపై ఆధారపడటం పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించారు.

# మీ ఇంటిపైనే సోలార్.. రూ.78 వేలు సబ్సిడీ..

### జీరో విద్యుత్ బిల్లు.. దరఖాస్తు ఎలాగంటే..!



దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే ఉంటుంది. దీనిలో ముందుగా దరఖాస్తుదారు అధికారిక వెబ్‌సైట్ ఙఙఙ.జూఎంబతీఖుస్త్రష్ఠుతీ.స్త్రశీజ.ఱఅ ని సందర్శించడం ద్వారా నమోదు చేసుకోవాలి. తరువాత విద్యుత్ వినియోగదారు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా దరఖాస్తును సమర్పించాలి. సౌర ఫలకాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యక్ష సబ్సిడీని అందిస్తుంది.. పెరుగుతున్న విద్యుత్ బిల్లులు, తరచుగా విద్యుత్ కోతలు నేడు సామాన్యులకు పెద్ద తలనొప్పిగా మారాయి. వేసవి అయినా శీతాకాలం అయినా, గృహ అవసరాలకు విద్యుత్తుపై ఆధారపడటం నిరంతరం పెరుగుతోంది. ఫలితంగా భారీ నెలవారీ విద్యుత్ బిల్లు మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాల బడ్జెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. కానీ ఇప్పుడు ప్రభుత్వం ప్రత్యేక పథకం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం సాధ్యమైంది. దీని కారణంగా 2026 నాటికి మీ విద్యుత్ బిల్లు కూడా జీరో అవుతుంది. ప్రధానమంత్రి సూర్య ఘర్: ఫిబ్రవరి 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఉచిత విద్యుత్ పథకం. దేశవ్యాప్తంగా ఇళ్లను సౌరశక్తితో అనుసంధానించే ప్రతిష్టాత్మక లక్ష్యం. ఈ పథకం కింద ఇంటి పైకప్పుపై సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా ప్రజలు తమ సొంత విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ చొరవ ప్రధాన లక్ష్యం విద్యుత్ ఖర్చును తగ్గించడం, దేశాన్ని స్వచ్ఛమైన శక్తి వైపు తీసుకెళ్లడం.ఈ పథకానికి ప్రభుత్వం రూ.75,000 కోట్లకు పైగా బడ్జెట్‌ను కేటాయించింది. 2026-27 నాటికి 1 కోటి గృహాలను సౌరశక్తికి అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తగిన సామర్థ్యం గల సౌర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి నెలా 300 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా పొందవచ్చు. అంతేకాకుండా ఉత్పత్తి చేసిన అదనపు విద్యుత్తును గ్రిడ్‌కు పంపవచ్. ఇది వినియోగదారులకు ఆర్థిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద సౌర ఫలకాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యక్ష సబ్సిడీని అందిస్తుంది. ఇది వ్యవస్థ సామర్థ్యం ఆధారంగా నిర్ణయిస్తారు. 1 కిలోవాట్ సౌర వ్యవస్థకు రూ.30,000 వరకు సబ్సిడీ లభిస్తుంది. 2 కిలోవాట్ వ్యవస్థకు రూ.60,000 వరకు సబ్సిడీ లభిస్తుంది. 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న వ్యవస్థకు రూ.78,000 వరకు ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుంది. ఈ పథకం ఇంటి యజమాని, చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉన్న భారతీయ పౌరులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఒక షరతు ఏమిటంటే దరఖాస్తుదారు ఇంతకు ముందు మరే ఇతర సౌర సబ్సిడీని పొంది ఉండకూడదు. అలాగే ఇంటి పైకప్పు సౌర ఫలకాలను ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉండాలి.

**ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే ఉంటుంది. దీనిలో ముందుగా దరఖాస్తుదారు అధికారిక వెబ్‌సైట్ www.pmsuryaghar.gov.in ని సందర్శించడం ద్వారా నమోదు చేసుకోవాలి. తరువాత విద్యుత్ వినియోగదారు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా దరఖాస్తును సమర్పించాలి. DISCOM (విద్యుత్ పంపిణీ సంస్థ) నుండి సాంకేతిక ఆమోదం పొందిన తర్వాత రిజిస్టర్డ్ విక్రేత ద్వారా సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాల్ చేస్తారు. ఇన్‌స్టాలేషన్, తనిఖీ పూర్తయిన తర్వాత నెట్ మీటర్ ఇన్‌స్టాల్ చేయబడుతుంది. సబ్సిడీ మొత్తాన్ని నేరుగా దరఖాస్తుదారుడి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు.

# అదనపు బస్సు చార్జీలు లేవు...




సంక్రాంతికి హ్యాపీ జర్నీ ప్రతీ ఏటా సంక్రాంతి వచ్చిందంటే చాలు బస్సు చార్జీలు పెద్ద ఎత్తున పెంచుతారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం స్వీట్ న్యూస్ ని వినిపించింది. బస్సులలో ప్రయాణించే ప్రయాణీకుల మీద ఎలాంటి సంక్రాంతికి అదనపు బస్సు చార్జీలు లేవు ని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అందరూ హ్యాపీగా సంక్రాంతి పండుగకు తమ సొంత ఊళ్ళకు వెళ్ళి పెద్ద పండుగను ఆనందంగా చేసుకోవడానికి కూటమి ప్రభుత్వం ఈ విధంగా అవకాశాన్ని కల్పించింది.

**భారం లేకుండానే :**

ప్రతీ ఏటా సంక్రాంతి వచ్చిందంటే చాలు బస్సు చార్జీలు పెద్ద ఎత్తున పెంచుతారు. దాంతో సంక్రాంతి పండుగ ఆనందం అంతా ముందే ఆవిరి అవుతుంది. చేతిలో డబ్బులు ఇలా బస్సులకే పోసి ఇల్లు చేరిన వారికి ఎలాంటి హ్యాపీ ఉండదు, అందుకే హ్యాపీ జర్నీ చేయండి ఎక్కడా బాదుడు అన్నది లేదని కూటమి ప్రభుత్వం మంచి వార్తనే చెప్పింది. సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు కూటమి ప్రభుత్వం తరఫున ఇది పండుగ కానుకగా అని మంత్రి చెప్పారు. అంతే కాదు సంక్రాంతి సందర్భంగా ప్రయాణికులకు మంత్రి మండిపల్లి కీలక సూచనలు కూడా చేశారు.

**మహిళలకు ఉచిత బస్సు :** ఇక గత ఏడాది ఆగస్టులో ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు సదుపాయం సంక్రాంతి పండుగ పండుగ రద్దీ దృష్ట్యా యథవిధిగా కొనసాగుతుందని మంత్రి చెప్పారు. అందువల్ల వారంతా ఉచిత బస్సులు ఎక్కి తమ ఊళ్ళకు పైసా ఖర్చు లేకుండా వెళ్ళవచ్చు అని కూడా మంత్రి వెల్లడిస్తున్నారు.సంక్రాంతి సందర్భంగా అదనపు చార్జీలు విధించబోమని చెబుతూనే ఈ ఏడాది మొత్తానికే ఆర్టీసీ చార్జీలలో ఎలాంటి పెంపుదల ఉండదని మంత్రి స్పష్టమైన ప్రకటన చేశారు. దాంతో మొత్తం 2026 అంతా బస్సు ప్రయాణీకులకు భారీ ఊరటగానే దీనిని చూడాలని అంటున్నారు.

**క్షేమంగా లాభంగా :** ఇదిలా ఉంటే సొంత వాహనాలలో అదే విధంగా ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించే ప్రయాణికులు తగిన జాగ్రత్త తీసుకోవాలని వారు సేఫ్ గా గమ్యానికి చేరాలని కోరారు. సొంత వాహనాలు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే వారు జాగ్రత్తగా నిబంధనలు పాటిస్తూ క్షేమంగా సొంత ఊళ్లకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. అదే విధంగా ప్రైవేట్ బస్సులు అక్రమంగా చార్జీలు పెంచితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక చార్జీలు వసూలు చేస్తే సంబంధిత బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

మందుబాబులకు బిగ్ షాక్...

# కిక్ దిగాల్సిందేనా.. !

సంక్రాంతి పండుగ అంటే మందు మాంసం ఆ మీదట పందేలూ వినోదం అన్నీ ఉంటాయి. ఇక తాగిన వాడికి తాగినంత అన్నట్లుగా పరిస్థితి ఉంటుంది.సంక్రాంతి పండుగ అంటే మందు మాంసం ఆ మీదట పందేలూ వినోదం అన్నీ ఉంటాయి. ఇక తాగిన వాడికి తాగినంత అన్నట్లుగా పరిస్థితి ఉంటుంది. మందేసి చిందేస్తారు. ఫూటుగా పుచ్చుకుంటారు. అలాంటి వారికి ఏపీ ప్రభుత్వం ఒక బిగ్ షాక్ ఇచ్చేసింది. కొన్ని రకలైన మందు బాటిళ్ళ మీద ప్రభుత్వం అదనంగా పది రూపాయలు ఒక్కో బాటిల్ కి వంతున పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.



**వీటి రేట్లు పెరుగుతాయి :**

ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల మేరకు చూస్తే కనుక అన్ని రకాల సైజులతో కూడిన మందు బాటిళ్ళ మీద పది రూపాయలు దాకా ఒక్కో దాని మీద రేట్లు పెరుగుతాయి అని చెబుతున్నారు. దీంతో తాగే మందు మీద ఒక్క బాటిల్ కి పది రూపాయలు అంటే అక్కడికి మందు కిక్కు దిగిపోయినట్లే అని అంటున్నారు. అయితే ఇందులో కూడా కొంత శాతం ఊరటను కలిగించేలా నిర్ణయం తీసుకుఇంది. 180 మిల్లీ లీటర్ల మందు బాటిల్ కి దీని నుంచి సడలింపు ఉంది. వీటి ధర 99 రూపాయలు అలాగే కొనసాగుతుంది. అదే విధంగా దేశంలో తయారు చేసే విదేశీ లిక్కర్ బాటిళ్ళ మీద బీరు, వైన్, ఆర్టీడీలకు కూడా ఈ రేట్లు వర్తించవు అని పేర్కొంది.

**బార్ల విషయంలో :** అదే విధంగా ఏపీలో నిర్వహిస్తున్న బార్ల విషయంలోనూ ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వాటి మీద ఇప్పటిదాకా విధిస్తున్న అదనపు ఏఆర్ఈటీని తొలగిస్తూ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక రిటైలర్ మార్జిన్ ని అయితే దాదాపుగా ఒక శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు దానిని కూడా ఉత్తర్వులలో పేర్కొన్నారు. అయితే ఏపీలో మందు బాబులకు మాత్రం రేటు పెరగడం ఏ మాత్రం రుచించదు అని అంటున్నారు. కానీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం వెనక అనేక కారణాలు ఉన్నాయని చెబుతున్నారు.

**ఆర్థికంగా ఆదాయం :** ఈ పెంపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా ప్రతీ ఏటా ఒక వేయి 391 కోట్ల రూపాయల దాకా ఆదాయం వస్తుందని చెబుతున్నారు. ఒక బార్ల విషయంలో తీసుకున్న నిర్ణయం వల్ల యూనీఫారం పాలసీ వస్తుందని దాంతో బార్లలో మద్యం షాపులలో కూడా లిక్కర్ బాటిల్ రేట్లు ఒకే విధంగా ఉంటాయని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. మొత్తానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మద్యం ప్రియులకే తప్ప ఎవరికీ ఇబ్బంది లేదని అంటున్నారు.

# వైసీపీ కమిటీలు... డెడ్ లైన్ ఇచ్చినా..?

వైసీపీలో బూత్ లెవెల్ దాకా కమిటీలు వేయాలని అధినాయకత్వం పార్టీ నేతలను కోరుతోంది. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంచార్జిలను ఎనాడో పార్టీ నియమించింది. అంతే కాదు పాతిక దాకా ఉన్న లోక్ సభ సీట్లకు కూడా ఇంచార్జిలను నియమించారు. ప్రతీ రీజియన్ కి ఒక కో ఆర్డినేటర్ ని వేశారు. అలాగే రీజనల్ స్థాయిలో వర్కింగ్ ప్రెసిడెంట్లు అని అన్ని అనుబంధ విభాగాలకు నియమించారు ఇదే స్ట్రక్చర్ తో బూత్ లెవెల్ దాకా కమిటీలు వేయాలని అధినాయకత్వం కోరుతోంది. అయితే ఆ దిశగా యాక్టివ్ గా ఎంత మంది ఉన్నారు అన్నదే చర్చగా ముందుకు వస్తోంది.

**నర్సీపట్నం ఫస్ట్ :**

ఇక ఏపీలోనే నర్సీపట్నం నియోజకవర్గం బూత్ లెవెల్ దాకా కమిటీలు వేసి ఫస్ట్ ప్లేస్ లోకి వచ్చింది. జగన్ ఈ విషయంలో వైసీపీ నియోజకవర్గం ఇంచార్జి పెట్ల ఉమాశంకర్ గణేష్ ని అభినందించారు. ఇదే స్థాయిలో అందరూ పనిచేసి తొందరగా కమిటీల ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. సంస్థాగతంగా పార్టీ పటిష్టంగా ఉంటే మిగిలిన వాటి విషయంలో దృష్టి పెట్టాలని వైసీపీ భావిస్తోంది. సభ్యత్వ నమోదు కూడా : కమిటీల ప్రక్రియ ఒకసారి పూర్తి అయితే సభ్యత్వ నమోదు ని పూర్తి చేసి ఆ మీదట బూత్ లెవెల్ నుంచి కూడా పార్టీని కదం తొక్కించాలన్నది వైసీపీ పెద్దల ఆలోచన. అయితే కమిటీలు పూర్తి చేసే పనిలో మాత్రం నేతలు ఎందుకో నెలలు గడిపేస్తున్నారు. నియోజకవర్గం మండలాలు, గ్రామాలు వార్డులు బూత్ లెవెల్ దాకా కమిటీలు వేయాలని అంటున్నారు. వేలాది మంది క్యాడర్ కి ఈ విధంగా పదవులు వస్తాయని కూడా అధినాయకత్వం చెబుతోంది.




పనిచేసే వారికి పెద్ద పీట వేయాలని కూడా సూచిస్తోంది. కానీ ఆచరణలో మాత్రం ఆలస్యం అలా జరుగుతూనే ఉంది.

**జిల్లాలలో కదలిక :** పార్టీ అధినాయకత్వం పదే పదే సూచించడంతో జిల్లాల స్థాయిలో నాయకత్వాలు ముందుకు కదులుతున్నాయి. తమ జిల్లా పరిధిలో ఏ నియోజకవర్గంలో ఎన్ని కమిటీలు పూర్తి చేశారు ఏమిటి అన్నది సమీక్ష నిర్వహిస్తున్నారు. తాజాగా చూస్తే అటు రాయలసీమ నుంచి ఇటు గోదావరి జిల్లాల దాకా వైసీపీ ముఖ్య నేతలతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఇందులో ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం గురించే చర్చ సాగింది అని చెబుతున్నారు. కమిటీలను తొందరగా పూర్తి చేయడమే కాకుండా వాటిని డిజిటలైజేషన్ చేయాలని కూడా పార్టీ పెద్దలు సూచిస్తున్నారు.

**గుర్తింపు కార్డుతో :** ఇక వైసీపీలో ఉన్న ప్రతీ సభ్యుడికీ గుర్తింపు కార్డుని ఇవ్వాలని కూడా నిర్ణయించారు. దాని వల్ల పార్టీలో పనితీరుని ఎప్పటికపుడు బేరీజు వేసుకుని రేపటి రోజున కార్యకర్తలను కానీ తృతీయ శ్రేణి ఆ తరువాత శ్రేణులకు చెందిన నాయకులకు అవకాశాలు ఇవ్వాలని కూడా పార్టీ భావిస్తోంది. దాంతో కమిటీల కూర్పు అన్నది ఇపుడు పెద్ద చర్చగా మారుతోంది. మరో వైపు కమిటీల ఏర్పాటు పూర్తి అయితే జగన్ జిల్లా పర్యటనలు కూడా ఉంటాయని అంటున్నారు. మరి ఎక్కడ ఆలస్యం అంటే నాయకుల దగ్గరే అని చెబుతున్నారు. కమిటీలు వేయడానికి జాప్యం ఎందుకు జరుగుతోంది ఎవరికి ఉత్సాహం తగ్గింది, అధినాయకత్వం ఆదేశాలను ఎందుకు పెద్దగా పట్టించుకోవడం లేదు అన్నదే ఇపుడు సాగుతున్న చర్చగా ఉంది.

వివేకా హత్య కేసుపై

# సునీత మరో పిటిషన్.. సీబీఐ దర్యాప్తుపై అసంతృప్తి



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆయన కుమార్తె వైఎస్ సునీత మళ్లీ సుప్రీంకోర్టు తలుపుతట్టారు. వివేకా హత్య కేసుపై సీబీఐ విచారణ కొనసాగించేందుకు ఇటీవల ట్రయల్ కోర్టు ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. అయితే పరిమితంగానే దర్యాప్తునకు ట్రయల్ కోర్టు అనుమతించిందని, పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగించాలని కోరుతూ సునీత పిటిషన్ దాఖలు చేశారు. కేసులో తనకు చాలా అనుమానాలు ఉండగా, ట్రయల్ కోర్టు కేవలం ఇద్దరి వ్యక్తుల మధ్య సంభాషణపైనే దర్యాప్తునకు ఆదేశించిందని సునీత తన పిటిషన్ లో తెలిపారు. తన తండ్రి వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ దర్యాప్తు మధ్యలోనే ఆపేసిందని సునీత అనుమానిస్తున్నారు. తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి వివేకా మరణించార్న సమాచారం ఎప్పుడు తెలిసింది? ఎవరి ద్వారా తెలిసింది? అన్న విషయాలపై స్పష్టత కావాలని సునీత గతంలో కోర్టును ఆశ్రయించారు. సీబీఐ దర్యాప్తు మధ్యలోనే ముగించిందని, కేసుకు సంబంధించిన మొత్తం కుట్రదారులు, సూత్రదారులను తేల్చాలని సునీత డిమాండ్ చేస్తున్నారు. దీనిపై గతంలోనే సుప్రీంలో సునీత పిటిషన్ వేశారు. మూడు నెలల్లో విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ట్రయల్ కోర్టుకు సూచించింది. గత నెలలో సునీత పిటిషన్ పై తీర్పునిచ్చిన ట్రయల్ కోర్టు పరిమితంగా సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. 7వ నిందితుడు వైఎస్ భాస్కరరెడ్డి తమ్ముడు వైఎస్ ప్రకాష్ రెడ్డి మనవడు అర్జున్ రెడ్డికి, రెండో నిందితుడు సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్ ముందుగా హత్య సమాచారాన్ని ఇచ్చారన్న ఆరోపణల నేపథ్యంలో ఆ ఇద్దరి టెలిఫోన్ సంభాషణపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ కేసులో సునీత సందేహాలు లేవనెత్తిన మిగిలిన నిందితులపై విచారణకు కోర్టు అనుమతించలేదు. అంతేకాకుండా పాక్షిక దర్యాప్తును నెలరోజుల్లో ముగించాలని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సునీత తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సునీత లేవనెత్తిన ప్రధాన సందేహాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకోకపోలేదని, సుప్రీంలో పిటిషన్ వేశారు. హత్య జరిగిన రోజు నిందితుడు, కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఫోన్ వాడుకలోనే ఉందని, ఆయన మాజీ సీఎం జగన్ కు హత్యపై ముందే సమాచారం ఇచ్చి ఉంటారని సీబీఐ సందేహం వ్యక్తం చేసిందని, అయితే ఈ విషయంపై దర్యాప్తు జరపలేదని సునీత కోర్టుకు నివేదించారు. రిటైర్డ్ ఐఏఎస్ అజేయ కల్లం తన వాంగ్మూలంలో ఉదయం 5 గంటలకు హైదరాబాద్ లోటస్ పాండ్ లో తాము జగన్ తో సమావేశంలో ఉండగా, భారతీ నుంచి జగన్ రెడ్డికి పిలుపువచ్చిందని, ఆ తర్వాత జగన్ రెడ్డి తమతో వివేకా మరణంపై చెప్పారని అజేయ్ కల్లాం వాంగ్మూలమిచ్చారు. ఇక్కడ భారతికి ఎలా సమాచారం వచ్చింది? ఎవరి నుంచి వచ్చిందన్న అంశంపై సీబీఐ దర్యాప్తు చేయలేదని, ఆ విషయంపైనా దర్యాప్తు కొనసాగాలని సునీత పిటిషన్ వేశారు.

# నల్లమల సాగర్ - ఏపీ స్ట్రాంగ్ పాయింట్స్ ఇవే..



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల విషయంలో వివాదాలు రేగుతున్న సంగతి తెలిసిందే. రెండు జీవ నదులు తెలంగాణా మీదుగా ఏపీ వైపు వచ్చి సముద్రంలో కలుస్తాయి.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల విషయంలో వివాదాలు రేగుతున్న సంగతి తెలిసిందే. రెండు జీవ నదులు తెలంగాణా మీదుగా ఏపీ వైపు వచ్చి సముద్రంలో కలుస్తాయి. క్రిష్ణ నది గోదావరి నది ఈ రెండూ కూడా తెలుగు నేలను సస్యశ్యామలం చేస్తాయి. ఈ రెండు నదుల మీదనే రెండు రాష్ట్రాల ఆర్థిక భవిష్యత్తుతో పాటు ఇతర రంగాల ప్రగతి కూడా ఆధారపడి ఉంది. ఈ నేపథ్యంలో పోలవరం-బనకచర్ల/నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై రెండు రాష్ట్రాల మధ్య న్యాయపరమైన పోరాటం కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ తనదైన వాదన కోసం బలమైన పాయింట్స్ ని సిద్ధంగా చేసుకుంది. ఈ కేసు తాజా వాయిదా సుప్రీంకోర్టులో సోమవారం రానుంది.

**వేస్ట్ గా పోతున్నాయి :**

గోదావరి నది ఎగువ రాష్ట్రాల నుంచి పారుతూ ఆఖరుగా ఏపీలోకి ప్రవేశిస్తుంది. ఇక ఏపీలో పెద్ద ఎత్తున నీరు సాగరంలో కలుస్తోంది. మరి అలా ఎంతో వృథాగా పోతున్న గోదావరి నదీ జలాలను ఏపీ వాడుకుంటే తప్పేంటి అన్నదే రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న బలమైన వాదన అంటున్నారు. ఇక చూస్తే గోదావరి నీళ్ళు ఏకంగా మూడు వేలకు పైగా టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. అందులో కేవలం 200 టీఎంసీల నీటిని వాడుకుని ఏపీ తన ప్రగతికి ప్రాజెక్టులుగా మలచుకుంటే తప్పేమిటి అన్నది ఏపీ చేస్తున్న వాదనగా ఉంది.

**ఇది న్యాయమే :** ఇక చూస్తే కనుక గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ ప్రకారం చూసినా మిగిలిన నీటిని వినియోగించే హక్కు చివరి రాష్ట్రంగా ఏపీకి ఉందన్న విషయాన్ని నీటి రంగానికి చెందిన నిపుణులు చెబుతున్నారు. ఈ ట్రిబ్యునల్ గోదావరి నది నీటి వనరుల భాగస్వామ్యం వినియోగానికి సంబంధించి నదీ తీర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, కర్ణాటక ఒడిశా మధ్య చాలా కాలంగా ఉన్న వివాదాలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం 1969లో స్థాపించిన ఒక క్వాసీ-జ్యుడీషియల్ సంస్థగా ఉంది. ఇక ఈ ట్రిబ్యునల్ 1979లో తన తుది తీర్పును జారీ చేసింది, ఇది ఈ రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులకు సంబంధించిన అన్ని రకాలైన మార్గదర్శకాలను నిర్దేశించింది. గోదావరి బేసిన్ లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలుగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని చెబుతున్నారు.

**రాయలసీమ కోసమే :** ఇలా వేస్ట్ గా సముద్రంలోకి పోతున్న నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కోసం ఈ ప్రాజెక్టు ని ఏపీ ప్రభుత్వం రూపకల్పన చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ప్రాజెక్ట్ ఫీజుబులిటీ రిపోర్ట్ సైతం సమర్పించింది. కేంద్రం సూచనలమేరకే మార్పులు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి డిపిఆర్ కి సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమే అని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతున్నారు. ఇక చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ఆయన అంటున్నారు. ఈ నేపథ్యంలో న్యాయం ఏపీ వైపే ఉందని, ఈ కేసు విషయంలో గట్టిగా వాదించాలని ఆయన అధికారులను న్యాయవాదులను కోరుతున్నారు. ఇక ఏపీ తరఫున ఈ కేసులో సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదిస్తున్నారు.

# నెల్లూరులో సీటూ ఫేటూ మారుతుందట..?




నెల్లూరు జిల్లా అంటే రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన ప్రాంతంగా చెప్పుకుంటారు. అక్కడ నుంచి ఎందరో రాజకీయంగా తెలుగు నాట కీర్తిని గడించారు. అలాంటి నెల్లూరు జిల్లాలో ఇపుడు రాజకీయ కలకలం రేగుతోంది. మరో అయిదు నెలలలో ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు అవుతుంది. ఈ ఏడాది కచ్చితంగా మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంటున్నారు. అందులో కొంత మందిని పక్కన పెడతారు అని గట్టిగా వినవస్తున్న మాట. ఇదే ఇపుడు పెద్ద ఎత్తున ప్రచారంగా సాగుతోంది.

**కీలక జిల్లా :**

వైసీపీకి అంతకు ముందు కాంగ్రెస్ కి అడ్డా లాంటి నెల్లూరు జిల్లాలో తొలిసారిగా టీడీపీ కూటమి పూర్తి ఆధిక్యత సాధించింది. పదికి పది సీట్లను తన ఖాతాలో వేసుకోవడమే కాదు ఎంపీని కూడా గెలుచుకుంది. వైసీపీ పోటీకి వచ్చాక 2014, 2019లలో టీడీపీకి ఈ జిల్లాలో ఎదురుగాలే వీచింది అలాంటి చోట బ్రహ్మరథం పట్టారు. దాంతో నెల్లూరు జిల్లాలో అదే రాజకీయాన్ని పదిలపరచుకోవాలని టీడీపీ కూటమి భావిస్తోంది ఇక 2024లో ప్రభుత్వం ఏర్పాటు అయినపుడు ఈ జిల్లా నుంచి సీనియర్ నేత ఆనం రామనారాయణరెడ్డికి కేబినెట్ లోకి తీసుకున్నారు. ఆయనకు దేవాదాయ శాఖను కేటాయించారు. అయితే ఎంతో సీనియర్ అయిన తనకు కీలక మంత్రిత్వ శాఖలు ఇస్తారని ఆయన ఊహించారు. కానీ అలా కాకపోవడంతో ఆయన తన శాఖ వరకూ మాత్రమే రియాక్ట్ అవుతున్నారు, పరిమితంగానే ఆయన రాజకీయం కూడా ఉంది అని అంటున్నారు.

**ఆయనకు నో చాన్స్ :** ఈ నేపథ్యంలో ఆనం కి ఈసారి చాన్స్ ఉండకపోవచ్చు అని జిల్లాలో గట్టిగా వినిపిస్తున్న మాటగా ఉంది. ఇక ఈ జిల్లాలో ఎపుడు మంత్రి పదవి ఇవ్వాలన్నా మొదటి పేరు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిదే అవుతుంది. ఆయన ఎమ్మెల్యేగా ఓటమి చెందినా 2014లో ఎమ్మెల్సీని చేసి మరీ వ్యవసాయ శాఖ వంటి కీలక శాఖను అప్పగించారు అలాంటిది ఈసారి సర్వేపల్లి నుంచి గెలిచి వచ్చినా ఎమ్మెల్యేగా ఉండిపోయారు. దాంతో ఆయనకు కనుక చాన్స్ ఇస్తే మాత్రం కేబినెట్ బెర్త్ ఖాయమని అంటున్నారు. ఒకవేళ కాదు అనుకుంటే వైసీపీ నుంచి టీడీపీలో చేరిన డైనమిక్ లీడర్ నెల్లూరు రూరల్ కి చెందిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. అయితే ఆయన పదవికి అర్బన్ నుంచి మంత్రిగా ఉన్న నారాయణ అడ్డు అవుతారని అంటున్నారు. ఒకే పరిధిలో ఇద్దరికి మంత్రి పదవి ఇస్తే జిల్లా మొత్తం మీద ప్రాంతీయ సమతూకం దెబ్బ తింటుంది అని అంటున్నారు.

**ఆమెకు ష్యూర్ నా :** ఈ నేపథ్యంలో మహిళ, రెడ్డి సామాజిక వర్గం, అంగబలం అర్థం బలం అన్నీ చూసుకుంటే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేరు సైతం బలంగా వినిపిస్తోంది అని అంటున్నారు. ఆమె వైసీపీకి కంచుకోట లాంటి కోవూరు నుంచి గెలుపొందారు. ఇక్కడ మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన 2014, 2019 లలో వరసగా గెలిచారు అంతకు ముందు కూడా గెలిచారు. కానీ 2024లో ఓటమి చెందారు, ఆయన పలుకుబడిని దెబ్బ తీసి టీడీపీకి గట్టి పునాదులు వేయాలి అనుకుంటే కనుక ఆమెకే చాన్స్ అంటున్నారు. మొత్తం మీద నెల్లూరు జిల్లాలో రెండవ మంత్రి పదవి కీలక రెడ్ల మధ్యనే చక్కర్లు కొడుతోంది అని అంటున్నారు. ఈ మొత్తం ప్రచారంలో ఒక్క విషయం ఏమిటి అంటే ఆనం కి మంత్రి పదవీ వియోగం తప్పదని. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

క్రీడా వాయిస్

చరిత్ర సృష్టించేందుకు 34 పరుగుల దూరంలో

# శ్రేయస్ అయ్యర్..

## కోహ్లీ రికార్డు గల్లంతేనా?




రాజ్‌కోట్ వన్డేలో శ్రేయస్ అయ్యర్ 34 పరుగులు చేస్తే భారత క్రికెట్‌లో అతి వేగంగా 3000 పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ధావన్, కోహ్లీ రికార్డులు బద్దలయ్యే అవకాశం ఉంది. రెండో వన్డేలో రానిస్తే కేవలం 69 ఇన్నింగ్స్‌ల్లోనే 3,000 పరుగుల మార్కును చేరుకుంటాడు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం రాజ్‌కోట్‌లో రెండో మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ టీమిండియా వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు అత్యంత కీలకం కానుంది. ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అయ్యర్, తన వన్డే కెరీర్‌లో 3,000 పరుగుల మైలురాయిని చేరుకోవడానికి కేవలం 34 పరుగుల దూరంలో ఉన్నాడు. ఒకవేళ రాజ్‌కోట్ వన్డేలో అతను ఈ పరుగులు సాధిస్తే, భారత క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంటాడు. శ్రేయస్ అయ్యర్ ఇప్పటి వరకు 68 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 2,966 పరుగులు చేశాడు. తదుపరి మ్యాచ్‌లో మరో 34 పరుగులు చేస్తే, కేవలం 69 ఇన్నింగ్స్‌ల్లోనే 3,000 పరుగుల మార్కును చేరుకుంటాడు. తద్వారా భారత్ తరఫున అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న ఆటగాడిగా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు శిఖర్ ధావన్ (72 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉంది. విరాట్ కోహ్లీకి ఈ ఘనత సాధించడానికి 75 ఇన్నింగ్స్‌లు పట్టగా, రోహిత్ శర్మ, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలు ఈ విషయంలో అయ్యర్ కంటే చాలా వెనుకబడి ఉన్నారు.ఈ రికార్డు కేవలం భారత క్రికెట్‌కే పరిమితం కాదు. 69 ఇన్నింగ్స్‌ల్లో 3,000 పరుగులు పూర్తి చేస్తే, శ్రేయస్ అయ్యర్ వెస్టిండీస్ లెజెండ్ వివియన్ రిచర్డ్స్ రికార్డును సమం చేస్తాడు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే హషీమ్ ఆమ్లా, షాయ్ హెూప్, ఫఖర్ జమాన్ మాత్రమే అయ్యర్ కంటే ముందున్నారు. ఇది అయ్యర్ స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తోంది. గాయాల నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత అయ్యర్ ఆడుతున్న తీరు అమోఘం. ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో కూడా సెంచరీలతో విరుచుకుపడిన అతను, కివీస్‌తో జరిగిన మొదటి వన్డేలోనూ 49 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రాజ్‌కోట్ పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది. ప్రస్తుతం అయ్యర్ ఉన్న ఫామ్ చూస్తుంటే 34 పరుగులు చేయడం అతనికి పెద్ద కష్టమేమీ కాదు. 2017లో అరంగేట్రం చేసిన అయ్యర్, కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసినా, ప్రతిసారీ తనను తాను నిరూపించుకుంటూ వస్తున్నాడు. రెండో వన్డేలో అయ్యర్ గనుక ఈ ఫీట్ సాధిస్తే, భారత్ సిరీస్ గెలవడమే కాకుండా, ఒక యంగ్ ప్లేయర్ దిగ్గజాలను దాటి తన పేరును చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించుకుంటాడు. టీమిండియా ఫ్యాన్స్ అందరూ ఇప్పుడు రాజ్‌కోట్ వన్డే కోసం, అయ్యర్ రికార్డు కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.




ఒక్కమాట చెప్పకుండా

# టీమిండియా నుంచి తీసేశారు

## టీ20 వరల్డ్ కప్ ఉద్వాసనపై జితేష్ శర్మ సంచలన వ్యాఖ్యలు..!




క్రీడల్లో ఫామ్ అనేది శాశ్వతం కాదు, కానీ ప్రతిభ ఎప్పటికీ గుర్తింపు పొందుతుంది. జితేష్ శర్మ చేసిన వ్యాఖ్యలు సెలెక్టర్ల పనితీరుపై మళ్ళీ చర్చకు దారితీశాయి. ఆటగాళ్లకు కమ్యూనికేషన్ సరిగ్గా అందకపోవడం వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. భారత క్రికెట్ జట్టులో చోటు దక్కించుకోవడం ఎంత కష్టమో, వచ్చిన చోటును నిలబెట్టుకోవడం అంతకంటే కష్టం. ముఖ్యంగా వికెట్ కీపర్ బ్యాటర్ల విషయంలో పోటీ తీవ్రంగా ఉంది. గత ఏడాది కాలంగా టీమ్ ఇండియా టీ20 జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ జితేష్ శర్మ (జీఙవంష్త్ర ాష్తుతీఝ), 2024 టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. అయితే, తనను జట్టు నుంచి తొలగించే ముందు సెలెక్టర్లు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని జితేష్ తాజాగా వెల్లడించడం చర్చనీయాంశమైంది.అవకాశాలు వచ్చాయి.. కానీ! రిషబ్ పంత్ గైర్హాజరీలో జితేష్ శర్మకు భారత జట్టులో ఫినిషర్‌గా అనేక అవకాశాలు లభించాయి. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్‌లతో జరిగిన సిరీస్‌లలో జితేష్ జట్టులో భాగంగా ఉన్నాడు. అతను బ్యాటింగ్‌కు వచ్చిన తక్కువ సమయంలోనే మెరుపులు మెరిపించి అందరి దృష్టిని ఆకర్షించాడు. కానీ, ఐపీఎల్ 2024 సీజన్ జితేష్ కెరీర్‌ను మలుపు తిప్పింది.

### సెలెక్టర్ల నుంచి సమాచారం లేదు..

ఒక ఇంటర్వ్యూలో జితేష్ మాట్లాడుతూ.. "నేను జట్టు నుంచి ఎందుకు తప్పుకోవాల్సి వచ్చిందో, నన్ను ఎందుకు ఎంపిక చేయలేదో సెలెక్టర్ల నుంచి నాకు ఎలాంటి సమాచారం అందలేదు. వరల్డ్ కప్ జట్టును ప్రకటించినప్పుడు నా పేరు లేకపోవడం చూసి నేను కూడా ఆశ్చర్యపోయాను. కనీసం మెసేజ్ లేదా ఫోన్ కాల్ ద్వారా కారణం చెప్పి ఉంటే బాగుండేది" అని తన ఆవేదన వ్యక్తం చేశాడు.

### ఐపీఎల్ ప్రదర్శనే కారణమా..?

2024 ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ తరఫున ఆడిన జితేష్ శర్మ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అదే సమయంలో రోడ్డు ప్రమాదం తర్వాత కోలుకున్న రిషబ్ పంత్ ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. మరోవైపు సంజు శాంసన్ కూడా నిలకడగా రాణించడంతో, సెలెక్టర్లు పంత్, శాంసన్‌లను వరల్డ్ కప్ కోసం ఎంపిక చేశారు. జితేష్ విఫలమవ్వడం, సీనియర్లు అందుబాటులోకి రావడంతో ఆయనకు చోటు దక్కలేదు.

### ముందున్న లక్ష్యం..

నిరాశ చెందినప్పటికీ జితేష్ శర్మ తన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. "టీమ్ ఇండియాలో చోటు సంపాదించడం గొప్ప విషయం. ఆ అవకాశం మళ్ళీ రావాలంటే నేను దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌లో భారీగా పరుగులు సాధించాలి. తప్పకుండా పునరాగమనం చేస్తాను" అని జితేష్ పేర్కొన్నాడు. ప్రస్తుతం టీమ్ ఇండియాలో వికెట్ కీపర్ల స్థానం కోసం సంజు శాంసన్, రిషబ్ పంత్, ఇషాన్ కిషన్, ధ్రువ్ జురెల్ వంటి ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో జితేష్ శర్మ తన ఆట తీరును మెరుగుపరుచుకుని మళ్ళీ నీలి రంగు జెర్సీని ధరిస్తాడో లేదో వేచి చూడాలి.

# భారత్‌లో ఆడే ప్రసక్తే లేదు..

## ఐసీసీ రిక్వెస్ట్‌ను తిరస్కరించిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు



2026లో జరిగే టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను భారతదేశం వెలుపల ఆడాలనే డిమాండ్‌పై బంగ్లాదేశ్ మొండిగా ఉంది. ఐసీసీ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుతో చర్చలు జరిపింది. కానీ అది వెనక్కి తగ్గలేదు. మంగళవారం, ఐసీసీ తన డిమాండ్‌ను పునఃపరిశీలించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డును అభ్యర్థించింది, దానిని బీసీబీ తిరస్కరించింది. వచ్చే నెలలో భారత్, శ్రీలంక వేదికలుగా ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్ 2026కు సంబంధించి పెను వివాదం నెలకొంది. తమ జట్టు మ్యాచ్‌లను భారత్ నుంచి తరలించాలన్న డిమాండ్‌పై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) వెనక్కి తగ్గడం లేదు. మంగళవారం ఐసీసీ అధికారులతో జరిగిన కీలక వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా బంగ్లాదేశ్ తన మొండివైఖరిని స్పష్టం చేసింది. భద్రతా కారణాల దృష్ట్యా తమ ఆటగాళ్లు భారత్‌లో అడుగుపెట్టేది లేదని కుండబద్దలు కొట్టింది.

### ఐసీసీ ప్రతిపాదనను తిరస్కరించిన బీసీబీ..

వరల్డ్ కప్ షెడ్యూల్, ప్రయాణ ప్రణాళికలు ఇప్పటికే ఖరారు అయ్యాయని, ఇప్పుడు వేదికలను మార్చడం సాధ్యం కాదని ఐసీసీ బంగ్లాదేశ్‌కు వివరించింది. భారత్‌లో క్రీడాకారులకు ఎలాంటి భద్రతా ముప్పు లేదని, తగిన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. అయితే, ఈ హామీని తోసిపుచ్చిన బీసీబీ ప్రెసిడెంట్ అమీనుల్ ఇస్లామ్, తాము తమ నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఆటగాళ్ల ప్రాణాలకు ముప్పు ఉన్న చోట ఆడబోమని మరోసారి తేల్చిచెప్పారు.

### వివాదానికి కారణం ఏంటి?

భారత్, బంగ్లాదేశ్ మధ్య ఇటీవలి రాజకీయ పరిణామాలు క్రికెట్ బోర్డుల మధ్య చిచ్చు పెట్టాయి.

**ముస్తాఫిజుర్ రెహమాన్ విడుదల:** ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను బీసీసీఐ ఆదేశాల మేరకు తొలగించడం బంగ్లాదేశ్‌ను ఆగ్రహానికి గురి చేసింది.

ఐపీఎల్ నిషేధం: దీనికి నిరసనగా బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలను నిషేధించింది.

**భద్రతా భయాలు:** భారత్‌లో బంగ్లాదేశ్ వ్యతిరేక భావనలు ఉన్నాయని, కాబట్టి తమ జట్టు మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ పట్టుబడుతోంది.

ఐసీసీ నివేదిక ఏం చెబుతోంది?

ఐసీసీ స్వతంత్ర భద్రతా ఏజెన్సీలు నిర్వహించిన సమీక్ష ప్రకారం, భారత్‌లో భద్రతా స్థాయి 'తక్కువ నుంచి మధ్యస్థంగా' ఉందని తేలింది. ఏదైనా భారీ అంతర్జాతీయ టోర్నీకి ఇది సాధారణ స్థాయి అని, బంగ్లాదేశ్ టీమ్‌కు ప్రత్యేకంగా ఎటువంటి ప్రమాదం లేదని ఐసీసీ నివేదిక స్పష్టం చేసింది. ఒకవేళ బంగ్లాదేశ్ జట్టు భారత్‌కు రాకపోతే, వారు తమ పాయింట్లను కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు సమాచారం.

### ముందున్న పరిణామాలు..

ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ తన గ్రూప్ మ్యాచ్‌లను కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సి ఉంది. ఐసీసీ భారత్‌లోనే వేదికలను మార్చి (చెన్నై లేదా తిరువనంతపురం వంటి చోట్ల) నిర్వహించాలని ఆలోచిస్తోంది. కానీ, దేశం వెలుపలకు తరలించడానికి సుముఖంగా లేదు. బంగ్లాదేశ్ గనుక మొండిగా ఉంటే ఈసారి వరల్డ్ కప్ నుంచి ఆ జట్టు తప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.

# చరిత్ర సృష్టించేందుకు రోహిత్ శర్మ రెడీ..

భారత్ వర్సెస్ న్యూజిలాండ్ రెండో వన్డే రాజ్‌కోట్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఓ భారీ రికార్డ్ నెలకొల్పే ఛాన్స్ ఉంది. ఆ వివరాలు ఏంటో ఓసారి చూద్దాం.. భారత క్రికెట్ జట్టు మాజీ సారథి, 'హిట్ మ్యాన్ రోహిత్ శర్మ మరో అరుదైన మైలురాయిని అందుకునేం దుకు సిద్ధంగా ఉన్నాడు. న్యూజిలాండ్‌తో రాజ్‌కోట ్‌లోని నిరంజన్ షా స్టేడియం లో బుధవారం (జనవరి 14) జరగనున్న రెండో వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో రోహిత్ సరికొత్త చరిత్ర సృష్టించే అవకాశముంది.

### జాక్వెస్ కల్లిస్ రికార్డుపై కన్నేసిన రోహిత్..

వన్డే ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ ప్రస్తుతం దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు 280 వన్డేల్లో 272 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్, 49.11 సగటుతో మొత్తం 11,542 పరుగులు చేశాడు. ఈ రెండో వన్డేలో రోహిత్ మరో 38 పరుగులు చేస్తే, దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ (11,579 పరుగులు) రికార్డును అధిగమిస్తాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఎనిమిదవ ఆటగాడిగా రోహిత్ నిలుస్తాడు.

### రాహుల్ ద్రవిడ్ రికార్డుకు చేరువలో..

కేవలం పరుగులే కాదు, హాఫ్ సెంచరీల విషయంలోనూ రోహిత్ ఒక ముఖ్యమైన మైలురాయికి దగ్గరగా ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ 50 లేదా అంత కంటే ఎక్కువ పరుగులు చేస్తే, వన్డేల్లో అత్యధిక సార్లు 50ం స్కోర్లు చేసిన ఆటగాళ్ల జాబితాలో భారత దిగ్గజం రాహుల్ ద్రవిడ్‌తో (95 హాఫ్ సెంచరీలు) సమానంగా ఎనిమిదో స్థానంలో నిలుస్తాడు. ప్రస్తుతం రోహిత్ ఖాతాలో 94 యాభై ప్లస్ స్కోర్లు ఉన్నాయి. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్ వంటి దిగ్గజాలు రోహిత్ కంటే ముందున్నారు.

### జస్ట్ 38 చాలు భయ్యో.. అదేంటంటే?

### రాజ్ కోట్ సవాల్..

వడోదరలో జరిగిన మొదటి వన్డేలో రోహిత్ శర్మ 26 పరుగులకే వెనుదిరిగినప్పటికీ, భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. అయితే, రాజ్‌కోట్ స్టేడియంలో టీమ్ ఇండియా రికార్డు 2020 నుంచి అంత ఆశాజనకంగా లేదు. ఈ నేపథ్యంలో, రోహిత్ తన వ్యక్తిగత రికార్డులతో పాటు జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాలని అభిమానులు కోరుకుంటున్నారు. న్యూజిలాండ్‌తో రెండో వన్డేకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఎల్ రాహుల్ (కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, ఆయుష్ బదోని.

సినీ వాయిస్ CINEMA

# మళ్లీ థియేటర్లలోకి 'పుష్ప 2..

## ప్రమోషన్స్ కోసం అల్లు అర్జున్ ఫ్యామిలీ.. వీడియో






అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బాహుబలి 2 రికార్డులను సైతం అధిగమించిన ఈ మూవీ అత్యధిక కలెక్షన్లు సాధించిన రెండో భారతీయ సినిమాగా నిలిచింది. ఇప్పుడీ మూవీ మళ్లీ థియేటర్లలో సందడి చేయనుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ఎలాంటి రికార్డులు సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పుష్ప సినిమాకు సీక్వెల్ గా తెరకెక్కిన ఈ మూవీ బాహుబలి 2 రికార్డులను సైతం బద్దలు కొట్టింది. 2వేల కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి అత్యధిక వసూళ్లు రాబట్టిన రెండో భారతీయ సినిమాగా రికార్డుల కెక్కింది. సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించింది. ఫహాద్ పాజిల్, సునీల్, అనసూయ తదితరులు ప్రధాన పాత్రలు మెరిశారు. లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల ఈ మూవీలో ఒక స్పెషల్ సాంగ్ లో మెరవడం విశేషం. రిలీజైన అన్ని భాషల్లోనూ భారీ విజయం సాధించిన పుష్ప 2 ఇప్పుడు జపాన్ లో రిలీజ్ కాబోతుంది. జనవరి 16న 'పుష్ప కున్రిన్' పేరుతో జపాన్ ఆడియెన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ లో భాగంగా హీరో అల్లు అర్జున్ జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. అతని వెంట భార్య స్నేహారెడ్డి పిల్లలు అయాన్, అర్హ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ఫ్యామిలీకి టోక్యోలో ఘన స్వాగతం లభించింది. అభిమానులు భారీ సంఖ్యలో ఎయిర్ పోర్టుకు వచ్చి బన్నీ కుటుంబ సభ్యులకు స్వాగతం పలికారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. కాగా పుష్ప 2 సినిమాలో జపాన్ నేపథ్యం కూడా ఉంది. కాబట్టి అక్కడి ప్రేక్షకులకు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. మరీ ముఖ్యంగా జపాన్ ప్రజలకు ఎర్రచందనంతో ప్రత్యేక అనుబంధం ఉంది కాబట్టి పుష్ప 2కు మంచి వసూళ్లు రావొచ్చని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.

# యశ్ 'టాక్సిక్' సినిమాకు మరో బిగ్ షాక్..

## సెన్సార్ బోర్డుకు వరుసగా లేఖలు



రాకింగ్ స్టార్ యశ్నటించిన 'టాక్సిక్ట సినిమా టీజర్ జనవరి 08న విడుదలైంది. అయితే ఈ టీజర్‌లో కొన్ని బోల్డ్ సన్నివేశాలు ఉండడం భిన్న వాదానలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే 'టాక్సిక్ట టీజర్‌పై కొన్ని ఫిర్యాదులు నమోదయ్యాయి. లేటెస్ట్ గా జదీఖీజ (సెన్సార్ బోర్డు)లో కూడా ఈ మూవీపై ఫిర్యాదు నమోదైంది. యశ్ 'టాక్సిక్ట సినిమా టీజర్ ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిపోయింది. టీజర్ హాలీవుడ్ లెవెల్ లో ఉందని ప్రశంసలు వినిపిస్తున్నప్పటికీ, అనవసరమైన రొమాంటిక్ సీన్లు జోడించారని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. వీటన్నిటి మధ్య టాక్సిక్ సినిమా వరుస ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం (జనవరి 12) 'టాక్సిక్ట సినిమాపై కొందరు మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఇప్పుడు ఇదే సినిమా విషయంలో కొందరు సెన్సార్ బోర్డు (జదీఖీజ) కు కూడా ఫిర్యాదు చేశారు. 'టాక్సిక్ట సినిమా టీజర్‌లో అశ్లీల, అనైతిక సన్నివేశాలు ఉన్నాయన్నది చాలా మంది ఫిర్యాదు. ఈ నేపథ్యంలోనే టాక్సిక్ సినిమాకు సర్టిఫికెట్ ఇవ్వకూడదని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త దినేష్ కల్లహల్లి సెన్సార్ బోర్డు (జదీఖీజ)కి ఫిర్యాదు చేశారు. టీజర్‌లో అశ్లీల దృశ్యాలు ఉన్నాయని, ఇవి మైనర్లపై చెడు ప్రభావం చూపుతాయని దినేష్ కల్లహల్లి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సినిమా టీజర్ సామాజిక నైతికత హద్దులు దాటిందని, కాబట్టి ఈ సన్నివేశాలను వెంటనే తొలగించాలని, సినిమా దర్శక, నిర్మాతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దినేశ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. 'టాక్సిక్ట సినిమాపై కర్ణాటక ఆప్ మహిళా విభాగం మహిళా కమిషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ సినిమా టీజర్‌లోని కొన్ని సన్నివేశాలు అశ్లీలంగా ఉన్నాయని ఆప్ ఆందోళన వ్యక్తం చేసింది. ఎటువంటి వయస్సు హెచ్చరిక లేకుండా పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేసిన ఈ దృశ్యాలు మహిళల గౌరవాన్ని కించపరిచేవిగా, కన్నడ సంస్కృతిని అవమానించేవిగా ఉన్నాయని ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ మండి పడ్డారు.

టాక్సిక్ సినిమాలో రుక్మిణీ వసంత్..

మరోవైపు టాక్సిక్ సినిమా టీజర్ యూట్యూబ్ లో రికార్డులు బద్దలు కొడుతోంది. ఈ చిత్రానికి గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వానీ, తారా సుతారియా, హుమా ఖురేషి కథనాయికలుగా నటించారు.



# పవన్‌తో దాసరి మూవీ..

## టైటిల్ కూడా చెప్పిన డింపుల్.. కానీ!

ఈ ప్రమోషన్స్ లో భాగంగానే దాసరి నారాయణరావు చివరి కల ఏంటి అన్న విషయాన్ని కూడా ఆమె చెప్పుకొచ్చింది. 'గద్దలకొండ గణేష్ట సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి భారీ పాపులారిటీ అందుకున్న డింపుల్ హయతి.. రవితేజ 'ఖిలాడి' సినిమాలో హీరోయిన్గా నటించి తన నటనతో ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు మళ్లీ రవితేజతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చింది ఈ సినిమా. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొన్న డింపుల్ హయతి ఎన్నో విషయాలను అభిమానులతో పంచుకుంది..ముఖ్యంగా తాను స్వర్గీయ దిగ్గజ దర్శకులు దాసరి నారాయణరావుకు మనవరాలవుతానని చెప్పిన ఈమె.. అలాగే ప్రముఖ సీనియర్ నటి ప్రభ తనకు నానమ్మ అవుతుందని, అలాగే తన కుటుంబంలో చాలామంది నటీనటులు ఉన్నారని చెప్పుకొచ్చింది. ఈ ప్రమోషన్స్ లో భాగంగానే దాసరి నారాయణరావు చివరి కల ఏంటి అన్న విషయాన్ని కూడా ఆమె చెప్పుకొచ్చింది. డింపుల్ హయతి మాట్లాడుతూ.. "మా ఇంట్లో సినిమా వాతావరణం ఉండడంతో నేను సెల్ఫీ తీసుకున్నా.. ఆ కోణంలోనే మాట్లాడి నన్ను దాసరి తాతయ్య విశ్లేషించేవారు. ముఖ్యంగా ఆయన చుట్టూ ఎప్పుడూ జనం ఉండేవారు. ఒకరకంగా చెప్పాలి అంటే ఇండస్ట్రీ మొత్తం ఇంట్లోనే ఉండేది. ఇంటి బయట కార్లు లైన్ గా పార్కు చేసి ఉండేవి. అయితే చిన్నప్పుడు ఆయన స్థాయి ఏంటో నాకు తెలియలేదు. పెరిగి పెద్దయి ఆయనను కోల్పోయిన తర్వాత కూడా ఆయన స్థాయి నాకు తెలియలేదు. ముఖ్యంగా ఆయన చనిపోయే నాటికి కూడా నా వయసు చాలా చిన్నది. అందుకేనేమో ఆయన హోదా నాకు అర్థం కాలేదు. అయితే ఆయన చనిపోయే ముందు పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాలని ఉంది అని ఒకసారి నాతో చెప్పారు. అంతేకాదు స్క్రిప్ట్ కూడా సిద్ధం చేశారు. పైగా తన దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ తో చేసే సినిమాకి కల్కి అని ఆయన టైటిల్ కూడా అనుకున్నారు. ఇక స్క్రిప్ట్ పేపర్లు ఎప్పుడూ అక్కడే ఉండడంతో ఆ స్క్రిప్ట్ మొత్తం నేను దొంగ చాటుగా చదివాను. అప్పటికి నా వయసు 15 ఏళ్ల మాత్రమే.. అయితే నాకు కూడా ఇండస్ట్రీలోకి వెళ్లాలని ఉంది అని చెప్పడంతో మొదట అంగీకరించలేదు. ఆ తర్వాత ఎప్పుడు వెళ్లాలో నేనే చెబుతాను అన్నాడు. ఆఖరికి ఒకరోజు తాతయ్య ఆరోగ్యం బాగా క్షీణించింది. ఇక నేను ఖచ్చితంగా తిరిగి వచ్చి నీతో సినిమా చేస్తానన్నారు.. కానీ అంతలోపే ఆయన స్వర్గస్తులయ్యారు అంటూ ఎమోషనల్ అయ్యింది డింపుల్ హయతి. మొత్తానికి అయితే దాసరి నారాయణరావు పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాలని కోరుకున్నారని, అయితే ఆ చివరి కోరిక తీరకుండానే ఆయన మరణించారని చెప్పుకొచ్చింది డింపుల్ హయతి.



# అమర్దీప్ చౌదరి మూవీ..

## ఎక్కడే ఎక్కడే అంటూ లవ్ మ్యాజిక్!

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ లవ్ సాంగ్ వైరల్ గా మారి అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమాపై ఆసక్తి మరింత పెంచుతోంది. సీరియల్ యాక్టర్ అమర్దీప్ చౌదరి కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. సీరియల్స్, బిగ్ బాస్ ద్వారా ఎంతోమంది ఫ్యాన్స్ ను సంపాదించుకున్న ఆయన, ఇప్పుడు సిల్వర్ స్క్రీన్ పై హీరోగా తన మార్క్ చూపించాలని ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా సుమతీ శతకం మూవీ చేస్తున్నారు. రొమాంటిక్ లవ్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమాలో శైలి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఎంఎం నాయుడు దర్శకత్వం వహిస్తున్నారు. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి సుధాకర్ కొమ్మలపాటి నిర్మిస్తున్న ఆ మూవీ.. ఫిబ్రవరి 6వ తేదీన రిలీజ్ కానుంది. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ లుక్, టీజర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. దీంతో మూవీపై పాజిటివ్ బజ్ నెలకొంది. అయితే తాజాగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించారు. సినిమా నుంచి తొలి మెలోడీ సాంగ్ ఎక్కడే ఎక్కడే రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ లవ్ సాంగ్ వైరల్ గా మారి అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమాపై ఆసక్తి మరింత పెంచుతోంది. ఎక్కడే ఎక్కడే అంటూ సాగుతున్న పాటకు తిరుపతి జావన లిరిక్స్ అందించగా, ధనుంజయ్ సీపాన ఆలపించారు. సుభాష్ ఆనంద్ కంపోజ్ చేశారు. అయితే ప్రేమలో ఉన్న మనసు వెతుకులాట, ఎమోషన్స్ ప్రతిబింబించేలా ఉన్న పాట.. మంచి మెలోడీగా మ్యూజిక్ లవర్స్ ఫేవరెట్ లిస్ట్ లోకి చేరిపోయింది. తిరుపతి సరైన లిరిక్స్ అందించగా, ధనుంజయ్ తన స్వరంతో ప్రాణం పోశారు. సుభాష్ ఆనంద్ మెలోడీ ట్యూన్.. సాంగ్ ను స్పెషల్ గా మార్చింది. లిరిక్స్ కు తగ్గట్టుగా మ్యూజిక్, సింగింగ్ ఉండడంతో వినడానికి ఎంతో హాయిగా అనిపించేలా సాంగ్ ఉందనే చెప్పాలి. అదే సమయంలో అమర్దీప్ తన స్టెప్పులతో అలరిస్తూ చాలా హ్యాండ్సమ్ గా కనిపించారు. విజువల్స్ ఎంతో నేచురల్ గా.. వావ్ అనేలా ఉన్నాయని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఇక సినిమా విషయానికొస్తే.. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరితోపాటు టేస్టీ తేజ, మహేష్ విట్ట, జేడీవీ ప్రసాద్, ఆకెళ్ళ గోపి కృష్ణ, కిరణ్ విజయ్, మిర్చి కిరణ్, నెల్లూరు నీరజ, మలక్పేట్ శైలజ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరందరి పాత్రలకు కథలో మంచి ప్రాధాన్యత ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. సాంకేతికంగా కూడా సినిమాకు స్ట్రాంగ్ టీం వర్క్ చేస్తుంది. ఎస్ హలేష్ సినిమాటోగ్రఫీ అందించగా, నాహిద్ మహమ్మద్ ఎడిటింగ్ చేశారు. విజువల్స్, కథనం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు ఇప్పటికే టీజర్ చూస్తేనే అర్థమవుతుంది. మొత్తంగా ఎక్కడే ఎక్కడే పాటతో సుమతీ శతకం మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. మరి వచ్చే నెలలో థియేటర్స్ లో రిలీజ్ కానున్న సుమతీ శతకం మూవీ ఎలాంటి విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైంవాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL